

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు




మంగళవారం | 15-8-2017 | పేజీలు: 14 + 20 | వెల: రూ. 5.00 | సంపుటి: 14 సంచిక: 37 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, శ్రావణమాసం, కృష్ణపక్షం; తిథి: అష్టమి సా. 5.40 తదుపరి నవమి; నక్షత్రం: కృత్తిక రా. 2.31 తదుపరి రోహిణి; వర్జ్యం: మ. 3.14-4.44; దుర్ముహూర్తం: ఉ. 8.33-9.24, రా. 10.22-11.06; అమృతఘడియలు: రా. 12.16-1.46; రాహుకాలం: మ. 3.00-4.30; సూర్యోదయం: 6.02; సూర్యాస్తమయం: 6.38 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai

9 తూటాలు దిగినా..

ఊపిరి ఆగిపోతున్నా.. పోరు ఆపని ధీరులు




అమర జవాన్ డేవిడ్

ప్రీతమ్, చీతాలకు కీర్తిచక్ర

ఐదుగురికి సాహస పురస్కారం

గిరీశ్, డేవిడ్, ప్రమోద్‌లకు మరణానంతరం అవార్డు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సాహస అవార్డులు ప్రకటించింది. 112 మంది వీర జవాన్లను పురస్కారాలకు ఎంపిక చేసింది. వీరిలో ఐదుగురికి కీర్తిచక్ర అవార్డులు దక్కాయి.



12

కలసి సాగుదాం

నవభారతం సాధిద్దాం

ప్రభుత్వ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరాలి.. పేదరికంతో నవభారతాన్ని సాధించలేం

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు భాగస్వాములు కావాలి.. పిల్లల పట్ల తల్లి చూపే ప్రేమనే దేశంపై చూపాలి

బుద్ధుడి బోధలు పాటిస్తే ప్రజలందరూ మార్గదర్శకులే.. కోవింద్ తొలి పంద్రాగస్టు సందేశం



వాకాటి కరుణ

ప్రవీణ్‌కుమార్

సీవీ ఆనంద్

శివప్రసాద్

సీవీ ఆనంద్‌కు డబుల్ ధమాకా

రాష్ట్ర ప్రభుత్వ ఎక్సలెన్స్ అవార్డు

రాష్ట్రపతి పోలీస్ మెడల్‌కు ఎంపిక

కార్ హెడ్‌క్వార్టర్స్ జాయింట్ సీపీ శివప్రసాద్

మెట్రో అదనపు డీసీపీ బాలకృష్ణకూ రాష్ట్రపతి పతకాలు

మరో 11 మందికి ఇండియన్ పోలీస్ మెడల్స్

వాకాటి కరుణ, ప్రవీణ్‌కుమార్, షఫియుల్లానూ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించనున్న సీఎం

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కమిషనర్ సీవీ ఆనంద్‌కు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్రపతి పోలీస్ మెడల్ (పీపీఎం) లభించింది. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని.. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో విధినిర్వహణలో ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందికి పతకాలు

మిగతా 12వ పేజీలో...

పని బట్టారు!

పని తీరు బాగాలేని అధికారులు ఇక ఇంటికే

అవినీతి, అలసత్వంపై మోదీ సర్కారు ఉక్కుపాదం

రెండున్నరేళ్లలో 129 మందిపై వేటు

అంతా సివిల్ సర్వీసు అధికారులే

వీరిలో 105 మంది రెవెన్యూవారే

డిస్మిస్ లేదా నిర్బంధ రిటైర్మెంట్



హైదరాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): అవినీతి ఆరోపణలు, అలసత్వం కారణంగా గత రెండేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఏకంగా 129 మంది సివిల్ సర్వీసు అధికారులను ఇంటికి పంపించిందని మీకు తెలుసా!? వీరిలో ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు మాత్రమే కాదు.. ఆదాయ పన్ను శాఖ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు కూడా ఉన్నారు. ఇంకా చెప్పాలంటే, ఈ 129 మందిలో 105 మంది రెవెన్యూ అధికారులే. వీరిలో కొంతమందిని డిస్మిస్ చేస్తే మరి కొందరిని నిర్బంధ పదవీ విరమణ చేయించింది. ఇకపై ఈ పంథాను మరింత కఠినంగా అమలు చేయాలని నిర్ణయించింది. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారి నుంచి ఇప్పటికే పెద్ద పెద్ద స్థానాల్లో ఉన్న అధికారుల పనితీరును సమీక్షిస్తోంది. ఈ జాబితాలో వేలాదిమంది అధికారులు ఉన్నారు. ఇప్పుడు ఇదే పంథాను ఉత్తరప్రదేశ్ సర్కారు చేపట్టింది. పనికిరావడం లేదనుకున్న వారిని ఇంటికి పంపిస్తోంది. నిజానికి, మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే ప్రభుత్వ ఉద్యోగుల పనితీరును కేంద్రం సమీక్షిస్తోంది. ఒక్కసారి సర్కారీ కొలువులో చేరితే పనిచేసినా, చేయకున్నా జీతం వస్తుందని, రిటైర్ అయ్యేవరకు ఏ ఢోకా ఉండదన్న ధీమా చాలామందిలో ఉంది. ఇదే సకల సమస్యలకూ దారి తీస్తోందని, ప్రభుత్వం ప్రజలకు పూర్తిస్థాయిలో చేరలేకపోతోందని మోదీ గుర్తించారు. ఏం చేస్తే ఈ 'పనికి రాని' రోగం కుదురుతుందని నీతి ఆయోగ్‌ను సంప్రదించారు. తొలుత 50 ఏళ్లుపైబడిన వారి పనితీరును సమీక్షించాలని నీతి ఆయోగ్

మిగతా 11వ పేజీలో...



అన్నకు అండగా..


కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రియాంక?

వర్కింగ్ కమిటీ భేటీలో తన మనసులో మాటను బయటపెట్టిన సోనియా

మన్మోహన్ సహా సీనియర్ల మద్దతు.. వచ్చే ఎన్నికల్లో మెదక్ నుంచి పోటీ?

న్యూఢిల్లీ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీకి కొత్త ఆశాకిరణం రాబోతోంది. ఆ పార్టీ శ్రేణులు ఎన్నాళ్లుగానో వేచి చూస్తున్న తరుణం ఆసన్నమవుతోంది. అన్న స్థానంలోకి ప్రజాకర్షక ప్రియాంక వస్తోంది. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రియాంకా గాంధీని నియమించనున్నారు. ఈ మేరకు తన మనసులోని మాటను పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ సీనియర్ల వద్ద పంచుకున్నారు. ఆమె నిర్ణయాన్ని అందరూ సమర్థించారు. ప్రియాంక పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయితే రాబోయే ఎన్నికల్లో పార్టీకి జవసత్వాలు వస్తాయని, తప్పకుండా

మిగతా 11వ పేజీలో...











హైదరాబాద్‌లో రెవెన్యూ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న లచ్చిరెడ్డి

రెవెన్యూ వ్యవస్థ విచ్ఛిన్నం వద్దు

రద్దుపై పునరాలోచన చేయండి.. ప్రభుత్వానికి జేఏసీ సూచన

రేపు సీఎస్‌తో భేటీ.. సంఘటిత పోరాటానికి నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): గ్రామ రెవెన్యూ వ్యవస్థను రద్దు చేసి, వ్యవసాయశాఖలో విలీనం చేసి, రెవెన్యూశాఖను విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలు మానుకోవాలని రెవెన్యూ సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ(రెవెన్యూ జేఏసీ) ప్రభుత్వానికి సూచించింది. 2002 నుంచి 2007 దాకా ఒకసారి గ్రామ రెవెన్యూ వ్యవస్థను రద్దు చేశారని.. ఆ ఐదేళ్ల కాలంలో రెవెన్యూ రికార్డులకు జరిగిన నష్టంతో పునరుద్ధరించారని గుర్తుచేసింది. ఈ నష్టాన్ని గుర్తించే ప్రస్తుతం ఏపీలో భూమి రికార్డులు, గ్రామ రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి ఏపీ సీఎం చంద్రబాబు తీసుకుంటున్న చర్యలను గుర్తుచేసుకోవాలని నివేదించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వివిధ రకాల పేర్లతో గ్రామ రెవెన్యూ వ్యవస్థ కొనసాగుతున్న విషయాన్ని గుర్తెరగాలని జేఏసీ పేర్కొంది. అప్పుడు జరిగిన నష్టాన్ని ఇప్పుడిప్పుడే పూడ్చుతూ రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెడుతుండగా.. మళ్లీ దీన్ని రద్దుచేయాలని నిర్ణయం తీసుకోవడం తొందరపాటు చర్యేనని స్పష్టం చేసింది. ప్రభుత్వ అనాలోచిత

మిగతా 11వ పేజీలో...



దేవరకొండ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ పరిచారకుడు విశ్వజీత్ (కుడి వైపు నిలుచున్న వ్యక్తి)

ఇద్దరు కాదు.. ముగ్గురు!

బాసర ఉత్సవ విగ్రహ తరలింపులో మరో మలుపు

'ఆంధ్రజ్యోతి'కి చిక్కిన ఆధారం

బాసర, ఆగస్టు 14 : నల్లగొండ జిల్లా దేవరకొండలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో బాసర జ్ఞాన సరస్వతి దేవస్థాన పండితులు పూజలు నిర్వహించిన ఘటన మరో మలుపు తిరిగింది. ఈ ఘటనలో ఇప్పటికే ఇద్దరు ఆలయ పండితులు సస్పెన్షన్‌కు గురయ్యారు. అయితే ఈ వ్యవహారంలో మరో పూజారికి కూడా సంబంధం ఉన్న విషయం తాజాగా తెరపైకి వచ్చింది. మూడో పూజారి గురించిన ఆధారాలు 'ఆంధ్రజ్యోతి'కి చిక్కాయి. అక్కడ పూజలు నిర్వహించిన ఫొటోలను పరిశీలిస్తే.. ఆ కార్యక్రమంలో దేవస్థానానికి చెందిన మూడో పూజారి కూడా పాల్గొన్నట్టు స్పష్టమవుతోంది. ఆ మూడో పూజారి బాసర ఆలయంలో పరిచాలకుడిగా పనిచేస్తున్న విశ్వజీత్ అని సమాచారం. ఇప్పటికే సస్పెన్షన్‌కు గురైన ఇద్దరు పండితుల వివరాలను, వారు పూజలు చేస్తున్న ఫొటోలను దేవస్థాన అధికారులకు ఈ మూడో పూజారే అందించినట్టు తెలుస్తోంది. తన ఫొటోలు ఎక్కడా బయట పడకుండా, తన పేరు ఎక్కడా వినబడకుండా ఉండేందుకు ఆయన ముందస్తుగా జాగ్రత్తపడ్డాడు. విశ్వజీత్‌ను రక్షించేందుకే ఆలయాధికారి ఒకరు మూడో పేరు బయటకు రాకుండా చేశారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తన పేరు బయటపడకుండా ఉండేందుకు అధికారుల సూచన మేరకే విశ్వజీత్ ఒకటో తేదీ నుంచి సెలవు పెట్టినట్టు తెలుస్తోంది.



పాక్షికంగా జమిలి ఎన్నికలు?

రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మిజోరాంలతో పాటే లోక్‌సభ ఎన్నికలు?

నిపుణులతో మోదీ సంప్రదింపులు

న్యూఢిల్లీ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికలు.. షెడ్యూలు కంటే ముందే జరగనున్నాయా? 2018 చివర్లోనే మోదీ ముందస్తుకు వెళ్లనున్నారా? అవుననే అంటోంది ఓ జాతీయ పత్రిక. బీజేపీ పాలిత రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతోపాటే లోక్‌సభ ఎన్నికలను నిర్వహిస్తే ఎలా ఉంటుందనే దానిపై ప్రధాని మోదీ కసరత్తు చేస్తున్నట్లు అది పేర్కొంది. దేశవ్యాప్తంగా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలను ఒకేసారి నిర్వహిస్తే బావుంటుందని, ప్రభుత్వ పథకాల అమలుకు ఎటువంటి ఆటంకమూ ఉండదని ప్రధాని మోదీ ఇప్పటికే పలు మార్లు చెప్పారు. అయితే 2019 నాటికి జమిలి ఎన్నికలు కష్టమని నీతి ఆయోగ్ స్పష్టం చేసింది. ఆయా రాష్ట్రాల్లో అధికార పార్టీలు, ప్రతిపక్ష నేతలతో చర్చలు జరిపితే 2024లో జమిలి ఎన్నికలు నిర్వహించవచ్చని అది తన నివేదికలో పేర్కొంది. అయితే 2024 వరకూ వేచి చూడకుండా 2019లోనే కొన్ని రాష్ట్రాల ఎన్నికలతో

మిగతా 11వ పేజీలో...



14

అతనికి 9.. ఆమెకు 18!

సోనీ సీరియల్‌పై వీక్షకులు సీరియస్

బాల్య వివాహ కథ.. ఆపై సీన్లలో 'అతి'

వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు, విమర్శలు

తక్షణ చర్యలకు స్మృతి ఇరానీ ఆదేశం



14

కొడుకులతో జాగ్రత్త!

మొత్తం ఆస్తి వారి పేరిట రాయొద్దు

పదికి పదిమందీ మంచివాళ్లు ఉండరు

తండ్రి త్యాగాన్ని మరిచేవాడూ ఉంటాడు

గుడ్డి ప్రేమే నన్నీ పరిస్థితికి తెచ్చింది

'రేమాండ్' మాజీ రాజు విజయ్‌పత్ విలాపం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

గల్ఫ్ జైల్లో తెలంగాణ సంఘం నేత

- మరో ఇద్దరితో కలిసి మద్యం కేసులో అరెస్టు
- నెల రోజులుగా బెయిల్ దొరక్క కటకటాల్లోనే

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో తెలంగాణ సంఘం నేత, ఆయన ఇద్దరు సన్నిహితులు మద్యం కేసులో అరెస్టయ్యారు. ఈ అంశం ప్రస్తుతం దుబాయ్, షార్జా, ఎమిరేట్స్‌లలో దుమారం రేపుతోంది. అర్ధరాత్రి మద్యం సేవించి కారు నడుపుతుండగా.. పోలీసుల తనిఖీల్లో వీరు పట్టుబడినట్లు తెలుస్తోంది. వీరిలో రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. కాగా వీరు బెయిల్ కోసం నెల రోజులుగా ప్రయత్నిస్తున్నా రావడం లేదని, దీంతో కటకటాల వెనకే గడుపుతున్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేసేవారి పట్ల యూఏఈలో, ప్రత్యేకించి షార్జాలో కఠినంగా వ్యవహరిస్తారు. అయితే అరెస్టు చేసిన వెంటనే నిందితుణ్ని పబ్లిక్ ప్రాసిక్యూషన్‌కు, ఆ తరువాత న్యాయస్థానంలో హాజరుపరిస్తే అతనికి రూ.20 వేల దిర్హాంల జరిమానా విధించి వదిలేస్తారు. డ్రైవింగ్ లైసెన్సు విషయాన్ని ఖాజీ (న్యాయమూర్తి) చూసుకుంటారు. కానీ, తెలంగాణ వారికి ఇప్పటిదాకా బెయిల్ లభించకపోవడం పట్ల ఆందోళన నెలకొంది.

మద్దికాయల విజయ్ మృతి

నల్లగొండ జిల్లా కట్టంగూరు వద్ద ఆయిల్ ట్యాంకర్‌ను ఢీ కొన్న కారు





ప్రమాదంలో దెబ్బతిన్న కారు; విజయ్‌కుమార్(ఫైల్)

- విజయ్‌కుమార్‌సహా ఇద్దరి మృతి
- ఆయన భార్యతోపాటు మరొకరికి తీవ్రగాయాలు

కట్టంగూరు/కొత్తగూడెం క్రైం/హైదరాబాద్, ఆగస్టు 14 : నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం ముత్యాలమ్మగూడెం స్టేజీ వద్ద 65వ నంబర్ జాతీయ రహదారిపై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వైద్యుడు మద్దికాయల విజయ్‌కుమార్(56)తోపాటు అతడి అత్త దాసరాజు సావిత్రమ్మ(75) మృతి చెందారు. విజయ్‌కుమార్ భార్య డాక్టర్ ఝాన్సీలక్ష్మి తీవ్రంగా గాయపడ్డారు. కారులో ప్రయాణిస్తున్న శోభ అనే మహిళకు కూడా గాయాలయ్యాయి. ఝాన్సీ లక్ష్మి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. విజయ్‌కుమార్.. ప్రముఖ కమ్యూనిస్టు నేత మద్దికాయల ఓంకార్ కుమారుడు. కొత్తగూడెంలో ప్రముఖ వైద్యుడిగా పేరొందిన ఆయన అనూహ్యంగా రోడ్డు ప్రమాదంలో మరణించారు.

ప్రమాదం జరిగిందిలా...

అమెరికాలో ఉంటున్న ఝాన్సీ సోదరుడు దాసరాజు సత్యనారాయణ ఇటీవల హైదరాబాద్‌కు రాగా, తేనీటి విందుకు రావాలని విజయ్‌కుమార్ దంపతులను ఆహ్వానించారు. ఈనేపథ్యంలో విజయ్‌కుమార్, ఝాన్సీలక్ష్మి. ఆమె తల్లి సావిత్రి, వీరి ఆస్పత్రిలో పని చేస్తున్న శోభ కొత్తగూడెం నుంచి సోమవారం ఉదయం కారులో బయలుదేరారు. నల్లగొండ జిల్లా కట్టంగూరు వద్ద ఫుట్‌మ్యాట్‌లో ఎక్స్‌లేటర్ ఇరుక్కుపోవడంతో వేగం అదుపులోకి రాక వీరు ప్రయాణిస్తున్న కారు ముందు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్‌ను బలంగా ఢీ కొట్టింది. దీంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ క్రమంలో కారు నడుపుతున్న విజయ్‌కుమార్‌తోపాటు సావిత్రమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. డాక్టర్ ఝాన్సీలక్ష్మికి మెదడు భాగంలో రక్తం గడ్డ కట్టడంతో ఆమెను హుటాహుటిన నార్కట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రికి తరలించారు.

మద్దికాయల ఓంకార్ కుమారుడు..

డాక్టర్ విజయ్‌కుమార్.. ఎంసీపీఐ వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ పెద్ద కుమారుడు. కొత్తగూడెంలో 30 ఏళ్లుగా విజయ్‌కుమార్ దంపతులు వైద్య వృత్తిలో కొనసాగుతున్నారు. సొంత ఆస్పత్రి భవనం ప్రారంభోత్సవం కూడా తన తండ్రి ఓంకార్ చేతుల మీదుగా చేయించడం గమనార్హం.

మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జలగం సంతాపం

విజయ్‌కుమార్, సావిత్రి మృతి పట్ల రోడ్లు, భవనాల శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జలగం వెంకటరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. డాక్టర్ ఝాన్సీకి మెరుగైన వైద్యచికిత్స అందించాలని కామినేని ఆస్పత్రి యాజమాన్యాన్ని మంత్రి తుమ్మల ఫోన్‌లో ఆదేశించారు. కాగా, ప్రమాద సమయంలో అటుగా వెళ్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం తన వాహనాన్ని నిలిపి.. సంఘటన జరిగిన తీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులను సమీపంలోని కామినేని ఆస్పత్రికి పంపించారు. వైద్యం జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మద్దికాయల విజయ్‌కుమార్ మృతిపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు సీపీఐ రాష్ట్ర కమిటీ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. విజయ్‌కుమార్ కూడా తండ్రి బాటలోనే నడుస్తూ వైద్యుడిగా విశేష సేవలందించారని తెలిపారు.

'చేనేత' ధరించి కార్మికులకు చేయూత: రష్మీ ఠాకూర్



చేనేత వస్త్రాలను ధరించి కార్మికులకు ఆదుకోవాలని 2016-17 మిస్ ఏషియా ఇంటర్నేషనల్, పోచంపల్లి ఇక్కత్ బ్రాండ్ అంబాసిడర్ రష్మీ ఠాకూర్ పిలుపునిచ్చారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం కనుముకుల గ్రామంలోని పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కును సందర్శించిన ఆమె.. పోచంపల్లి ఇక్కత్ చీరలను కట్టుకుని సందడి చేశారు. పోచంపల్లి వస్త్రాలకు ప్రపంచ మార్కెట్లో బ్రాండెడ్ ఐటమ్‌గా గుర్తింపు తెచ్చేందుకు విదేశాల్లో ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. 18న కేరళలో జరగనున్న 'మిస్ సౌత్ ఇండియా' పోటీలకు పోచంపల్లి ఇక్కత్ చీర ధరించి జడ్జీగా వెళ్తానని చెప్పారు.


- భూదాన్‌పోచంపల్లి

రేప్ అంటే ఆత్మను చెరచడమే

ఓ అత్యాచారం కేసులో ఢిల్లీ కోర్టు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 14: "అత్యాచారమంటే కేవలం శరీరానికి సంబంధించింది కాదు. నిస్సహాయురాలైన మహిళ ఆత్మను చెరపడమే" అంటూ ఢిల్లీ కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 2016 మార్చి 26న ఢిల్లీలో తన మరదలిపై బావ అత్యాచారం చేసిన ఘటనపై తీర్పు చెప్పే క్రమంలో ఢిల్లీ అదనపు సెషన్స్ జడ్జి జస్టిస్ సంజీవ్ జైన్ ఈ వ్యాఖ్యలు చేశారు. "హత్య చేసిన సందర్భంలో హంతకుడు హతుడి శరీరాన్ని మాత్రమే నాశనం చేస్తాడు. కానీ, అత్యాచారం అలా కాదు. అది కేవలం శరీరంపై చేసే దాడి కాదు. ఆమె వ్యక్తిత్వాన్ని, ఆత్మను చెరచడం" అని జస్టిస్ సంజీవ్ జైన్ అన్నారు. నిందితుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానాను విధించారు. అయితే, బాధితురాలు తనను అన్యాయంగా ఈ కేసులో ఇరికించిందన్న నిందితుడి వ్యాఖ్యలతో జడ్జి విభేదించారు. సంప్రదాయబద్ధమైన సమాజంలో ఉంటున్న ఏ మహిళ, ఏ యువతి కూడా తాను అత్యాచారానికి గురయ్యానన్న తప్పుడు వ్యాఖ్యలు చేయదన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలను ఆయన ఉటంకించారు. కాగా, న్యూఢిల్లీలోని న్యూ ఫ్రెండ్స్ కాలనీలో ఉంటున్న తన సోదరి ఇంటికి వెళ్లిన యువతిపై ఆమె బావ అత్యాచారానికి ఒడిగట్టాడు. అయితే, ఆమె ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో మరోసారి అతడు అత్యాచారం చేయబోవడంతో ధైర్యం చేసి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
ఆదిలాబాద్	20.1	29.3
హైదరాబాద్	21.9	30.4
నిజామాబాద్	22.2	31.9
సంగారెడ్డి	23.0	29.0
నల్లగొండ	23.0	31.3
ఖమ్మం	24.0	32.0



ఇంటికో ఆవు ఇచ్చే ఆలోచన

పశు సంపదను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నది. యాదవుల కోసం గొర్రెలను అందజేసిన తరహాలోనే ఇంటికో ఆవును ఇచ్చే ఆలోచనలో ఉంది. గ్రామాల్లో పశు సంతతి అధికంగా ఉంటే సిరులు ఉట్టిపడుతాయి. పశువుల పెంపకంతో సాగు, పాడి సంపద పెరుగుతుంది. పాడి సంపదను సృష్టించడం కేవలం గొల్లకుర్మలకే సాధ్యం.

- జహీరాబాద్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో మండలి చైర్మన్ స్వామిగౌడ్



ఏదైనా ప్రాజెక్టుకు శ్రీకాంతాచారి పేరు పెట్టాలి

రాష్ట్రంలో నిర్మించే ఏదైనా ప్రాజెక్టుకు తెలంగాణ మలి దశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి పేరు పెట్టాలి. ఏదైనా జిల్లాకు శ్రీకాంతాచారి పేరు పెట్టాలని కోరుతూ గతంలో సీఎం కేసీఆర్‌ను కలిశాం. తెలంగాణ కోసం ఆత్మత్యాగం చేసిన నా కుమారుడు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు. ఆగస్టు 15న శ్రీకాంతాచారి జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి.

- శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ



పోలీస్ కబ్జా..!

ఇది ఓ రక్షిత ప్రదేశం. కేంద్ర పురావస్తు శాఖ నిషేధ ప్రాంతంగా ప్రకటించిన ప్రాంతం. అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు. అయితేనేం.. ఇలాంటివేమీ మాకు వర్తించవంటున్నారు పోలీసులు. కాకతీయుల కోట కట్టను ఆనుకుని వరంగల్ పోలీస్ కమిషనరేట్ రూ.23 లక్షలతో భారీ అశ్వశాలను నిర్మిస్తోంది. రాష్ట్ర అదనపు పోలీస్ డైరెక్టర్ జనరల్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌లు హాజరై అశ్వశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇది చట్ట విరుద్ధమని తెలిసినా పురావస్తుశాఖ అధికారులు మౌనంగా చూస్తుండి పోయారు. ఇదంతా కంచే చేను మేసిన చందంగా ఉందంటున్నారు స్థానికులు. చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సిన వారే కబ్జాకు పాల్పడితే ఎట్లా అంటున్నారు ఖిలా వరంగల్ వాసులు. పురావస్తు శాఖ నిబంధనలు ప్రజలకేనా.. పోలీసు, రెవెన్యూ శాఖలకు వర్తించవా అని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి నిర్మాణాల వల్లే ప్రపంచ వారసత్వ సంపద కట్టడాల్లో ఖిలా వరంగల్ చోటు దక్కించుకోలేక పోతోందని పురావస్తు శాఖ నిపుణులు అంటున్నారు.

- ఆంధ్రజ్యోతి, వరంగల్ అర్బన్

సూదితో గుండె ధమని మార్పిడి!

- 80 ఏళ్ల వృద్ధుడికి శస్త్రచికిత్స లేకుండా సులువైన చికిత్స
- హైదర్‌గూడ అపోలో ఆస్పత్రి వైద్యుల ఘనత



వీడియో ద్వారా చికిత్స చేసిన విధానాన్ని వివరిస్తున్న డాక్టర్ కపర్థి

హిమాయత్‌నగర్/హైదరాబాద్, ఆగస్టు 14: గుండె ఆపరేషన్ చేయాలంటే చిన్నపాటి శస్త్ర చికిత్స అయినా అవసరం అవుతుంది. స్టెంట్ వేయాలన్నా, బైపాస్ చేయాలన్నా సర్జికల్ బ్లేడుతో కోతలు పడాల్సిందే. కానీ, చిన్న కోత కూడా లేకుండా, శరీరానికి రక్తం సరఫరా చేసే ధమనిని (అయోర్టిక్ వాల్వ్) చిన్న రంధ్రం చేసి సూది ద్వారా అమర్చారు హైదర్‌గూడ అపోలో ఆస్పత్రి వైద్యులు. ప్రభాకర్ అనే 80 ఏళ్ల వృద్ధుడికి బృహద్ధమనిలో కాల్షియం నిండిపోయి గుండె కవాటం గట్టి పడడంతో శ్వాస కూడా పీల్చుకోలేక ఇబ్బందులను ఎదుర్కొనేవారు. అయితే, చిన్నరంధ్రంతో సూది ద్వారా వాల్వ్‌ను అమర్చి ఆ ఇబ్బందులను పోగొట్టినట్టు క్యాత్‌లాబ్ డైరెక్టర్ డాక్టర్ పీఎల్ఎన్ కపర్థి తెలిపారు. పర్క్యుటేనియస్ టెక్నిక్ (సూదితో రంధ్రం చేయడం ద్వారా) అయోర్టిక్ వాల్వ్‌ను అమర్చామని, చికిత్స తర్వాత కుట్లువేయాల్సిన అవసరం కూడా రాలేదని ఆయన తెలిపారు. చికిత్స నిర్వహించిన పద్ధతిని ఆయన వీడియో ద్వారా వివరించారు. గతంలోనే ప్రభాకర్ బైపాస్ సర్జరీ చేయించుకున్నారని, మూత్రపిండాలు, ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ఆయనకు మరోసారి ఆపరేషన్ చేస్తే ప్రాణాలకే ముప్పన్న ఉద్దేశంతో పర్క్యుటేనియస్ పద్ధతిలో తొలిసారిగా వాల్వ్‌ను అమర్చామని చెప్పారు. ఆయన ఆరోగ్యంగా ఉన్నారని, మరో రెండు రోజుల్లో ఇంటికి పంపించేస్తామని డాక్టర్ కపర్థి చెప్పారు. అమెరికా, యూరప్ దేశాల్లో ఈ తరహా చికిత్సలు అధికంగా చేస్తున్నారని కపర్థి చెప్పారు.

6.399 లక్షల కోట్లు!

రైతు ఆదాయం రెట్టింపునకు కావాల్సిన సొమ్మిది

- ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులు ఆ మాత్రం ఉండాలి
- తేల్చి చెప్పిన ప్రభుత్వ కమిటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 14: దేశంలో ఏటా అందరి ఆదాయాలు పెరుగుతున్నా.. అందరికీ అన్నం పెట్టే రైతు ఆదాయం మాత్రం పెరగట్లేదు. మారుతున్న పరిస్థితులు, పెరుగుతున్న ధరలకు తగినట్టు వారి పంటకు రేటు దక్కట్లేదు. మరి, రైతుల వాస్తవ ఆదాయం పెరగాలంటే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల నుంచి వ్యవసాయంపై పెట్టుబడులు భారీగా పెరగాలని ప్రభుత్వ కమిటీ తేల్చి చెప్పింది. రైతుల ఆదాయం రెట్టింపు కావాలంటే 2022-23 నాటికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు రూ.6,39,900 కోట్ల అదనపు పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉంటుందని కమిటీ తేల్చింది. నేషనల్ రెయిన్‌ఫెడ్ ఏరియా అథారిటీ సీఈవో అశోక్ దాల్వాయి ఆధ్వర్యంలో రైతుల ఆదాయం రెట్టింపుపై కమిటీని వేసింది ప్రభుత్వం. దీనిపై అధ్యయనం చేసిన కమిటీ ఈ సూచనలను చేసింది. దానికి సంబంధించి 12 వాల్యూమ్‌లుగా నివేదికను సిద్ధం చేసిన కమిటీ.. అందులో 4 వాల్యూమ్‌లను విడుదల చేసింది. అసోం, కేరళ, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, రాజస్థాన్, పంజాబ్, ఒడిషా వంటి రాష్ట్రాల్లో ప్రభుత్వ పెట్టుబడులు జాతీయ సగటు కన్నా తక్కువగా ఉన్నాయని కమిటీ పేర్కొంది. తూర్పు రాష్ట్రాల్లో అభివృద్ధికి నోచుకోని రాష్ట్రాల్లో ప్రైవేటు పెట్టుబడులు చాలా తక్కువగా ఉన్నాయని, కాబట్టి, ఆయా రాష్ట్రాల్లో ఆర్థిక, ఇతర వసతులను అత్యావశ్యకంగా మెరుగుపరచాల్సిన అవసరం ఉందని తెలిపింది. రైతుల వార్షికాదాయంలో లక్షిత 10.41 శాతం వృద్ధి నమోదు కావాలంటే, వ్యవసాయంలో ప్రైవేటు పెట్టుబడులు 7.86 శాతం ఉండాలని సూచించింది. ఇక, వ్యవసాయం, నీటిపారుదల, గ్రామీణ రహదారులు, రవాణా, గ్రామీణ విద్యుత్‌లలో ప్రభుత్వ పెట్టుబడులు ఏటా 14.17 శాతం ఉండాలని కమిటీ పేర్కొంది. రాష్ట్రాల వారీగా ఆయా పెట్టుబడులు మారే అవకాశం ఉంటుందని, 1 శాతం నుంచి 24 శాతం మధ్య పెట్టుబడుల రేట్ ఉంటుందని వివరించింది. అభివృద్ధి తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ప్రభుత్వం అధిక పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందని నివేదించింది. రైతుల వాస్తవ ఆదాయం పెరగాలంటే 2011-12 నాటి ధరలతో పోలిస్తే ప్రైవేటు రంగం రూ.1,31,840 కోట్ల పెట్టుబడులు, ప్రభుత్వ రంగం రూ.5,08,080 కోట్ల పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందని కమిటీ వివరించింది. ఇక, 2015-16 ఆర్థిక సంవత్సరాన్ని ఆధారంగా తీసుకుంటే 2022-23 నాటికి ప్రైవేటు పెట్టుబడులు రెట్టింపు అయితే, ప్రభుత్వ పెట్టుబడులు 4 రెట్లు పెరుగుతాయని కమిటీ పేర్కొంది.

బియాస్ ఘటనకు హిమాచల్‌దే బాధ్యత

- సుప్రీంలో 'విజ్ఞానజ్యోతి' వ్యాజ్యం
- పరిహారం డిపాజిట్ చేశాకే విచారణకు స్వీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): బియాస్ నది దుర్ఘటన కేసులో బాధ్యత హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వానిదే అంటూ విజ్ఞానజ్యోతి కాలేజీ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. 2014 జూన్ 8న బియాస్ నదిలో జరిగిన ప్రమాదంలో హైదరాబాద్ వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన 25 మంది విద్యార్థులు మృతి సంగతి తెలిసిందే. ఈ ఘటనను సుమోటోగా తీసుకున్న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు.. హిమాచల్ విద్యుత్ బోర్డు, కళాశాల, హిమాచల్ ప్రభుత్వం కలిసి ఒక్కొక్కరికి 20 లక్షల చొప్పున మృతుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. దీనిపై కళాశాల యాజమాన్యం సుప్రీంను ఆశ్రయించింది. హైకోర్టు ఆదేశించిన నిష్పత్తిలో పరిహారం చెల్లించిన తరువాతే అనుమతిస్తామని సుప్రీం పేర్కొంది. కళాశాల 80లక్షలకుపైగా పరిహారం డిపాజిట్ చేసిన తర్వాత సోమవారం విచారణకు స్వీకరించింది. దీనితోపాటు పరిహారం సరిపోదని మృతుల తల్లిదండ్రులు విడిగా దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం విచారణకు స్వీకరించింది.

బైక్ దొంగల అరెస్ట్.. 24 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

నిజామాబాద్(ఖిల్లా), ఆగస్టు 14 : నిజామాబాద్ జిల్లాతో పాటు పక్క జిల్లాల్లో ద్విచక్రవాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 24 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు నిజామాబాద్ ఏసీపీ ఆనంద్‌కుమార్ తెలిపారు. సోమవారం సీసీఎస్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఇటీవల నగరంలోని ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో నాగం రవీందర్, ఎస్సై రాఘవేందర్ వాహనాలను తనిఖీ చేస్తుండగా ద్విచక్రవాహనంపై అనుమానాస్పదంగా వెళ్తున్న ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ జరిపారు. ఈ విచారణలో వారు నడిపిస్తున్న వాహనాన్ని దొంగిలించినట్టు తెలిపారు. ఆ తర్వాత లోతుగా విచారణ జరపగా నేరం అంగీకరించడమే కాకుండా తమ వద్ద ఉన్న 24వాహనాల వివరాలను చెప్పారు. నిందితులను మహారాష్ట్రలోని కొండల్‌వాడి గ్రామానికి చెందిన పున్నేబోయింద వికాస్, తానూర్ మండలం ధన్‌గర్‌గల్లీకి చెందిన ఫయీమ్‌ఖాన్‌లుగా గుర్తించారన్నారు. వీరు ద్విచక్ర వాహనాలను దొంగిలించడం, మారు మూల గ్రామ రైతులకు విక్రయించడం చేస్తారని ఏసీపీ తెలిపారు. వీరు నిజామాబాద్ నగరంలోని ఒకటో టౌన్ పరిధిలో 12వాహనాలను దొంగిలించారు. మూడో టౌన్ పరిధిలో 2వాహనాలు, నాలుగో టౌన్ పరిధిలో ఒకటి, ఆర్మూర్ పోలీసు స్టేషన్ పరిధిలో 2 వాహనాలు, బాసర్‌లో ఒక వాహనాన్ని దొంగిలించినట్లు చెప్పారు. వీటి విలువ సుమారు రూ.9లక్షల 60వేలు ఉంటుందని ఏసీపీ తెలిపారు. వీరు వాహనాల దొంగతనం కేసుల్లో తప్ప ఇతర కేసుల్లో లేరని ఏసీపీ తెలిపారు. వీరిని పట్టుకోవడంలో ఎస్‌హెచ్‌వో నాగంరవీందర్, ఎస్సై పి.రాఘవేందర్‌తో పాటు ప్రత్యే పోలీసు పార్టీ బృందం హెడ్‌కానిస్టేబుళ్లు ఎం.ఏ.షకీల్(నంబర్1167), సీసీఎస్ కానిస్టేబుల్ రవికృష్ణా(1856)లు ప్రతిభ చూపారని తెలిపారు. వీరిని పోలీసు కమిషనర్ కార్తికేయ ద్వారా ప్రత్యేక బహుమానంతో పాటు అభినందించినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నగర ఇన్‌స్పెక్టర్ సుభాష్‌చంద్రబోస్, వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో నాగంరవీందర్, ఎస్సై పి.రాఘవేందర్, ట్రైనీ ఎస్సై సురేష్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.71.95	పాత ధర 62.19
కొత్త ధర రూ.72.07	కొత్త ధర 62.25
పెరుగుదల 12 పైసలు	పెరుగుదల 6 పైసలు

గాఢ నిద్రతో మెదడు పనితీరు మెరుగవుతుందట!

లాస్‌ఏంజెలిస్: మెదడు కొత్త శక్తిని సంతరించుకుని, ప్రభావవంతంగా పనిచేయడానికి గాఢనిద్ర ఎంతో మేలు చేస్తుందని తాజా పరిశోధనలో తేలింది. కంటి కదలికలు లేని 'ఎన్ఆర్ఈఎమ్' నిద్ర తర్వాత మెదడు పనితీరు అంతకుముందు కంటే ఎంతో మెరుగవుతుందని కాలిఫోర్నియా వర్సిటీకి చెందిన భారత సంతతి శాస్త్రవేత్త కరునేశ్ గంగూలీ పరిశోధనలో తేలింది. బ్రెయిన్ మెషీన్ ఇంటర్‌ఫేజ్ (బీఎమ్ఐ) ద్వారా గాఢనిద్ర తర్వాత మెదడు పనితీరును విశ్లేషించారు. గాఢనిద్రలో మెదడు, నాడీ కణాలు పూర్తిగా విశ్రాంతి దశలోకి వెళతాయని, నిద్ర లేచే సమయానికి కొత్త శక్తిని సంతరించుకుంటాయని ఆ పరిశోధనలో తేలింది.

మతిమరుపునకు ఇలా చెక్ పెట్టొచ్చట!

టొరంటో: తరచుగా మతిమరపుతో ఇబ్బంది పడుతున్నారా? ఇంటి నుంచి బయటకు వెళ్లేటపుడు ముఖ్యమైన వస్తువులు మర్చిపోతున్నారా? ఒక్క చిన్న ట్రిక్ ద్వారా ఈ ఇబ్బందికి చెక్ పెట్టొచ్చట. రెండు వస్తువులను అనుసంధానం చేయడం ద్వారా మతిమరుపు ఇబ్బందులను అధిగమించవచ్చని కెనడాలోని రాట్‌మన్ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఉదాహరణకు గొడుగును బయటకు తీసుకెళ్లాలనుకున్నప్పుడు తలుపు గడియకు దానిని తగిలించాలట. ఇంటి నుంచి బయటకు వెళ్లేటపుడు ఆ గొడుగు తీస్తేనే తాళం వేయడానికి వీలవుతుంది. ఇలా ముఖ్యమైన వస్తువులను వేరే వస్తువులకు అనుసంధానం చేయడం ద్వారా మతిమరపునకు చెక్ పెట్టొచ్చని పరిశోధకులు వెల్లడించారు.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

'కృష్ణా'లో పాలమూరుకే ప్రాధాన్యం

• రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

పాలమూరు : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రవహిస్తున్న కృష్ణా జలాల నీటి పంపకంలో ఉమ్మడిజిల్లాకే ప్రాధాన్యమివ్వాలని వక్తలు డిమాండ్ చేశారు. సోమవారం పాలమూరులో టీజేఏసీ, పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు న్యాయంగా సాగునీటిని సాధించేందుకు ఐక్యంగా ఉద్యమిద్దామని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను తక్షణమే పూర్తిచేయాలన్నారు. తెలంగాణకు నీటి కేటాయింపు ఉన్న కృష్ణానది నీటిలో మహబూబ్‌నగర్-రంగారెడ్డి జిల్లాలకు న్యాయమైన నీటి వాటా సాధించేందుకు ఐక్య ఉద్యమ ప్రణాళికను ప్రకటించారు. టీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు ప్రత్యక్ష కార్యాచరణలో పాల్గొనేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈనెల 19 నుంచి 27 వరకు తొమ్మిది రోజులపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రచారోద్యమాన్ని చేపట్టాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో .రాఘవాచారి, రాజేందర్‌రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజన్న క్షేత్రంలో శ్రావణ సందడి



వేములవాడ, ఆగస్టు 14 : వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రం సోమవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. శ్రావణమాసం మూడో సోమవారం సందర్భంగా శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి సుమారు 70 వేలకు పైగా భక్తులు వేములవాడ తరలివచ్చారు.

ఇ-టెండర్లు కోరుతూ ప్రకటన

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, BSNL, సివిల్ డివిజన్, విజయవాడ-520010 (ఫోన్ నం. 9490119145, 0866- 2483595) వారు దిగువ పనుల కొరకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో **తగిన కేటగిరిలోని ఆమోదిత మరియు అర్హత గల కాంట్రాక్టర్ల నుండి** ఐటం రేట్ ఇ-టెండర్లు కోరుతున్నారు. **(1)**"విజయవాడ వద్ద CGMT AP సర్కిల్‌లో కార్పొరేట్ అకౌంట్స్ ఆఫ్ యూనిట్ మరియు సెంట్రల్ సెటిల్‌మెంట్ సెల్‌కు వసతి కల్పించుటకు CTX బిల్డింగ్ FFలో మార్పులు మరియు చేర్పులు. (ఉప పని II: వర్క్ స్టేషన్లు మరియు కుర్చీలు)" NIT No.16/EE/BSNL-CDV/2017-18, అంచనా వ్యయం: రూ.9,19,201/-, బయానా: రూ.18,400/-, పూర్తిచేయు కాలం: 30(ముప్పై) రోజులు **(2)**"విజయవాడ, మాచవరం వద్ద BSNL భవన్‌లోని 3వ అంతస్తులో, CGM, GM (ఫైనాన్స్) కార్యాలయాలకు వసతి కల్పించుటకు మోడిఫికేషన్స్. ఉప పని: విజయవాడ, ఆటోనగర్, MAX బిల్డింగ్‌లో CE (సివిల్) కార్యాలయానికి వసతి కల్పించుటకు సివిల్ పనులు". NIT No.17/EE/BSNL-CDV/2017-18, అంచనా వ్యయం: రూ.10,65,600/-, బయానా: రూ.21,350/-, పూర్తిచేయు కాలం: 45(నలభై ఐదు) రోజులు **(3)** "విజయవాడ వద్ద CGMT AP సర్కిల్‌లో కార్పొరేట్ అకౌంట్స్ ఆఫ్ సర్కిల్ అకౌంట్స్ యూనిట్ మరియు సెంట్రల్ సెటిల్‌మెంట్ సెల్‌కు వసతి కల్పించుటకు CTX బిల్డింగ్ FFలో మార్పులు మరియు చేర్పులు ఉప పని1: మార్పులు మరియు చేర్పులు" NIT No.18/EE/BSNL-CDV/2017-18, అంచనా వ్యయం: రూ.9,18,872/-, బయానా: రూ.18,400/-, పూర్తిచేయు కాలం: 45(నలభై ఐదు) రోజులు. బిడ్ల ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేదీ & సమయం **22.08.2017న 18.00 గం.వరకు.** తదుపరి వివరాలకు వెబ్‌సైట్ **www.ap.bsnl.co.in** లేదా **www.tenderwizard.com/ BSNL** దర్శించండి లేదా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ను సంప్రదించండి.

నమోదిత & కార్పొరేట్ కార్యాలయం: భారత్ సంచార్ భవన్, HC మాథుర్ లేన్, జన్‌పథ్, న్యూఢిల్లీ-510001
(CIN): U74899DL2000GO1107739 **www.bsnl.co.in**

కేంద్ర ప్రజా పనుల శాఖ
సవరణ - 1

NIT నం. 45/17-18/HCD-III/HYD (SE's NIT నం. 07/NIT/SE/HCC-I/2017-18) కొరకు పత్రికా ప్రకటన జారీ చేయబడింది.

పని పేరు : యూనివర్సిటి అమెనిటీస్ సెంటర్.....ఫైర్ ఎస్టింగ్విషర్స్ & హోస్ రీల్స్ నిర్మించుట.

1. ECPT రూ. 9,67,05,254/- (సివిల్ : రూ. 8,83,09,924/- + ఎలక్ట్రికల్ : రూ. 83,95,330/-) ని రూ. 9,69,60,506/- (సివిల్ రూ. 8,82,97,024/- + ఎలక్ట్రికల్ : రూ. 86,63,482/-) గా చదువుకొనవలెను.

2. బయానా : రూ. 19,34,105/- ని రూ. 19,39,210/-గా చదువుకొనవలెను.

3. బిడ్ దాఖలుకు తేది: 26.08.2017న 15.00 గం. వరకు పొడిగించబడింది.

ఇతర నియమ నిబంధనలలో ఎటువంటి మార్పులేదు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్

నిమ్స్‌కు వెళ్లం

• నిరాకరించిన నేరెళ్ల బాధితులు



నేరెళ్ల బాధితులు

వేములవాడ : వేములవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేరెళ్ల బాధితులలో ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం నిమ్స్‌కు తరలించేందుకు వైద్యశాఖ అధికారులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడం వల్ల నేరెళ్ల బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి మెరుగైన వైద్యం అందించాలని, కరీంనగర్ కోర్టు విధించిన కండిషన్ బెయిల్‌ను సడలించాలని బాధితుల తరఫు న్యాయవాది ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాల మేరకు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి చెందిన వైద్యుల బృందం ఈనెల 10న ఆరుగురు బాధితులకు వైద్యపరీక్షలు నిర్వహించింది. పెంట బానయ్య, కోల హరీశ్‌కు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులు నిర్ధారించడంతో వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారులు సోమవారం స్థానిక ఆసుపత్రికి చేరుకొని బానయ్య, హరీష్‌ను హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు తమపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురిచేశారని, అందరి ఆరోగ్య పరిస్థితి దాదాపు ఒకే విధంగా ఉన్నదని, అలాంటప్పుడు కేవలం ఇద్దరిని మాత్రమే నిమ్స్‌కు తరలించాలని నివేదిక ఇవ్వడంలో మర్మం ఏమిటంటూ ప్రశ్నించారు.


సింగరేణి ఎన్నికల సమావేశం వాయిదా

మంచిర్యాల : సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకై సోమవారం హైదరాబాద్‌లో జాతీయ సంఘాలు, సింగరేణిలోని ఇతర కార్మిక సంఘాల సమావేశాన్ని కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు అడ్డుకున్నారు. సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హెచ్‌పీసీ వేతనాలు, కనీస వేతనాలు, చట్టబద్ధమైన హక్కులతో పాటు 20 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘాలు డీఎల్‌సీ, ఆర్‌ఎల్‌సీ ముందు బైటాయించాయి. కాంట్రాక్టు కార్మికులకుజేబీసీసీఐ ఒప్పందాలను అమలు చేయాలని, ఈఎస్ఐ సౌ కర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. దీంతో గుర్తింపు ఎన్నికలపై నిర్వహించే సమావేశం వాయిదా వేసినట్లు డిప్యూటీ సీఎల్‌సీ ప్రకటించారు.

స్కూలు బస్సు.. మృత్యు శకటం

• మృతి చెందిన విద్యార్థిని

పెద్దపల్లి టౌన్: విద్యార్థులను విద్యాలయాలకు తీసుకెళ్లే స్కూలు బస్సులు మృత్యు శకటాలుగా మారుతున్నాయి. నిర్లక్ష్యం ఎవరిదైనా.. ముక్కుపచ్చలారని చిన్నారులు చక్రాల కింద నలిగిపోతున్నారు. ఈ నెల 1న హైదరాబాద్‌లోని మీర్‌పేటలో అక్కకు టాటా చెప్పడానికి వెళ్లి స్కూల్ వ్యాన్ కింద పడి రెండేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన మరువకముందే పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో సోమవారం మరో విషాద ఘటన చోటు చేసుకుంది. పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన మాచర్ల ధర్మేందర్-అనితల కూతురు విద్యాహాసిని(6) గీతాంజలి పబ్లిక్ స్కూల్‌లో యూకేజీ చదువుతోంది. పాఠశాలకు వెళ్లి సాయంత్రం స్కూల్ వ్యాన్‌లో ఇంటి వద్ద బస్సు దిగగానే డ్రైవర్ ఆమెను చూసుకోకుండా వ్యాన్‌ను ముందుకు పోనిచ్చాడు. దీంతో ఆ పాప కిందపడి ఆ వ్యాన్ చక్రాల కింద నలిగిపోయింది.





భారతి సప్తతి

డెబ్బయి ఏళ్లు నిండిన సందర్భంలో శ్రీశ్రీ తన వయస్సు పదేళ్లు అన్నాడు. పది ఏడులు డెబ్బయి కదా, అదీ మహాకవి చమత్కారం. అంతటి వయస్సులోనూ తానింకా బాలుడినేనన్న ధ్వని కూడా అందులో ఉన్నది. స్వతంత్ర భారతదేశం కూడా నేడు డెబ్బయ్యేళ్ల పండుగ జరుపుకుంటున్నది. గతాన్ని వర్తమానాన్ని సమన్వయం చేసుకుంటూ భారతజాతి తనను తాను నిర్మించుకోవడానికి, అవరోధాలను అధిగమించడానికి చేస్తూ వచ్చిన ఈ ప్రయాణం కష్టతరమైనది సుదీర్ఘమైనదీ కూడా. మరొక దృక్కోణం నుంచి చూసినప్పుడు, ఒక జాతి జీవితంలో ఒక దేశం ప్రస్థానంలో ఏడు దశాబ్దాలు పెద్ద కాలమేమీ కాదు కాబట్టి, భారత్ పదేళ్ల బాలిక కూడా.

అనేక సహస్రాబ్దులలో చేసినంత ప్రయాణం ఒక్క ఇరవయ్యో శతాబ్దంలోనే మానవజాతి చేసిందని చరిత్రకారులు అంటుంటారు. ఆధునిక కాలంలో మానవసమాజాల ప్రయాణం బహుముఖంగాను, అతివేగంగానూ సాగుతున్నది. సంపదను సృష్టించడంలోను, దాన్ని వినిమయం చేసుకోవడంలోను, మానవీయమైన, నాగరికమైన పరిపాలనను రూపొందించుకోవడంలోను, సమస్త మానవశ్రేణులను సమాజంలోను, పాలనలోను సమ్మిళితం చేసుకునేందుకు మునుపెన్నడూ లేనంతగా ప్రయత్నాలు గత శతాబ్ది కాలంలోనే జరుగుతూ వచ్చాయి. అదే సమయంలో, కర్కశమైన నియంతృత్వం, జాతిహననశీలమైన ఫాసిజం, దారుణమైన శ్రమదోపిడి, మనుషుల రంగు జాతి జన్మ ఆధారంగా తీవ్రమైన వివక్ష, భౌగోళికమైన విస్తరణవాదం, ప్రపంచాన్ని గుప్పిట్లో పెట్టుకునే సామ్రాజ్యవాదం మొదలైన దుర్మార్గాలన్నీ కొనసాగుతూనే ఉన్నాయి. ఒక్కోసారి మరింత బలపడుతున్నాయి. పరంపరాగతమైన శోధన, మథన, ప్రతిఘటనల ద్వారా సాధించుకున్న విజ్ఞానాన్ని, హేతుదృష్టిని ఓడించి, గతకాలపు ఛాందసాన్ని, ద్వేషభావాలను అధికారపీఠాలపై ప్రతిష్ఠించే ప్రయత్నాలు ప్రపంచమంతా ఉధృతంగా జరుగుతున్నాయి. రెండు మహాసంగ్రామాల తరువాత మరో ప్రపంచయుద్ధం జరగలేదన్న మాటనే కానీ, ప్రతిరోజూ ఏదో ఒక మూల చిన్నదో పెద్దదో యుద్ధం జరుగుతూనే ఉన్నది. సమానత్వ ఆదర్శాన్ని ఆచరణలోకి తెచ్చుకోవడానికి జరుపుకున్న విప్లవాలు గమ్యాన్ని చేరకుండానే ముగిసిపోయాయి. ప్రపంచాన్నంతటినీ ఒకే మార్కెట్‌గా మలిచే క్రమం ఇప్పుడు అనేక కొత్త రకం రణరంగాలను ఆవిష్కరిస్తున్నది.

బ్రిటిష్ భారతదేశంలో స్వపరిపాలన కోసం జాతీయోద్యమం ప్రారంభమైంది. భిన్నభాషలు, జాతులతో కూడిన దేశాన్ని ఏకం చేయవలసిన కర్తవ్యం నాటి స్వాతంత్ర్యోద్యమానిది. భారతీయ సమాజంలో అంతర్గతంగా ఉన్న వైరుధ్యాలను పరిష్కరించకుండా ఏకజాతి నిర్మాణం జరగదన్న తెలివిడి కూడా నాటి జాతీయోద్యమానికి ఉన్నది కానీ, అందుకు అనుగుణమైన ఆచరణను రూపొందించడంలో నాయకత్వం విజయవంతం కాలేకపోయింది. అందువల్లనే ముస్లిమ్ మైనారిటీలు కానీ, దళిత వర్గాలు కానీ ప్రత్యేకమైన కార్యాచరణనీ, నాయకత్వాన్నీ ఎంచుకున్నాయి. కాంగ్రెస్ నాయకత్వంలోని జాతీయోద్యమం అన్ని ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించడానికి ప్రయత్నించింది కానీ, ఫ్యూడలిజం, అవిద్య బలంగా ఉన్న నాటి కాలంలో అది ఆదర్శంగా మాత్రమే మిగిలిపోయింది. నాయకత్వ శ్రేణిలోని వారికి విడివిడిగా ఉండిన అభిప్రాయాలూ వైఖరులూ ఏమయినా, మొత్తంగా జాతీయోద్యమం అనేక అద్భుతమైన విలువలను, లక్ష్యాలను, ఆదర్శాలను స్వీకరించింది. ప్రధానస్రవంతి జాతీయోద్యమానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ సిద్ధాంతాలకు మించిన గమ్యాన్ని, గమనాన్ని నవ భారత రాజ్యాంగం ప్రకటించింది. జాతులకు స్వయం నిర్ణయాధికార హక్కు, ఫెడరలిజం, సమన్యాయం, బాధితులపై సానుకూల వివక్ష, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధి, అలీన విధానం, శాస్త్రీయ వైఖరులకు ప్రోత్సాహం మొదలైన విలువలన్నీ నవస్వతంత్ర భారతదేశం ప్రకటించింది. ప్రజాస్వామ్యాన్ని, మిశ్రమ ఆర్థిక విధానాన్ని, లౌకికవాదాన్ని, భావప్రకటనాస్వేచ్ఛను, అంతర్జాతీయంగా స్వతంత్రంగా ఉండడాన్ని తన మార్గాలుగా స్వీకరించింది. తరువాతి కాలంలో సోషలిస్టు తరహా వ్యవస్థ నిర్మాణాన్ని కూడా విధానంగా చెప్పుకుంది. ఈ మార్గంలో నిష్ఠతో ఎంతకాలం ప్రయాణించాము, దారి తప్పడం ఎప్పటి నుంచి మొదలయింది- అన్నది పండిత చర్చ మాత్రమే. పక్కదారులు పట్టడం ఎప్పుడో మొదలయింది.

ఇప్పుడు 70 ఏళ్ల తరువాత, మిశ్రమ ఆర్థిక వ్యవస్థ మరణశయ్య మీద ఉన్నది. లౌకికవాదం నడివీధిహత్యలను ఎదుర్కొంటున్నది. అలీనవిధానం గాలికి కొట్టుకుపోయింది. సోషలిజం చిరునామా కూడా లేదు. భావ ప్రకటనా స్వేచ్ఛ సామదానభేద దండోపాయాలలో చిక్కుకున్నది. శాస్త్రీయదృష్టి అనాగరికంగా మారింది. సాంకేతికంగా అత్యాధునిక దశలో ఉన్నాము. అంతరిక్షంలోకి తరచు ఉపగ్రహాల గుత్తులను పంపిస్తున్నాము. కానీ మన మెదళ్లు ఛాందసంలోకి, మూఢత్వంలోకి దిగబడిపోయాయి.

ఈ ప్రయాణం అంతటిలోకి ఆశ కలిగించేది, ప్రజాచైతన్యం మాత్రమే. మార్పు కర్తవ్యాన్ని ప్రభుత్వాలకు పాలకులకు వదిలిపెట్టకుండా, ప్రజలే తమ వివిధ ఆచరణల ద్వారా సమాజాన్ని మారుస్తూ వచ్చారు. ఒక్కోసారి ముందుకు వెళ్లగలిగారు, మరోసారి రెండడుగులు వెనకపడిపోయారు. కొరడా ఝుళిపించినప్పడల్లా మేధావులు మౌనంలోకో భయంలోకో జారుకోవచ్చు. పోరాడి పోరాడి అలసినవారు కాసింత నిర్బంధ విశ్రాంతిలోకి పారిపోవచ్చు. సువిశాల దేశంలో ఇంకా వైవిధ్యం, విభిన్నత మిగిలే ఉన్న దేశంలో ఏదో ఒక మూల నుంచి ఒక గొంతు వినిపిస్తుంది. నిన్నటి కంటె నేటిని, నేటి కంటె రేపటిని మెరుగుపరచడానికి మనుషులు దొరకనంతగా భారతీయ సమాజం గొడ్డుపోలేదు. ఎంత దాకా ప్రయాణించాము, ఏమి సాధించాము అని నిర్వేదం చెందినప్పుడు, చీకటి శక్తులకు లొంగకుండా ఇంకా కలివిడిగా బతుకుతున్న విభిన్న సమూహాలు, అనేక ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా అద్భుత విజయాలు సాధిస్తున్న యువశక్తి- ఎంతో ధైర్యాన్ని ఇస్తాయి.

స్వాతంత్ర్య సమరంలో ముస్లింలు

'ఒకే ఒక్క కోరిక. అది తప్ప నాకు మరెలాంటి కోరికా లేదు. నా కఫన్ (శవంపై కప్పే వస్త్రం)లో నా జన్మభూమి మట్టిని కాస్త ఉంచండి చాలు'. దేశ స్వాతంత్ర్యం కోసం ఉరితాడును ముద్దాడుతూ భారత దేశ ముద్దుబిడ్డ అమరజీవి అష్ఫాఖుల్లాఖాన్ పలికిన మాటలివి. దేశ స్వాతంత్ర్య సాధనలో ముస్లింలు అనుపమానమైన, అసాధారణమైన పాత్ర పోషించారు. ఇళ్ళూవాకిళ్ళు వదిలిపెట్టారు, చెరసాలల పాలయ్యారు, ఉరికంబాలు ఎక్కారు. వారు తమ సర్వస్వాన్నీ తృణప్రాయంగా ధారదోసిన ఫలితంగా ఎట్టకేలకు దేశం ఆంగ్లేయుల పాలన నుంచి విముక్తి పొందింది.

మన సుందర భారతావని నేడు సర్వస్వతంత్ర దేశం. ప్రతి యేటా గుండెల నిండా సంతోషంతో, కన్నుల పండువగా స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నాం. కాని స్వాతంత్ర్య సాధన కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అష్ఫాఖుల్లా ఖాన్ లాంటి త్యాగధనులను విస్మరిస్తున్నాం. నిజానికి, వారి త్యాగాలను మరిపించే ప్రయత్నాలు ఉద్దేశపూర్వకంగా జరుగుతున్నాయి. స్వాతంత్ర్య సమరంలో ముస్లిముల పాత్రను తొలగించడానికి, తప్పనిసరి పరిస్థితులు ఏర్పడితే బాగా తగ్గించి చూపడానికి ప్రయత్నాలు జరిగాయి, జరుగుతున్నాయి. నిజాయితీగా, చిత్తశుద్ధితో విశ్లేషణ చేసినట్లయితే, భారతావని స్వాతంత్ర్యం కోసం ముస్లింలు చేసిన ధన, ప్రాణ త్యాగాలు స్వాతంత్ర్య చరిత్రలో మరెవ్వరూ చేయలేదు. భారతదేశంలో కాంగ్రెస్ ఉనికి కూడా లేని సమయంలో ముస్లిములు స్వాతంత్ర్యం కోసం పోరాడారు. మరి స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రారంభ హీరోలుగా కాంగ్రెస్ నాయకులు ఎలా చలామణిలోకి వచ్చారో అంతుచిక్కని విషయం.



మొట్టమొదట 1757లో బెంగాల్ పాలకుడైన నవాబ్ సిరాజుద్దౌలా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యోద్యమానికి బీజం వేశాడు. కానీ, విచారకరమైన విషయం ఏమిటంటే, మీర్ జాఫర్ ఈ స్వతంత్ర పాలకునికి ద్రోహం తలపెట్టి ఆంగ్లేయులతో చేతులు కలిపాడు. ద్రోహపూరితమైన కుట్ర ఫలితంగా సిరాజుద్దౌలా అమరగతి పొందాడు. తరువాత ఆంగ్లమూక మైసూరును వశం చేసుకోవాలని మాయోపాయాలు పన్నింది. అప్పటి మైసూరు పాలకుడు సయ్యద్ హైదర్ అలీ అత్యంత ధైర్యస్థయిర్యాలతో ఆంగ్ల బలగాలను అడ్డుకున్నాడు. ఈయన మరణం తరువాత, అతని కుమారుడు, పరాక్రమవంతుడైన టిప్పుసుల్తాన్ 1799లో చెల్లాచెదురైన ముత్యాలను ఒకేదారంలో దండగుచ్చే ప్రయత్నం చేశాడు. ఆంగ్లమూకలకు సింహస్వప్నమై నిలిచాడు. కానీ, మీర్ జాఫర్ ఆత్మ మీర్ సాదిఖ్‌లో ప్రవేశించిన ఫలితంగా 'టిప్పు' కూడా అమరుడయ్యాడు. బ్రిటిష్ బలగాలతో వీరోచితంగా పోరాడుతూ, రణరంగంలోనే దేశం కోసం ప్రాణాలర్పించిన మొట్టమొదటి దేశభక్తుడిగా టిప్పు చరిత్ర అజరామరం.

బెంగాల్ మొదలు కశ్మీరు వరకు విస్తరించిన భూభాగమంతా ముస్లిమ్ సమరయోధుల రుధిరంతో ఎరుపెక్కింది. కానీ దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన ముస్లింలు నేడు అనుమానపు దృక్కులతో, సొంతగడ్డపైనే పరాయి వారుగా పరిగణించబడుతున్నారు!

1817లో సయ్యద్ అహ్మద్ షహీద్ (రహ్మ), అల్లామా ఇస్మాయిల్ షహీద్ (ర)గార్లు దేశాన్ని బానిసత్వ సంకెళ్ళ నుంచి విముక్తి చేయడానికి కంకణ బద్ధులయ్యారు. ఈ యోధులిద్దరూ దేశస్వాతంత్ర్యం కోసం, ఆంగ్లమూకల బానిసత్వం నుంచి దేశానికి విముక్తి కల్పించడం కోసం ప్రాణాలకు తెగించి పోరాడుతూ 1831లో బాలాకోట్ అనే ప్రాంతంలో అమరులయ్యారు. ఈ ఘటనతో ముస్లిమ్ సమరయోధులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. అయినప్పటికీ, వారు తమ ధైర్యస్థయిర్యాలను సడలనివ్వలేదు. ఇస్లామ్ బోధనల స్ఫూర్తితో 1857లో తిరుగుబాటు ఉద్యమం ఉగ్రరూపం దాల్చింది. స్వేచ్ఛాపతాకను చేబూని అగ్రభాగంలో నిలిచినవారిలో మౌలానా ఇనాయతుల్లాహ్ సాదిక్ పురి, మౌలానా ఖాసిం నానోత్‌వీ అగ్రగణ్యులు. ఈ త్యాగధనులు రగిలించిన స్ఫూర్తితో సాదిక్‌పూర్ వీధులు దేశ ప్రేమికులైన అమరవీరుల రుధిరంతో ఎరుపెక్కాయి. చివరికి 1857లోనే ఈ స్వాతంత్ర్య సమర పితామహులు అమరగతులయ్యారు.

ఆ తరువాత ఈ మహత్తర ఉద్యమ బాధ్యతను మౌలానా అబ్దుల్లాహ్ కసూరి భుజాలకెత్తుకొని, నలభయ్యేళ్ళ పాటు అనుపమానమైన రీతిలో ముందుకు నడిపించారు. 1884లో మొట్టమొదటి కాంగ్రెస్ సమావేశం కొంత మంది మేధావులు, ఆలోచనాపరుల ఆధ్వర్యంలో జరిగింది. నాల్గవ సమావేశం 1887లో సయ్యద్ బద్రుద్దీన్ తయ్యబ్ జీ అధ్యక్షతన మద్రాసులో జరిగింది. ఈ సభకు కూడా అందరికంటే అధిక సంఖ్యలో ముస్లిములు హాజరయ్యారు. ఆనాటి కాంగ్రెస్ ప్రముఖుల్లో జౌహర్ అలీ, షౌకత్ అలీ (అలీ బ్రదర్స్) హస్రత్ మొహానీ, రఫీ అహ్మద్ కిద్వాయ్, మౌలానా సయ్యద్ హుసైన్ అహ్మద్ మదనీ, మౌలానా అబుల్ ఖాసిం సైఫ్ బనారసీ ఇత్యాదులు ముఖ్యులు.

భారతీయ ముస్లింలు తమ దేశస్వాతంత్ర్యం కోసం ఆంగ్లేయులతో నిరంతరం పోరాడుతూ, సర్వస్వాన్నీ త్యాగం చేయడానికి సిద్ధపడి, అసామాన్యమైన ఆదర్శాలను నెలకొల్పారు. బెంగాల్ మొదలు కశ్మీరు వరకు విస్తరించిన భూభాగమంతా ముస్లిమ్ సమరయోధుల రుధిరంతో ఎరుపెక్కింది. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన ముస్లింలు నేడు అనుమానపు దృక్కులతో, సొంతగడ్డపైనే పరాయి వారుగా పరిగణించబడుతున్నారు! వారిని విదేశీయులనీ, విదేశీ ఏజెంట్లనీ నిందించడం, దేశం విడిచి వెళ్ళమని కూడా బెదిరించడం జరుగుతోంది. స్వాతంత్రోద్యమంతో సంబంధం లేని పరివార్ శక్తులు ముస్లింల దేశభక్తిని శంకించడం అతి పెద్దవిషాదం. దయ్యాలు వేదాలు వల్లించడమంటే ఇదే కాబోలు. ఇటువంటి విమర్శలకు సమాధానంగా ముస్లింలు భావసారూప్యత కలిగిన ఇతర మేధావి వర్గంతో కలసి చరిత్రను తెలియచెప్పవలసిన అవసరం ఉన్నది.

■ యండి.ఉస్మాన్ ఖాన్

మనం భిన్నంగా ఉన్నామా?

ఏడుదశాబ్దాల క్రితం భారత ఉపఖండంలో రెండు దేశాలు ఏర్పడ్డాయి. ఉమ్మడి భారతదేశాన్ని ముక్కలు చేసి ఒక కొత్త దేశం-పాకిస్థాన్- ఉనికిలోకి వచ్చింది. బ్రిటిష్ ఇండియా ముస్లింలకు ఈ కొత్త దేశం నెలవుఅయింది. వైశాల్యంలో కుదించుకుపోయిన భారతదేశం బ్రిటిష్‌సామ్రాజ్య పాలనా వ్యవస్థకు అనుక్రమిక రాజ్యంగా ఆవిర్భవించింది. దేశ విభజన అనంతరం రెండు కొత్త దేశాలు, కొత్త ఉత్సాహంతో వున్న వాటి పౌరులు సభ్యతాయుతమైన సహజీవన ఆనందాలను పునరావిష్కరించుకోగలరని ఆశించడం జరిగింది. అయితే రక్తపాతం, అల్లర్లు, హింసాకాండ, ఊచకోతలు, అస్తవ్యస్త పరిస్థితులతో పంకిలమైన దేశ విభజన ఆ ఆశను పూర్తిగా వమ్ముచేసింది.

డెబ్బై సంవత్సరాల అనంతరం, భారత్, పాకిస్థాన్‌లు పరస్పరం అనుకూలంగా జీవించేందుకు దోహదంచేసే ఒక తాత్కాలిక ఒప్పందానికి సైతం రాలేకపోతున్నాయి. 1971లో తూర్పు పాకిస్థాన్ తన ప్రత్యేక జాతీయ అస్తిత్వాన్ని ఆవిష్కరించుకొనేందుకు భారత్ తోడ్పడింది. పర్యవసానంగా పాకిస్థాన్ మరింత సంఘటిత రాజ్యంగా రూపొందింది. 1971కి పూర్వం కంటే అనంతరమే పాకిస్థాన్ మరింత సహజ రాజ్యంగా వర్ధిల్లుతోంది. అయితే తూర్పు పాకిస్థాన్ ఒక ప్రత్యేక దేశంగా విడిపోవడం పాక్‌కు ఒక పెద్ద చారిత్రక మనోవేదనగా మిగిలిపోయింది. ఆ వ్యధకు భారత్ కారణమని భావిస్తోంది. ఒక జాతిగా- అంతర్గతంగాను, బాహ్యంగాను- తనను తాను భారత్ పట్ల వ్యతిరేకతతో నిర్వచించుకోవడాన్ని పాకిస్థాన్ కొనసాగిస్తోంది.

ఏడు దశాబ్దాలుగా, భారత్‌లో మనం పాకిస్థాన్ కంటే మహా ఆధిక్యులమని గట్టిగా విశ్వసిస్తూ వస్తున్నాం. ఈ ఆధిక్యతాభావనను మనకు మనమే సృష్టించుకున్నాం. జవహర్‌లాల్ నెహ్రూ జీవించి వున్నంతవరకు ఆయన కీర్తి ప్రతిష్టలు, అంతర్జాతీయ పరపతి, రాజకీయ దార్శనికత భారతీయులకు ఉమ్మడిగా ఒక కొత్త సమదృష్టిని ప్రసాదించాయి. జాతి శ్రేయస్సు, పురోగతికి నెహ్రూ అందించిన నాయకత్వ స్ఫూర్తితో ఒక కొత్తభారతదేశాన్ని సృష్టించేందుకు మన మందరమూ సృజనాత్మక భావాలు, కార్యాచరణతో కృషిచేశాం. భారతదేశపు కొత్త 'దేవాలయాల'ను నిర్మించాం. మధ్యయుగ మూఢనమ్మకాలతో, అజ్ఞానంతో పరిఢవిల్లుతున్న ఈ పురాతన దేశప్రజలకు శాస్త్రీయదృక్పథాన్ని అలవర్చాం.

డెబ్బై సంవత్సరాల పాటు, లేదా ఆ కాలంలో అత్యధిక భాగం, పాకిస్థాన్ కంటే మనమే మెరుగ్గా వున్నామని మనకు మనమే న్యాయబద్ధంగా భరోసా ఇచ్చుకున్నాం. మనం ఒక రాజ్యాంగాన్ని నిర్మించుకొని, దాన్ని సక్రమంగా అనుసరిస్తున్నాం; అది సృష్టించిన సంస్థలను గౌరవిస్తున్నాం; మనది ప్రజాస్వామిక వ్యవస్థ; ప్రతి ఐదు సంవత్సరాల కొకసారి ఎన్నికలు స్వేచ్ఛగా, సక్రమంగా నిర్వహించి కొత్త పాలకులను ఎన్నుకొంటున్నాం; కేంద్రంలోను, రాష్ట్రాలలోను ఎన్నికల అనంతరం విజేతలు, పరాజితుల మధ్య అధికార మార్పిడి శాంతియుతంగా జరిగేందుకు అనువైన రాజకీయసంస్కృతిని మనం అభివృద్ధి పరచుకున్నాం; సమసమాజ నిర్మాణ మహోన్నత లక్ష్య పరిపూర్తికి మనకు మనమే నిబద్ధులమయ్యాం; ఎట్టి పరిస్థితులలోను మతరాజ్యవ్యస్థను నిర్మించుకోకూడదని గట్టిగా నిశ్చయించుకున్నాం; లౌకికవాదులుగా ఉన్నందుకు మనం గర్విస్తున్నాం; మన మత, భాషాపరమైన అల్పసంఖ్యాక వర్గాల వారిని సమానపౌరులుగా పరిగణించేందుకు అవసరమైన చట్టాలు, పాలనా విధి విధానాలను సృష్టించుకొని అమలుపరుస్తున్నాం; తమ అధికారాలకు అత్యధిక ప్రజల నుంచి న్యాయబద్ధతను పొందుతున్న నాయకులు మనకు వున్నారు; మన సైనిక దళాలు రాజ్యాంగ విహితంగా ఉంటున్నాయి; మనకు స్వేచ్ఛాయుత, దృఢమైన న్యాయవ్యవస్థ వున్నది; కేవలం ఒక హైకోర్టు న్యాయమూర్తి తీర్పు శక్తిమంతమైన ఒక ప్రధానమంత్రిని అధికారం నుంచి తొలగించిన ఘన చరిత్ర మన న్యాయవ్యవస్థకు వున్నది. రాజ్యాంగం సృష్టించిన ప్రజాస్వామిక వ్యవస్థలను కాలరాచివేయడానికి ఏ ప్రభుత్వమైనా ప్రయత్నిస్తే, అటువంటి రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడే పాలకులను తమకు లభించే మొదటి అవకాశంలోనే అధికారం నుంచి కూలదోసే చైతన్యం మన ప్రజలకు పరిపూర్ణంగా వున్నది.

డెబ్బై సంవత్సరాలుగా పాకిస్థాన్ కంటే మనమే అన్ని రంగాలలో అన్ని విధాల ఉత్కృష్టులమని సంపూర్ణంగా విశ్వసిస్తూ వస్తున్నాం. అన్నిటికంటే ముఖ్యమైన విషయం మన దేశం పాకిస్థాన్ కాదు. ఇటీవలి దశాబ్దాలలో మన ఆధిక్యత గురించి మరింతగా స్వయంతృప్తి వ్యక్తం చేస్తున్నాం. పాకిస్థాన్ ఒక 'విఫలమవుతోన్న రాజ్యం' లేదా 'విఫల రాజ్యం' అని, అదీ అణ్వాయుధాలు గల దేశమన్న పాశ్చాత్యదేశాల కథనాలను అనాలోచితంగా విశ్వసిస్తుండడమే ఆ ఆత్మ తృప్తికి కారణమని చెప్పవచ్చు. అయితే మనం ఒక వాస్తవాన్ని గుర్తించడంలో విఫలమయ్యాం. పాకిస్థాన్ కులీన వర్గాలు, పాలక శ్రేణులు కూడా తమ దేశ పరిస్థితులకు అనుగుణమైన కార్యశీల రాజకీయ సంస్కృతిని సృష్టించుకున్నారనేదే ఆ వాస్తవం. పాకిస్థాన్ సమాజంలో ఎల్లెడలా అసమానతలు



పాకిస్థాన్ కంటే భిన్నంగా ఉండాలని ఏడు దశాబ్దాల క్రితం మనం సంకల్పించుకున్నాం. డెబ్బై ఏళ్ళ తరువాత మనకు తెలియకుండానే పాకిస్థాన్ వలే వ్యవహరించడానికి పూనుకొంటున్నాం. జవహర్‌లాల్ నెహ్రూ, ఆయన వ్యవస్థీకరించిన లౌకికవాద, ప్రజాస్వామిక సంప్రదాయాల వారసత్వం నుంచి దూరం జరగడానికి మనం పడుతున్న తొందరని చూచి మహమ్మద్ అలీ జిన్నా తనలో తాను నవ్వుకుంటున్నారు.

వున్నాయి. కాలం చెల్లిన సంప్రదాయాలే ప్రజల జీవితాలను శాసిస్తున్నాయి. అయితే పాకిస్థాన్ కులీనవర్గాలు, పాలక శ్రేణులు ఈ కఠోర వాస్తవాలకు ఏమాత్రం కలవరపడడం లేదు. పాక్ సైనిక దళాలు తమ దేశ పాలక వ్యవస్థలో ప్రధాన భాగస్వామి కావడం పట్ల మనం ఎంతైనా విచారిస్తున్నాం. మన దేశం పట్ల ద్వేష భావంతో వ్యవహరించడంలో పాక్ పాలకులలో ఎటువంటి ఊగిసలాట లేదు. అయినప్పటికీ తమ అంతరంగిక శాంతిభద్రతలను కాపాడుకొంటూ సుసంగతమైన విదేశీ విధానాన్ని అమలుపరుస్తున్నారు. పాకిస్థాన్‌లోని నిత్య అస్థిరత్వంలో ఒక నిశ్చిత స్థిరత్వం వున్నది. పాకిస్థాన్ ప్రయోజనాలకు అనుగుణంగా పాశ్చాత్య దేశాల నాయకులు నిర్ణయాలు తీసుకొనేలా చేసే కళలో పాక్ పాలకులు పరిపూర్ణత సాధించారు.

ఏడు దశాబ్దాల అనంతరం భారత్‌లో మనం పాకిస్థాన్ నమూనాను అనుకరించడానికి ఆరాటపడుతున్నామనే వాస్తవాన్ని మనకు మనమే కనుగొంటున్నాం. పాలకులు, రాజకీయ వ్యవస్థలు ప్రజలకు జవాబుదారీగా ఉండేందుకు అనేక రాజ్యాంగసంస్థలు ఉన్నప్పటికీ పాక్ రాజకీయ సంస్కృతి, పాలనా విధానాల వైపు ఆకర్షితులమవుతున్నాం. ఇటీవలి సంవత్సరాల్లో, ఒక లౌకికవాద దేశంగా మనలను మనం నిర్వచించుకోవాలని ఎంతమాత్రం అభిలషించడం లేదు; మన 'లౌకికవాద' సంకోచాలను త్యజించాలని, మన దేశాన్ని ఒక హిందూరాష్ట్రంగా తీర్చిదిద్దుకొనే సంకల్పానికి గర్వించాలని మన ప్రధాన రాజకీయపార్టీ ఒకటి దేశ ప్రజలను ప్రేరేపిస్తుంది. పాకిస్థాన్‌లో వలే, మన దేశంలోనూ ప్రధానమతం వివిధ రాజ్యాంగ, రాజ్యాంగేతర సంస్థల విధివిధానాలు, కార్యకలాపాల్లో జోక్యంచేసుకొని వాటిని ప్రభావితంచేయడం జరుగుతోంది.

తమ సైనికాధికారులను ఎక్కడ వుంచాలో అక్కడ వుంచడంలో పాకిస్థాన్ పాలకుల అసమర్థతను మన రాజకీయ నాయకులు డెబ్బై సంవత్సరాలుగా పరిహసిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన డెబ్బై సంవత్సరాలకు, మనం తూష్ణీ భావంతో చూచిన 'పాకీల'నే అనుకరించేందుకు సిద్ధంగా వున్నాం. ఇప్పుడు మన సైనికాధికారులు మున్నెన్నడూ లేని విధంగా వాక్చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. దేశ సమైక్యత, సమగ్రతల పరిరక్షణకు మన సాయుధ బలగాలు ఇంకెంత మాత్రం సాధికార రక్షకులుగా లేరు; జాతీయవాదపు పరిరక్షకులుగా వారిని నిర్దేశిస్తున్నారు. పర్యవసానంగా పాకిస్థాన్‌లో వలే మన సాయుధ బలగాలతో ముడివడివున్న ఏ వ్యవహారాలను విమర్శనాత్మకంగా మూల్యాంకనం చేయడం అసాధ్యమైపోతోంది. సైనికాధికారులు పని తీరు, వైఖరులతో ఏకీభవించని వారిని తక్షణమే 'జాతి-వ్యతిరేకులు'గా ముద్రవేస్తున్నారు. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే మనం అనాలోచితంగా హింస ప్రజ్వలనకు ఆదేశిస్తున్నాం. అటువంటి హింసకు సాధికారంగా పాల్పడుతున్న వారిని జాతి పునర్వికాసానికి ఉపకరణాలుగా పరిగణిస్తున్నాం.

స్వాతంత్ర్యం వచ్చిన డెబ్బై సంవత్సరాలకు మనం మన మహోన్నత దేశ భక్తులను, ఇరవయ్యో శతాబ్ది అల్లకల్లోలాల నుంచి బయటపడేందుకు ప్రపంచానికి మార్గదర్శకత్వం వహించిన రాజనీతిజ్ఞులను ఎటువంటి తడబాటు లేకుండా తక్కువ చేస్తున్నాం. వారి స్ఫూర్తిదాయక స్మృతిని కించపరుస్తున్నాం. ఆసేతు హిమాచలం సమ్మిళిత రాజకీయ సమాజాన్ని నిర్మించి సామాజిక సామరస్య భావాలను ప్రజల మనస్సులలో నిండుగా నింపిన జాతి నిర్మాతల స్మృతిని గౌరవించడంలో తిరస్కార ధోరణితో వ్యవహరిస్తున్నాం. పాకిస్థాన్ చేసిన విధంగానే మనం కూడా మతపరమైన అభిమాన దురభిమానాలతో మన చరిత్రను పునఃరచించుకోవడం ద్వారా జాతి ఘనతను చాటుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. వివక్షను వ్యవస్థీకృతం చేసిన పాకిస్థాన్ వలే మనం కూడా 'కొత్త సాధారణ పరిస్థితులను' సృష్టిస్తున్నాం. దేశ పాలనా వ్యవహారాలలో మైనారిటీలకు స్థానముండబోదని చెప్పడం ఈ 'కొత్త సాధారణ పరిస్థితుల'లో ఒక సాధారణ సత్యంగా మన్నన పొందుతోంది.

ఏడు దశాబ్దాల అనంతరం, దేశ విభజన అత్యంత సంక్లిష్ట ఫలితమైన కశ్మీర్ వివాదం అపరిష్కృతంగానే వున్నది. పాకిస్థాన్, భారత్ రెండిటినీ ఈ వివాదం ఆర్థికంగా, రాజకీయంగా, ఆధ్యాత్మికంగా కుదేలు చేస్తోంది. పాకిస్థాన్ కులీనులు, పాలకశ్రేణులు తమప్రయోజనాలు కాపాడుకొనేందుకు కశ్మీర్ వివాదం బాగా ఉపయోగపడుతుందని ఈ డెబ్బై సంవత్సరాలుగా మనం విశ్వసిస్తూ వస్తున్నాం. ఇప్పుడు భారత్‌లో మనం కూడా మన జాతీయవాదం రూపం, సారంను పునర్ నిర్వచించుకోవడానికై కశ్మీర్ సమస్యను ఉపయోగించుకోవడానికి ఆరాటపడుతున్నాం. ఒక జాతిగా ఇంటా బయటా విభేదాలను పరిష్కరించుకొనేందుకు హింసాత్మకపద్ధతులను అనుసరించడానికి ఉవ్విళ్ళూరుతున్నాం.

పాకిస్థాన్ కంటే భిన్నంగా ఉండాలని ఏడు దశాబ్దాల క్రితం మనం సంకల్పించుకున్నాం. డెబ్బై ఏళ్ళ తరువాత మనకు తెలియకుండానే పాకిస్థాన్ వలే వ్యవహరించడానికి పూనుకొంటున్నాం. జవహర్‌లాల్ నెహ్రూ, ఆయన వ్యవస్థీకరించిన లౌకికవాద, ప్రజాస్వామిక సంప్రదాయాల వారసత్వం నుంచి దూరం జరగడానికి తగని విధంగా మనం పడుతున్న తొందరని చూచి మహమ్మద్ అలీ జిన్నా తనలో తాను నవ్వుకుంటున్నారు.

■ హరీశ్ ఖరే

('ది ట్రిబ్యూన్')

జనవాక్యం

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్: editpage@andhrajyothy.com

కై మోడ్పులు



వారి చేతులు సేవలై మొలకెత్తుతాయి
అడుగులు వికసించిన ఆశయాల దారులై
పరిమళిస్తాయి
వారే, విశ్వవేదికను మమతల తీగెలై
అల్లుకుంటారు
సాధారణ మనుషుల్లాగే జన్మిస్తారు
ఆకాశమే హద్దుగా సాగి చల్లని మేఘమై
వర్షిస్తారు
తమకు తామే నీటి చెలమలై దోసిళ్ళకు
చేరుతారు
రెండు చేతులతోనే సహస్ర బాహువుల చరిత్ర లిఖిస్తారు
విత్తులాగే కనపడినా, శాఖోపశాఖలుగా వటవృక్షమై విస్తరిస్తారు
దివ్వె వెలుగుల్ని విరజిమ్మినట్లు విశ్వమంత సూరీడై భాసిస్తారు
సంవత్సరాలు జారిపోతున్నా ఏడాదిపొడవునా వసంతాలౌతారు
వికసించిన ఊపిరై, పురివిప్పిన పోరు మంత్రమై
జాతికి హారతి పట్టిన పతాకాలకు
అక్షర మధువు లందిద్దాం
భరత మాత స్వేచ్ఛా విహంగమై విహరించే తరుణాన
ఆ ఖ్యాతి నేతలందరికీ కైమోడ్పులర్పిద్దాం
మన జాతికేతనాలకు జయజయ ధ్వానాలు చేద్దాం

- వై.హెచ్.కె. మోహన్‌రావు

సర్వమంగళ భారతమాత

ఏ నేల వీరవరేణ్యులకిక్కయై
గణనీయమైనట్టి ఖ్యాతిగాంచె
ఏ నేల పరతంత్రమణగార సర్వస
మైక్య గళంబుతో ఆగ్రహించె
ఏ నేలయందు వందేమాతరంబను
మంత్రాక్షరంబులు మారుమ్రోగె
ఏ నేల దుర్నీతి నెదిరించి శాంతి మా
ర్గాన స్వాతంత్ర్య ఫలంబునందె

తెలియనానేల వేయేల దివ్యభవ్య
భరత భూమియె, ఉరు భక్తి భావనముల
చిత్త పుష్పాలతోడ భజింతు, సర్వ
మంగళాంచక భారతమాత నెపుడు


వత్స! నేడె స్వాతంత్ర్య దినోత్సవంబు
జాతికిద్దియు పర్వరాజంబునగుట
త్యాగధనులకు కైదండలందజేసి
అమిత భక్తి కావించె సమర్చనంబు

శాంతికి నిగ్గుటద్దమయి సత్యమహింసల
కాలవాలమై
కాంతి పథాన శ్రీ భరత ఖండమఖండ
విలాస సంపదన్
భ్రాంతి నడంచుచున్ ప్రగతి భావనలూర
పురోగమించె ఆ
ద్యంతము దేవతావళి శుభమ్మని శేషలు
జల్లుచుండగన్

- మంకు శ్రీను

భరతవాక్యం

సార్వభౌమత్వమే సర్వ శక్తిమంతం




■ భరత్ ఝున్‌ఝున్‌వాలా

ప్రపంచీకరణ శక్తుల నుంచి మన సార్వభౌమత్వాన్ని సంరక్షించుకోగలమా? భారత స్వాతంత్ర్య 70వ వార్షికోత్సవ సందర్భంలో మనం తీవ్రంగా చర్చించవల్సిన ప్రశ్న ఇది. బహుళ పాక్షిక ప్రతినిధి సంస్థలు ఇప్పటికే మన దేశీయ విధానాలను నిర్ణయిస్తున్నాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ, ప్రపంచ మేధా సంపత్తి హక్కుల సంస్థ, ప్రపంచ బ్యాంకు మొదలైన అంతర్జాతీయ సంస్థల నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా మన ఉత్పత్తులకు సంపూర్ణ రక్షణ కల్పించే పేటెంట్ల విధానం, దిగుమతి సుంకాలను ఉపసంహరించుకోవడం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులపై ఆంక్షలు విధించడమే అందుకు ఉదాహరణలు. మరి మన సామాజిక, ఆర్థిక విధానాలపై నియంత్రణను పూర్తిగా ప్రపంచీకరణ శక్తులకు కోల్పోయేలా ఈ అంతర్జాతీయ సంస్థల ప్రభావం రానున్న కాలంలో మరింతగా విస్తృతమవనున్నదా? అన్నది ఇప్పుడు మన ముందున్న ప్రశ్న.

నిజానికి ప్రపంచీకరణ వర్తమాన పరిణామమేమీకాదు. ఆ ఆర్థిక ప్రక్రియ శతాబ్దాలుగా బలవంతంగానో లేక అంగీకారంతోనే అమలవుతూనే వున్నది. బలప్రయోగంతో జరిగిన ప్రపంచీకరణకు ఒక నిదర్శనం యూరోపియన్లచే అమెరికా ఖండాల ఆక్రమణ. బ్రిటిష్ వారు కూడా తమ ఉత్పత్తులనే మనం దిగుమతి చేసుకొనేలా మనలను బాగా బలవంతం చేశారు. బ్రిటిష్ కంపెనీలు మనదేశంలో మదుపు చేసేందుకు, బ్రిటిష్ పౌరులు ఈ దేశంలో స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకొనేందుకు, ఇతర కార్యకలాపాలలో పాల్గొనేందుకు కూడా అనుమతించేలా మనపై వచ్చిన ఒత్తిడి అంతా ఇంతా కాదు. అంగీకారం ఆధారిత ప్రపంచీకరణకు ఉదాహరణ ప్రపంచ వాణిజ్య సంస్థ ఒడబండికలో మనం భాగస్వామి కావడం. ఈ రెండు రకాల ప్రపంచీకరణలలోను ఆ ప్రక్రియకు చిహ్నాలైన పెట్టుబడుల ప్రవాహం, ప్రజలవలసలు, సాంకేతికతల బదిలీ ముమ్మరంగా జరిగింది.

అంతిమ సార్వభౌములు ప్రజలే. ఈ ధరిత్రిపై ఏ శక్తి కూడా వారి సార్వభౌమత్వాన్ని స్వాయత్తం చేసుకోలేదు. ప్రపంచీకరణ శక్తులు ఎంత శక్తిమంతంగా ఉన్నప్పటికీ, బ్రిటిష్ వారిపై తిరగబడినట్టుగా, మన ప్రజలు వాటికి వ్యతిరేకంగా తిరగబడటం ఖాయం.

దేశ దేశాల పాలకులు తమ సార్వభౌమిక హక్కులను ఇష్టపూర్వకంగా వదులుకోవడమనేది చరిత్ర పొడవునా సంభవిస్తూనే వున్నది. అలా వదులు కోవడం వల్ల కోల్పోయే దానికంటే ఎక్కువగా లబ్ధి పొందుతామనే భావనే ఆ పరిత్యాగానికి కారణంగా చెప్పవచ్చు. బ్రిటిష్ వారు మన దేశంలో వ్యాపారం చేసుకోవడానికి మొగల్ చక్రవర్తులు అనుమతినిచ్చారు. దానివల్ల తమ సొంత సముద్ర వ్యాపారం పెరుగడంతో పాటు సామ్రాజ్య ప్రజలకు ఇతోధిక ప్రయోజనం సమకూరుతుందనే విశ్వాసంతోనే వారలా చేశారు. అదే విధంగా మనం వ్యయాల కంటే లాభాలే అధికంగా ఉంటాయనే నమ్మకంతో ప్రపంచ వాణిజ్య సంస్థ ఒడంబడికలో భాగస్వాములమయ్యాము. మనకు విదేశీ పెట్టుబడులు అపారంగా వస్తాయని, మన ఎగుమతులకు విదేశీ మార్కెట్లు మరింతగా అందుబాటులో ఉంటాయనే భావనతోనే ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందాన్ని ఆమోదించాము.



మొగల్ చక్రవర్తుల పాలనలో అమలైన, ప్రపంచ వాణిజ్య సంస్థ ఆధ్వర్యంలో అమలవుతోన్న ప్రపంచీకరణ తీరుతెన్నులు మౌలికంగా ఒకేవిధమైనవి. ఈ రెండు సందర్భాలలోను వ్యయాల కంటే లాభాలే అధికంగా ఉంటాయనే నిండు నమ్మకంతోనే మనం ఇష్టపూర్వకంగా మన సార్వభౌమిక హక్కులను వదులుకున్నాం. మొగల్ చక్రవర్తుల కాలం నాటి ప్రపంచీకరణ ఫలితంగా బ్రిటిష్ వారు మన దేశంలోకి ప్రవేశించారు. అయితే వారితో సంబంధాల వల్ల నష్టాలే ఎక్కువగా సంభవించగా లబ్ధి స్వల్పంగా మాత్రమే సమకూరింది. మహాత్మా గాంధీ రంగంలోకి వచ్చిన తరువాత ఆయన నాయకత్వంలో మనం ఆ ప్రపంచీకరణను వ్యతిరేకించాము. ఇప్పుడు ప్రపంచ వాణిజ్య సంస్థ మూలంగా మనం పొందుతున్న ప్రయోజనాలకంటే కోల్పోతున్న సంపదలే అధికంగా వున్నాయి.

మనమే కాదు, ఇంకా అనేక దేశాలు కూడా ప్రపంచ వాణిజ్య సంస్థ వల్ల తమకు సమకూరుతున్న లబ్ధి ఆశించిన విధంగా లేదనే వాస్తవాన్ని గుర్తించాయి. స్వల్ప లబ్ధికి అధిక నష్టాలను ఎందుకు భరించాలన్న ఆలోచనతోనే అవి ప్రాంతీయ ఆర్థిక కూటములను ఏర్పాటు చేసుకున్నాయి. కెనడా, అమెరికా, మెక్సికోల మధ్య నాఫ్తా, దాదాపు 30 యూరోపియన్ దేశాలతో కూడిన యూరోపియన్ యూనియన్, మనం మన ఇరుగు పొరుగు దేశాలతో కలిసి ఏర్పాటు చేసుకున్న దక్షిణాసియా స్వేచ్ఛా వాణిజ్య మండలం మొదలైనవి అందుకు ఉదాహరణలు. ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ అధికారాన్ని గుర్తించడానికి అమెరికా తిరస్కరించింది. అలాగే ప్యారిస్ వాతావరణ ఒప్పందాన్ని ఆమోదించడానికి కూడా నిరాకరించింది. వ్యయాల కంటే లాభాలు అధికంగా వున్నంత వరకు మాత్రమే ప్రపంచీకరణను ఏ దేశమైనా అంగీకరిస్తుందనేది ఒక మౌలిక సత్యం.

ప్రపంచ వాణిజ్య సంస్థలో భాగస్వామ్యం వల్ల ప్రయోజనాలు పెద్దగా సమకూరడం లేదని నిర్ధారణ అయితే మనం ఆ సంస్థ నుంచి బయటకు రావచ్చు. హక్కులను శాశ్వతంగా వదులుకోవడమనేది ఎక్కడా జరగదు. ఉదాహరణకు స్వాతంత్ర్యానికి పూర్వం మన సంస్థానాల రాజులు తమ అధికారాలను బ్రిటిష్ వారికి శాశ్వతంగా ఇచ్చివేశారు. అయితే ప్రజలు ఈ లొంగుబాటును అంగీకరించలేదు. మహాత్మాగాంధీ నాయకత్వంలో తిరగబడ్డారు. తమ సార్వభౌమిక హక్కులను పునః సాధించుకున్నారు. అంతిమ సార్వభౌములు ప్రజలే. ఈ ధరిత్రిపై ఏ శక్తి కూడా వారి సార్వభౌమత్వాన్ని స్వాయత్తం చేసుకోలేదు. ప్రపంచీకరణ శక్తులు ఎంత శక్తిమంతంగా ఉన్నప్పటికీ, బ్రిటిష్ వారిపై తిరగబడినట్టుగా, మన ప్రజలు వాటికి వ్యతిరేకంగా తిరగబడటం ఖాయం.

ప్రపంచ వాణిజ్య సంస్థ ఆధ్వర్యంలో ప్రస్తుతం అమలవుతోన్న ప్రపంచీకరణ బ్రిటిష్ వలస పాలకుల హయాంలో చోటుచేసుకున్న ప్రపంచీకరణకు మౌలికంగా భిన్నమైనది కాదు. అయితే రవాణా, కమ్యూనికేషన్ రంగాలలో మౌలిక విప్లవాత్మక మార్పులు ప్రస్తుత ప్రపంచీకరణను నిర్వచిస్తున్నాయి, నిర్దేశిస్తున్నాయి. అయినప్పటికీ ప్రపంచీకరణ నుంచి ఉపసంహరించుకోవడంలో మన ప్రజల మౌలిక సామర్థ్యం తక్కువేమీ కాదు. ఆ సామర్థ్యాన్ని ఎవరూ తగ్గించలేరు. చెప్పవచ్చినదేమిటంటే ప్రపంచీకరణ గురించి మనం భయపడవలసిన అవసరం లేదు. అయితే ప్రపంచీకరణ వ్యయ లాభాలను ప్రజలకు విడమర్చి చెప్పాలి. మెరుగైన అవగాహన ఉన్నప్పుడు, అవసరమైతే ఆ ఆర్థిక ప్రక్రియ నుంచి ఉపసంహరించుకోవడానికి వారు స్వేచ్ఛగా సరైన నిర్ణయం తీసుకోగలరు. ప్రపంచీకరణ మన స్వాతంత్ర్యాన్ని హరించివేస్తుందనే విషయమై ఆందోళన పడవల్సిన అవసరం లేదు. మన మేధావులు ప్రపంచీకరణ శక్తుల పక్షాన చేరి ప్రజలకు ఆ ఆర్థిక ప్రక్రియ వ్యయలాభాల గురించి తప్పుడు సమాచారం అందిస్తుండడమే ఎంతైనా ఆందోళన చెందవలసిన విషయం.

(వ్యాసకర్త ఆర్థికవేత్త, బెంగుళూరు ఐఐఎం రిటైర్డ్ ప్రొఫెసర్)



భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య



వెంకయ్య జ్ఞాపకాల్లో కుమార్తె సీతామహాలక్ష్మి

స్మరణ

ఆగస్టు 15 అంటే చాలు ఎక్కడ చూసినా ముువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలే! మరి ఈ జెండాకు మూలమైన కాంగ్రెస్ పతాకాన్ని తయారు చేసింది మన తెలుగు వాడైన పింగళి వెంకయ్య గారని ఎంతమందికి తెలుసు? స్వాతంత్ర్యం వచ్చాక మార్పులతో జాతీయ జెండాగా ఆమోదం పొందిన ఆ పతాకం రూపకల్పనకు ఆయన ఎలాంటి కసరత్తు చేశారు? అప్పటి పరిస్థితులు ఎలా ఉండేవి? దేశానికి స్వాతంత్ర్యం వచ్చి నేటితో 70 ఏళ్లు నిండుతున్న వేళ జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య కుమార్తె **ఘంటసాల సీతామహాలక్ష్మి** మాటల్లో అలనాటి విశేషాలు ... 'నవ్య' ఇండిపెండెన్స్ డే స్పెషల్.

నాన్న కీర్తి పతాకం

"నేను మూడో తరగతి వరకు నెల్లూరు బాలికల పాఠశాలలో, ఎనిమిదో తరగతి కర్నూలు పాఠశాలలో చదివాను. స్కూల్‌లో చదివింది తక్కువైనా మా నాన్న ఇంట్లో స్వయంగా చెప్పిన చదువు ఎక్కువ. అలా ఇంగ్లీష్‌లో రాయడం, చదవడం నేర్చుకున్నాను. 1922 ఫిబ్రవరి 14వ తేదీన బందరులో పుట్టాను. సరిగ్గా త్రివర్ణ పతాక రూపకల్పన జరిగిన మరుసటి సంవత్సరమే నేను పుట్టాను.

ఆఫ్రికాలో యుద్ధం... అరుగు మీద భోజనం


చిన్నప్పటి నుంచి మా నాన్నవి ఆధునిక, స్వతంత్ర భావాలు. ఆయనకి చదువు మీద ఆసక్తి ఎక్కువ. ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లిపోయి బందరులోని హిందూ హైస్కూల్‌లో చేరారు. అక్కడే వారాలు చేసుకుంటూ చదువుకున్నారు. మా నాయనమ్మ, తాతయ్యలకు దైవభక్తితోపాటు మడి, ఆచారాలు, ఛాందసభావాలు కూడా ఎక్కువ. దక్షిణాఫ్రికాలో 'ఆంగ్లో - బోయర్' యుద్ధంలో(1899-1902) పాల్గొని తిరిగొచ్చి తల్లిదండ్రుల దగ్గరికి యార్లగడ్డ వెళ్లారట. కొడుకు సముద్రయానం చేయడం, సైన్యంలో పనిచేయడం వాళ్లకు ఏమాత్రం నచ్చలేదు. అందుకని ఆయన్ని ఇంట్లోకి రానీయలేదు. వీధి అరుగుమీద విస్తరి వేసి భోజనం పెట్టారట. అందుకు నిరసనగా నాన్న భోజనం చేయకుండా వెళ్లిపోయారట. అలాంటి వాళ్లకు నాన్న పెళ్లి విషయంలో దిగిరాక తప్పలేదు. నాయనమ్మ, తాతయ్యల ఎనిమిది మంది సంతానంలో నాన్నే పెద్ద. పెద్దకొడుక్కి పెళ్లికాకుండా మిగతా వారికి చెయ్యడం సంప్రదాయం కాదు. అందుకని నాన్నను బతిమాలి పెళ్లికి ఒప్పించి, పామర్రు కరణంగారి కూతురు రుక్మిణమ్మతో వివాహం చేశారు. పెళ్లినాటికి మా నాన్నకు 32, అమ్మకు పది సంవత్సరాల వయసు. అప్పట్లో బాల్య వివాహాలు చేయడం సర్వసాధారణం.

ఆ సెల్యూట్‌కు మనసు చెదిరి..

బోయర్ యుద్ధంలో పాల్గొని స్వదేశం తిరిగొచ్చాక స్వాతంత్ర్య సమర యోధుడు దాదాభాయి నౌరోజీ అధ్యక్షతన 1906లో కలకత్తాలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ మహాసభలకు హాజరయ్యారు నాన్న. సభ ప్రారంభంలో యూనియన్ జాక్‌కు సెల్యూట్ చేయాల్సి రావడంతో ఆయన కలత చెందారు. ప్రతి సభలోనూ మనకంటూ ప్రత్యేకంగా జెండా ఎందుకు ఉండకూడదనే విషయాన్ని ప్రశ్నించేవారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషాకోవిదుడైన నాన్న విషయ నిర్ణయ కమిటీ సభ్యుడుగా నియమితులయ్యారు. అప్పుడు స్వయంగా తానే జెండా రూపకల్పన ప్రయత్నం ప్రారంభించారు. వివిధ దేశాల జెండాల నమూనాలను పరిశీలించి 1916లో 'ఎ నేషనల్ ఫ్లాగ్ ఫర్ ఇండియా' అనే పుస్తకాన్ని రచించారు. జెండా రూపకల్పన విషయమై దాదాభాయి నౌరోజీ, బాలగంగాధర తిలక్, లాలా లజ్‌పత్ రాయ్, మోతీలాల్ నెహ్రూ, రవీంద్రనాథ్ టాగూర్ వంటి నాయకులందరినీ కలిసి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. 1921వ సంవత్సరంలో మార్చి 31, ఏప్రిల్ 1 తేదీల్లో కాంగ్రెస్ మహాసభ జరిగింది. అందులో గాంధీజీ జెండా నమూనాను తయారు చేసివ్వమన్నప్పుడు ఎవరూ అభ్యంతరం పెట్టలేదు. గాంధీజీ కోరిక మేరకు మూడు గంటల వ్యవధిలోనే నాన్న పతాక నమూనాను తయారు చేసిచ్చారు. మొదట్లో కాషాయం, ఆకుపచ్చ రంగులతో తయారుచేశారు. కానీ ఆ తరువాత తెలుపు రంగు చేర్చి త్రివర్ణ పతాకం రూపుదిద్దారు.

గాంధీజీ అభినందించారు!

మొదట్లో ఈ రంగుల్ని దేశంలోని ముఖ్య మతాలకు ప్రతీకలుగా భావించినప్పటికీ... ఇతర మతాల నుంచి వ్యతిరేకత రాకుండా రంగుల ఎంపిక ఉద్దేశాన్ని మార్చారు. కాషాయం రంగు ధైర్యం, త్యాగాలకు, తెలుపు రంగు శాంతి, సత్యాలకు, ఆకుపచ్చ రంగు విశ్వాసం, శౌర్యాలకు ప్రతీకగా చెప్పారు. పతాకం మధ్యలో తామరపువ్వు చిహ్నం ఉండాలనేది నాన్న ప్రతిపాదన. కానీ లాలా హన్స్‌రాజ్ సలహా మేరకు ముువ్వన్నెల జెండాపై జాతి ప్రగతిని సూచించే 'రాట్నం చిహ్నం' చేర్చారు. దీనిని గాంధీజీ జాతీయ కాంగ్రెస్ పతాకంగా ఆమోదించారు. 1921 ఏప్రిల్ 13న 'యంగ్ ఇండియా' పత్రికలో 'అవర్ నేషనల్ ఫ్లాగ్' అనే శీర్షికతో రాసిన వ్యాసంలో నాన్నగారి కృషిని గాంధీజీ అభినందించారు. ఆ తరువాత రాట్నం స్థానంలో అశోకచక్రాన్ని కలిగిన త్రివర్ణ పతాకాన్ని భారత జాతీయ పతాకంగా 1947 జూలై 22వ తేదీన భారత రాజ్యాంగ సభ ఆమోదించింది. తాను రూపొందించిన ముువ్వన్నెల జెండాలో చోటుచేసుకున్న మార్పులు దానికి మరింత శోభనిచ్చాయని భావించి నాన్న చాలా ఆనందించారు.



నాన్నకు 1910లో వివాహమైంది. ఆ తరువాత బందరు జాతీయ కళాశాల సంస్థాపకుడు కోపల్లె హనుమంత రావుగారి ఆహ్వానం మేరకు ఆ కళాశాలలో అధ్యాపకుడిగా చేరారు. వ్యవసాయశాస్త్రం, భారతీయ చరిత్రలను బోధించేవారు. విద్యార్థులకు గుర్రపుస్వారీలో శిక్షణనిచ్చేవారు కూడా. 1912లో చైనా జాతీయోద్యమ నాయకుడు సన్ యాట్ సేన్ జీవిత చరిత్రను రచించారు.

> బ్రిటీష్ వారు పాలించే రోజుల్లో మనకంటూ ప్రత్యేక జెండా ఉండాలనేది నాన్న సంకల్పం. ఆ జెండా నమూనాను తయారు చేసి గాంధీగారికి 1921లో అందజేయడంతో ఆ సంకల్పం నెరవేరింది. ఆ తరువాత రాజకీయాల నుంచి తప్పుకున్నారు.

దేశం తనను మరిచినప్పటికీ

నేను పుట్టిన సంవత్సరమే నాన్న రాజకీయ రంగాన్ని వదిలేసి ఆయన కిష్టమైన పరిశోధనా రంగంవైపు దృష్టిసారించారు. అయినప్పటికీ గాంధీజీ, రాజేంద్రప్రసాద్ వంటి నాయకులు మేమున్న ఊరికి వచ్చినప్పుడు నన్ను వాళ్ల దగ్గరకు తీసుకెళ్లేవారు. వారి ఆశీస్సులు ఇప్పించేవారు. అది నా అదృష్టంగా భావిస్తున్నాను. నాన్న సైనికుడిగా పనిచేశారు కాబట్టి సహజంగానే క్రమశిక్షణ పాటించేవారు. మితభాషి. కుటుంబసభ్యులు, సన్నిహితులు కూడా ఆయనతో చనువుగా మాట్లాడేందుకు భయపడేవారు. మనవళ్లను, మనవరాళ్లను ఆప్యాయంగా చూసేవారు. ఆధ్యాత్మిక చింతనలో ఎక్కువ సమయం గడిపేవారు. భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం చేసేవారు. డైరీ రాయడం ఆయన దినచర్యలో ఒక భాగం. 'భగవద్గీత' ఆయనకు మార్గదర్శి. గీతలో చెప్పినట్లు ఏ పనినైనా తమ కర్తవ్యంగా భావించాలి. ఫలితాన్ని ఆశించకుండా అంకితభావంతో చేయాలని భావించేవారు. అందరూ అలాగే ఉండాలని కోరుకునే వారు. సైనికుడిగా, గనుల తవ్వకం పరిశోధకుడిగా, భూగర్భ శాస్త్రజ్ఞుడిగా, అధ్యాపకుడిగా, గ్రంథ రచయితగా - ఏ రంగానికి సంబంధించిన పనయినా దేశసేవగా భావించి, అంకితభావంతో పనిచేసేవారు. జెండా రూపకల్పన విషయంలో కూడా ఆ సూత్రాన్నే పాటించారు. ఆయన ఏనాడూ గుర్తింపు, పేరు ప్రతిష్ఠలను ఆశించలేదు. అందుకే ప్రథమ స్వాతంత్ర్య దినం వేడుకలప్పుడు దేశం తనను మర్చిపోయినా బాధపడలేదు.

గుర్తింపు కోరుకోలేదు

నాన్న 1949లో విజయవాడ వచ్చి స్థిరపడ్డారు. చిట్టినగర్‌లోని పాల ఫ్యాక్టరీ ఎదురుగా ఉండే స్థలంలో పూరిపాక వేసుకుని ఉన్నారు. మిలటరీలో పనిచేసినందుకు మా తమ్ముడు చలపతిరావుకు ప్రభుత్వం ఆ స్థలం ఇచ్చింది. వర్షాలకు కూలినా, అగ్నిప్రమాదంలో కాలినా ఆ పాకను వదలకుండా అందులోనే చివరి వరకూ గడిపారు నాన్న. ఆయనకు చివరిరోజుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినప్పటికీ వాటి గురించి ఎవరితోనూ చెప్పలేదు. సాయం ఆశించలేదు. తమ్ముడి ఆరోగ్యం క్షీణించినప్పుడు వైద్యం కోసం అమ్మ తన నగలు అమ్మేసింది. అయినా ప్రయోజనం లేకుండా పోయింది. 1959లో తమ్ముడు చనిపోయాడు. గనులు, ఖనిజాలకు సంబంధించి టెక్నికల్ సలహాదారు పోస్టును 1960లో ప్రభుత్వం రద్దు చేసింది. దాంతో నాన్న ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. విజయవాడలో నాన్న శ్రేయోభిలాషులైన డాక్టర్ టీవీఎస్ చలపతి రావు, 'ఆంధ్రప్రభ' ఎడిటర్ నీలంరాజు వెంకటశేషయ్య, ఆయుర్వేద వైద్యులు గూడూరి నమశ్శివాయగార్లు నాన్నను ఆర్థికంగా ఆదుకోవాలనుకున్నారు. అందుకోసమని 1963లో సంక్రాంతి పండుగ రోజున రైస్ మిల్లర్ అసోసియేషన్ హాలులో పౌరసన్మానం ఏర్పాటు చేశారు. డాక్టర్ కెఎల్‌రావు నాన్నకు నెలనెలా పెన్షన్ వచ్చేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించారు కూడా! అది కార్యరూపం దాల్చకుండానే 1963 జూలై 4వ తేదీన నాన్న తుదిశ్వాస విడిచారు. దేశానికి ఎంత సేవచేసినా ఎన్నడూ గుర్తింపు కావాలని నాన్న కోరుకోలేదు. పేరు ప్రతిష్ఠల కోసం పాకులాడలేదు. సన్మాన, సత్కారాలు ఆశించలేదు. నిరాడంబర జీవితాన్నే గడిపారు. ఈ మధ్యకాలంలో ఆయనకు గుర్తింపు తీసుకురావడానికి ప్రయత్నాలు జరగడం సంతోషకరం. కానీ ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో పింగళి వెంకయ్య గారంటే ఎవరో తెలియని వాళ్లు చాలా మందే ఉన్నారు. అలాంటిది ఇతర రాష్ట్రాల గురించి ఇంక ఏం చెప్పేది? భారత జాతి రత్నాల్లో ఒకరైన ఆయనకు 'భారతరత్న' గౌరవం ఇవ్వాలన్న ప్రతిపాదన ఇప్పటికైనా నెరవేరితే అది మన జెండాకు దక్కిన గౌరవం అవుతుంది"అని అన్నారామె.

బజారులో సరుకులు దొరికేవి కాదు!

స్వాతంత్ర్యానికి పూర్వం గృహిణులు ఇంటి నిర్వహణలో బోలెడు ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్లు. సరుకులు పరిమితంగా ఇచ్చేవారు. బజారులో విడిగా దొరికేవి కాదు. ముడిబియ్యం దంచి, వండుకొని తినాలి. బియ్యం, గోధుమలు, బంగాళదుంపలు, కిరోసిన్ వంటి సరుకుల కోసం గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వచ్చేది. వంటకు వాడే కట్టెలు ఇంటిలో ఒక్కో వ్యక్తికి ఒక సలక చొప్పున ఇచ్చేవారు. కిరోసిన్ సరిపోకపోతే ఆముదపు దీపం వెలిగించాల్సిందే! ఇక యుక్తవయసు ఆడపిల్లల్ని చదువు కోసం బయటకు పంపేవారు కాదు. బాల్య వివాహాలు సర్వసాధారణం. కుటుంబ నియంత్రణపై అవగాహన ఉండేది కాదు. దాని వల్ల అధిక సంతానం ఉండేవారు. నాకు 1937లో వివాహమైంది. అప్పటికి నాకు పదిహేనేళ్లు. మా ఆయన పేరు ఘంటసాల ఉగ్ర నరసింహం. దివి తాలూకా యార్లగడ్డ వాస్తవ్యులు. బ్యాంకు మేనేజర్‌గా పనిచేసేవారాయన. పదవీ విరమణ అనంతరం 1982లో చనిపోయారు. మాకు ఆరుగురు సంతానం. ముగ్గురు కొడుకులు, ముగ్గురు కూతుళ్లు. పెద్దబ్బాయి దేవకీనందన నరసింహం బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తూ, 1987లో అనారోగ్యంతో చనిపోయాడు. రెండో అబ్బాయి వాసుదేవ నందన నరసింహం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసి రిటైర్ అయ్యాడు. మూడవ కుమారుడు గోపీకృష్ణ ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. అమ్మాయిలు ఛాయాదేవి, రాధ, సుజాతలు పెళ్లిళ్లు చేసుకొని స్థిరపడ్డారు.

• **దాసరి భువన్**
ఫొటోలు: **వర్ధన్**

ఘన చరితకు ఆనవాళ్లు

స్వతంత్ర భారతావనికి ఇప్పుడు ఏడు పదులు. ఈ ప్రయాణంలో.. ఆ నాటి స్వాతంత్ర్య పోరాట ఘట్టాలు అడుగడుగునా పలకరిస్తూనే ఉన్నాయి. భరతజాతి స్వేచ్ఛ కోసం పరితపించిన, ప్రాణాలర్పించిన యోధులు తెలుగునాట ఎందరో ఉన్నారు. ఆయా ప్రదేశాల్లో ఆ ఘట్టాలనూ, వీరులను స్మరిస్తూ వెలసిన స్మారక చిహ్నాలు అనేకం. వాటిలో కొన్ని..

ఏడుగురు అమరుల రణరంగం

1942లో క్విట్ ఇండియా ఉద్యమం పిలుపుతో గుంటూరు జిల్లా తెనాలిలో ఉద్యమం ఊపందుకుంది. అదే సంవత్సరం ఆగస్టు 8 నుంచి 12వ తేదీల మధ్య తెనాలి రణరంగంగా మారింది. ఉద్యమకారులు తెనాలి రైల్వేస్టేషన్‌లో ఆయిల్ ట్యాంకర్‌కు నిప్పంటించారు. రెండు వ్యాగన్‌ల విదేశీ సిగరెట్ ప్యాకెట్లను ప్లాట్‌ఫామ్‌పై వేసి తగులబెట్టారు. మద్రాసు నుంచి వచ్చిన ప్యాసింజర్ రైలుకు నిప్పు పెట్టారు. రైల్వేస్టేషన్‌ను సైతం తగులబెట్టారు. అక్కడి నుంచి కొత్తపేటలోని సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని ధ్వంసం చేసేందుకు బయల్దేరిన ఉద్యమకారులను ప్రస్తుత రణరంగ చౌక్ దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. ఉద్యమకారులపై తూటాల వర్షం కురిపించారు. ఈ సంఘటనలో మాజేటి సుబ్బారావు, శ్రీపతి పండితారాధ్యుల గిరిలింగం, భాస్కరుని లక్ష్మీనారాయణ, తమ్మినేని సుబ్బారెడ్డి, గాలి రామకోటయ్య, ప్రయాగ రాఘవయ్య, జాష్ఠి అప్పయ్య అనే ఏడుగురు స్వాతంత్ర్య సమరయోధులు అమరులయ్యారు. ఇది అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనమైంది. భరతమాత స్వేచ్ఛ కోసం రణరంగంలో కన్నుమూసిన వీరులను సంస్మరిస్తూ వారు ప్రాణాలు త్యాగం చేసిన ప్రదేశానికి 'రణరంగ చౌక్'గా నామకరణం చేశారు. ఏడుగురు అమరుల త్యాగాలను గుర్తు చేస్తూ 1959లో అప్పటి మున్సిపల్ ఛైర్మన్ ఆలపాటి వెంకట్రామయ్య ఈ ప్రదేశంలో ఏడు స్థూపాలను ఏర్పాటు చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రి కామరాజ్ నాడార్‌తో ప్రారంభించారు. స్థూపాలకు ముందు అమర వీరుడిని హత్తుకున్నట్టున్న భారతమాత విగ్రహం ఉంటుంది.



స్మృతి పథం

తొలి స్వాతంత్ర్య సమరయోధుడు 'ఉయ్యాలవాడ'

బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు చేసిన తొలి స్వాతంత్ర్య సమరయోధుడు రాయలసీమ ప్రాంతానికి చెందిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. గిద్దలూరు, కంభం, ఉయ్యాలవాడ, కోవెలకుంట్ల తదితర 70 గ్రామాలకు జయరామిరెడ్డి ఆధిపత్యం వహించేవారు. బ్రిటిష్ పాలకులు రైతువారీ పద్ధతి ప్రవేశపెట్టి జయరామిరెడ్డి ఆధిపత్యాన్ని అణచివేసి నెలనెలా పింఛన్ మాత్రమే ఇవ్వాలని నిర్ణయించారు. జయరామిరెడ్డికి సంతానం లేకపోవడంతో బంధువు అయిన నరసింహారెడ్డిని దత్తత తీసుకున్నాడు. ఈ దత్తత స్వీకారాన్ని బ్రిటిష్ పాలకులు వ్యతిరేకించారు. దాంతో నరసింహారెడ్డి బ్రిటిష్ అధికారులకు ఎదురు తిరిగాడు. శిస్తు చెల్లించనని స్పష్టం చేయడంతో.. అతణ్ణి విప్లవకారునిగా ప్రకటించారు. శిస్తు వసూలుకు పంపిన బ్రిటిష్ అధికారిని ఉయ్యాలవాడ మట్టుపెట్టాడు. కొత్తకోట సమీపంలోని కోటలో ఉంటూ బ్రిటిష్ పాలకులను వణికించాడు. భద్రతాదళాల పోషణార్థం, తనను నమ్ముకున్న ప్రజల కోసం బ్రిటిష్ ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టాడు. 1846లో నరసింహారెడ్డిపై బ్రిటిష్ సేనాని యుద్ధం ప్రకటించి ఓడిపోయాడు. చివరికి ఒక వంటవాడి సహాయంతో ఉయ్యాలవాడను పట్టుకున్నారు. 1847లో కర్నూలు జిల్లా కోవెలకుంట్లలో ప్రజల సమక్షంలో ఆయనను బహిరంగంగా ఉరి తీశారు. ఆ రోజుల్లో ఉయ్యాలవాడ వాడిన ఫిరంగి ఒకటి నేటికీ కొత్తకోట బురుజుపై కనిపిస్తుంది.



తల్వార్‌తో తెగనరికిన నేల..

రజాకార్ల అరాచకాల నుంచి ప్రజలను రక్షించడానికి కత్తి పట్టిన పోరుబిడ్డ తెలంగాణలోని వరంగల్ ప్రాంతానికి చెందిన బత్తిని మొగిలయ్య గౌడ్. మొగిలయ్య బతుకంతా పోరుబాటలోనే సాగింది. 1946 ఆగష్టు 8న వరంగల్ తూర్పుకోట ముఖ ద్వారం దగ్గర స్నేహితులతో కలిసి ముువ్వన్నెల జెండా ఎగురవేశాడు. తర్వాత తాటివనం దగ్గరకు వెళ్లాడు. మొగిలయ్య ఇంట్లో ఆర్య సమాజం నాయకులు సమావేశమయ్యారని తెలుసుకున్నారు రజాకార్లు. ఖాసీం షరీఫ్ నాయకత్వంలో 200 మంది రజాకార్లు ఆ ఇంటి దగ్గర కాపుకాశారు. విషయం తెలుసుకున్న మొగిలయ్య ఇంటికి వచ్చీ రావడంతోనే.. ఇంటి చూరులో దాచిన తల్వార్‌ను అందుకొని రజాకార్లను తెగ నరకడం మొదలుపెట్టాడు. మొగిలయ్య మెరుపు దాడితో రజాకార్లు బెంబేలెత్తిపోయారు. కాసేపటికి తేరుకొని.. మూకుమ్మడిగా మొగిలయ్యపై దాడికి దిగారు. ఖాసీం షరీఫ్‌పై దాడి చేసేందుకు మొగిలయ్య తల్వార్ పైకెత్తగా... దురదృష్టవశాత్తూ తల్వార్ పందిరి గుంజల మధ్య చిక్కుకుంది. ఇదే అదనుగా షరీఫ్ బల్లెంతో మొగిలయ్యను పొడిచాడు. విలవిల్లాడుతూ కిందపడిపోయిన మొగిలయ్య.. తన రక్తాన్ని ముఖమంతా పులుముకొని వీర మరణం పొందాడు. మొగిలయ్య తుదిశ్వాస విడిచిన ప్రాంతంలో ఓ పెద్ద రాయిని గుర్తుగా ఉంచారు.



ఉద్యమ కేంద్రం.. చిట్టినగర్

స్వాతంత్ర్య ఉద్యమంలో విజయవాడలోని మరుపిళ్ల చిట్టి కేంద్ర కాంగ్రెస్ కార్యాలయం ప్రత్యేకమైనది. అప్పట్లో కార్మిక నాయకుడిగా ఉండి 'ఆంధ్రజ్యోతి', 'సర్దార్'గా ప్రజల మన్ననలు అందుకున్న మరుపిళ్ల చిట్టి 1935లో కాంగ్రెస్ కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇక్కడి నుంచే ఉద్యమాన్ని నడిపించారు. టంగుటూరు ప్రకాశం పంతులు, అయ్యదేవర కాళేశ్వరరావు వంటి ప్రముఖులు ఇక్కడే ఉద్యమ వ్యూహాన్ని రచించేవారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మరుపిళ్ల చిట్టి ధైర్య సాహసాలు ప్రదర్శించారు. ఆయన భార్య భ్రమరాంబ కూడా ఆయనతో పాటు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. బ్రిటిష్ పోలీసులు చిట్టిని, ఆయన భార్య భ్రమరాంబను అరెస్టు చేశారు. ఆ సమయంలో గర్భవతిగా ఉన్న భ్రమరాంబ జైల్లోనే మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాతి కాలంలో మరుపిళ్ల చిట్టి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశారు. కాంగ్రెస్ కార్యాలయాన్ని మరుపిళ్ల చిట్టి కేంద్ర కాంగ్రెస్ కార్యాలయంగా పిలిచేవారు. ఆ ప్రాంతాన్ని చిట్టినగర్‌గా పిలుస్తుంటారు. ఇప్పటికీ చిట్టి పేరుతోనే, అదే పాత పెంకుటింట్లో కాంగ్రెస్ కార్యాలయం నడుస్తుండటం విశేషం.











అనారోగ్యం నుంచి... ఫ్రీడమ్

అనారోగ్యంపై, చెడు అలవాట్లపై పోరాటం చేద్దాం! వాటి నుంచి విముక్తి పొందుదాం. అద్భుతమైన ఆరోగ్యాన్ని ఆస్వాదిద్దాం. ఆరోగ్య భారతావనికి స్వాగతం పలుకుతూ... హ్యాపీ ఇండి పెండెన్స్‌డే!



మధుమేహం నుంచి..

టైప్-1 మధుమేహానికి వైద్య చికిత్సలు అనివార్యమే కావచ్చు. కానీ, టైప్-2 మధుమేహాన్ని కేవలం జీవనశైలి మార్పులతోనే నియంత్రించే అవకాశాలు ఎక్కువ. టైప్-2 మధుమేహం రావడానికి మౌలికంగా శరీర శ్రమ లేకపోవడం ఒక కారణమైతే, పిండిపదార్థాలు (కార్బోహైడ్రేట్లు) అధికంగా ఉండే ఆహారపానీయాలు తీసుకోవడం మరో కారణం. అతి పెద్ద కారణం కూడా ఇదే. అన్నమే తిన్నా, అన్నం మానేసి చపాతీలే తిన్నా పెద్ద మార్పేమీ ఉండదు. చివరికి రాగిజావ తీసుకున్నా ఇవన్నీ పిండిపదార్థాలే. పరోక్షంగా పంచదారే. ఇలా ముప్పూటలా చక్కెర తింటూ రక్తంలోని చక్కెర శాతాన్ని ఎవరైనా ఎలా తగ్గించుకోగలరు? మందులే సమస్తం అనుకోవడం చాలా మందిలోని మరో తప్పుడు భావన. ముందు రోజుకు ఒక మాత్ర వేసుకోవడంతో మొదలై, ఆ తర్వాత రోజుకు రెండు మాత్రలు, అక్కడికీ చక్కెర నియంత్రణలోకి రాకపోతే, పరిస్థితి ఇన్సులిన్ ఇంజెక్షన్ల దాకా వెళుతుంది. నిజానికి ఇన్సులిన్ నియంత్రణ శక్తి కూడా పరిమితమే. అందువల్ల మధుమేహులు ఎవరైనా చేయాల్సిన అతి ముఖ్యమైన పని. రోజూ తినే అన్నం, చపాతీలను గణనీయంగా తగ్గించడమే! వాటికి బదులుగా ఉడికించిన కూరగాయలు తీసుకోవడం ఉత్తమం. వీటిల్లో విటమిన్లు, లవణాలు, ఇతర పోషకాలు ఎక్కువ. కార్బోహైడ్రేట్లు చాలా చాలా తక్కువ. అందువల్ల ఈ తరహా ఆహారాన్ని ముందు ఒక పూటతో మొదలెట్టి, ఆ తర్వాత రెండు పూటలకూ అలవాటు చేసుకోవాలి. సొరకాయ, బీరకాయ, పొట్లకాయ వంటి కాయగూరల ముక్కల మీద కాసింత ధనియాల పొడికానీ, జీలకర్ర పొడికానీ వేసి వేయించుకుంటే తినడానికి ఎంతో రుచిగానూ ఉంటుంది. రక్తంలోని చక్కెర నిల్వలు చాలా వేగంగా అదుపులోకి వస్తాయి. అప్పుడింక చాలా మందికి మాత్రల అవసరమే ఉండదు!

అలర్జీల నుంచి...

మన శరీరంలోని రక్షణ వ్యవస్థ (ఇమ్యూనిటీ) అతిగా స్పందించే పరిణామమే అలర్జీ. మన శరీరంలోకి ప్రవేశించే వైరస్, బ్యాక్టీరియా, ఇంకా ఇతర సూక్ష్మ క్రిముల నుంచి, వాతావరణ కాలుష్యాల నుంచి అనుక్షణం మనల్ని కాపాడేదే ఈ రక్షణ వ్యవస్థ. కాకపోతే ఈ వ్యవస్థ కొందరిలో అవసరానికి మించి, అతిగా స్పందిస్తుంది. ముక్కులోకి ఏదైనా ధూళికణం వెళితే మామూలుగా అయితే ఒకటి రెండు తుమ్ములు వస్తాయి. మరికొందరికైతే, ఊపిరి సలపలేనంతగా 50, 60 తుమ్ములదాకా వస్తాయి. శరీరంలోకి సూక్ష్మక్రిములు ఏవైనా ప్రవేశిస్తే, లేదా వ్యర్థాలు చేరితే ఒళ్లంతా దురద, మంటలు వస్తాయి. విపరీతంగా జ్వరం వస్తుంది. ఇదంతా శరీరంలోని ఆ వ్యతిరేక శక్తులను ఎదుర్కోవడానికే! కాకపోతే ఈ ప్రతిక్రియ అంతా పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వేసినట్లుగా ఉంటుంది. మౌలికంగా ఈ అతి స్పందన అనేది రక్షణ వ్యవస్థ బలహీనపడినప్పుడే జరుగుతుంది. శత్రువును ఎదుర్కొనే శక్తి మనలో లేనప్పుడు అతడు ఎదురైన క్షణాన మనం విపరీతంగా వణికిపోతాం. ఇదీ అలాంటిదే. ఈ స్థితిలో మనం చేయాల్సింది మన రక్షణ శక్తిని పెంచుకోవడమే! అలా కాకుండా శత్రువు ఎదురైనప్పుడు కనిపించిన లక్షణాలను తగ్గించుకోవడానికి మందులు వాడితే ప్రయోజనం ఏముంటుంది? ఇప్పుడు జరుగుతున్నదే ఇది.



అయితే మనలో ఈ రక్షణ శక్తి బలహీనపడటానికి గల కారణాలేమిటీ అంటే, సరియైన పోషకాహారం అందకపోవడం ఒక కారణమైతే, శరీరంలో వ్యర్థపదార్థాలు పేరుకుపోవడం మరో కారణం. అందువల్ల ఆ వ్యర్థపదార్థాలను తొలగించుకునేందుకు వమనం, విరేచనం వంటి చర్యలు చేపడుతూ, మంచి వ్యాయామం, ఆహారం ద్వారా మనలోని రక్షణ వ్యవస్థను పునరుజ్జీవింపచేయాలి. అలర్జీ సమస్యను అధిగమించడానికి ఇంతకు మించిన మార్గం లేదు.



మద్యపాన వ్యసనం నుంచి...

మద్యపానం ఒక వ్యసనంగా మారిన తర్వాత ఇంక దాన్నుంచి బయటకు రావడం అసాధ్యం అనుకుంటారు చాలా మంది. కానీ వాము దాన్ని సుసాధ్యం చేస్తుంది. రోజుకు రెండు మూడు సార్లు 10 గ్రాముల మోతాదులో వామును నోట్లో ఉంచుకుని నములుతూ ఉంటే ఆ కోరికను అధిగమించడం చాలా సులువవుతుంది.

- ఒకవేళ ఈ వ్యసనం దీర్ఘకాలికంగా ఉంటే, అరకిలో వామును లీటరు నీటిలో వేసి ఆ ద్రావణం అరలీటరు అయ్యేదాకా మరిగించాలి. ఆ ద్రావణాన్ని వడకట్టి ఒక సీసాలో పోసి, ఫ్రిజ్‌లో భద్రపరుచుకోవాలి. ఆ తర్వాత ప్రతి భోజనానికి ముందు ఒక కప్పు మోతాదులో ఈ ద్రావణాన్ని సేవిస్తే మద్యపాన వ్యసనం నుంచి బయటపడతారు.
- వాములో అజీర్ణాన్ని పెంచి జఠరాగ్నిని వృద్ధి చేసే శక్తి అపారంగా ఉంది. మద్యపానం వల్ల ఆకలి తగ్గిపోయి ఉంటే అది కూడా ఈ ద్రావణంతో తొలగిపోతుంది.
- వాము చూర్ణం పరిమాణంలో సగం సైంధవ లవణం కలిపి, పావు తులం మోతాదులో వేడినీటితో తీసుకుంటే కడుపు ఉబ్బరం, నొప్పి తగ్గుతాయి.
- ఒకటి రెండు చిటికెల మెత్తని వాము చూర్ణాన్ని నస్యంగా పీలిస్తే, జలుబు, దగ్గు, తలనొప్పి, ముక్కుదిబ్బడ తగ్గుతాయి.

గుండె జబ్బుల నుంచి...



గుండె రక్తనాళాల్లో కొవ్వు లేదా కొలెస్ట్రాల్ అడ్డుపడితే అది గుండెపోటుకు దారితీస్తుంది. అయితే ఆ అడ్డంకిని తొలగించడానికి సర్జరీ తప్ప మార్గం లేదనుకుంటాం. కానీ, అసలు ఆ పరిస్థితే రాకుండా నిరోధించే ఒక సహజమార్గం మన కళ్ల ముందు ఉంది. ప్రతి రోజూ పరగడుపున ఒక గ్లాసు దానిమ్మరసం గానీ, ఉసిరికాయ రసంగానీ తాగితే రక్తనాళాల్లోని కొవ్వు, కొలెస్ట్రాల్ కరిగిపోతాయి. రక్తనాళాల్లో కొవ్వు అడ్డుపడటంతోనే కాదు ఆ కొవ్వు కణాల్లో రక్తస్రావం కావడం కూడా గుండెపోటు రావడానికి మరో కారణం. అలా రక్తస్రావం కావడానికి ఫ్రీర్యాడికల్స్ కారణం. ఆ ఫ్రీర్యాడికల్స్‌ను తొలగించే శక్తి కూడా దానిమ్మరసంలోనూ, ఉసిరికాయ రసంలోనూ సమృద్ధిగా ఉంది. ఈ రెండింటిలో ఏదో ఒక రసం గ్లాసు మోతాదులో తీసుకుంటే, రక్తనాళాల్లోని ఆటంకాలన్నీ తొలగిపోతాయి. గుండెనొప్పి కూడా క్రమంగా తగ్గుతుంది. దీనికి తోడు....

- ప్రతి రోజూ ఉదయం లేవగానే 5 నుంచి 10 నిమిషాల వ్యవధిలో లీటరు నీళ్లు తాగితే రక్తం పలచబడి, రక్తప్రసరణలోని అంతరాయాలన్నీ తొలగిపోతాయి.
- సహజంగా గుండె, శ్వాసకోశాలు ఈ రెండింటినీ సమష్టిగా నడిపించే ఒక వ్యవస్థ శరీరంలో ఉంటుంది. ప్రతి రోజూ ఉదయం అరగంట, సాయంత్రం అరగంట యోగా, ప్రాణాయామం చేస్తే, శ్వాసకోశాలు శుద్ధి కావడంతో పాటు, గుండె పని తీరు చక్కబడుతుంది.

డైలీ సుడోకు - 154

		2	8			6		
		5		3				
	6	4					2	
9				4	8			1
			3		6			
6			5	2				4
	5					1	9	
				6		3		
		8			5	4		

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

నిన్నటి సుడోకు- 153 సమాధానం

[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

మోకాళ్ల నొప్పుల నుంచి..

కండరాలకూ, ఎముకలకూ అవినాభావ సంబంధం ఉంది. కండరాలు బలంగా ఉంటేనే ఎముకలు బలంగా ఉంటాయి. ఎముకలు బలంగా ఉంటేనే కండరాలు బలంగా ఉంటాయి. సహజంగా మన శరీర భారాన్ని మోసే బాధ్యతను ఎముకలూ, కండరాలు సమంగా నిర్వహిస్తాయి. అయితే ఓ 40 ఏళ్లు వచ్చేనాటికి చాలామంది కండరాలు బలహీనపడతాయి. ఇది క్రమంగా ఎముకలు దెబ్బ తినడానికీ, కీళ్లు అరగడానికీ దారితీస్తుంది. ఈ సమస్యకు ఎముకలకు అవసరమైన క్యాల్షియం అందకపోవడమూ ఒక కారణమే అయినా, కండరాలు తమ బాధ్యత నుంచి వైదొలగడం ప్రధాన కారణం. వాస్తవానికి 40 ఏళ్లకే కండరాలు బలహీనపడే పరిస్థితి ఉండకూడదు. కానీ, కండరాల్ని బలిష్ఠంచేసే వ్యాయామాల విషయంలో గానీ, పోషకాహారం విషయంలో గానీ జరుగుతున్న నిర్లక్ష్యం ఇందుకు మూలం. ఈ సమస్యల్ని అధిగమించడానికి ప్రొటీన్, క్యాల్షియం లభించే ఆహారం తీసుకోవడంతో పాటు, క్రమం తప్పకుండా రోజూ వ్యాయామం చేయడం కూడా తప్పనిసరి. వ్యాయామంలో కూడా మోకాళ్ల మీద ఎక్కువ భారం పడనివి చేయడమే మేలు. వాటిల్లో సైక్లింగ్, స్విమ్మింగ్ ఎక్కువ ప్రయోజనకరం. మైదాన భూముల్లోకి వెళ్లి ఇవన్నీ చేయడం సాధ్యం కాని వారు ఇంట్లోనే ఎయిర్ సైక్లింగ్ చేయవచ్చు. నేల మీద వెల్లకిలా పడుకుని, చేతులు నేల మీదే ఉంచి, రెండు కాళ్లూ పైకి లేపి మోకాళ్ల మధ్య మడవాలి. ఆ తర్వాత ఎడమ కాలు ఒకసారి కుడికాలు ఒకసారి సైకిలు తొక్కినట్లు గాలిలో తొక్కడమే ఈ ఎయిర్ సైక్లింగ్, వారానికి 10 రౌండ్ల చొప్పున పెంచుకుంటూ రోజుకు 50 నుంచి 100 రౌండ్ల దాకా చేస్తే కాలి కండరాలు దృఢపడతాయి. మోకాళ్లనొప్పులు మటుమాయమవుతాయి.





అగ్ర నిర్మాతలతో మహేశ్ 25వ సినిమా

మహేశ్ స్పీడ్ పెంచారు. తను నటిస్తున్న రెండు చిత్రాలు ఇంకా నిర్మాణదశలో ఉండగానే మూడో సినిమాకి శ్రీకారం చుట్టేశారు. ఇది ఆయనకు 25వ చిత్రం కావడం గమనార్హం. దీనికి సంబంధించిన పూజా కార్యక్రమాలు సోమవారం ఉదయం అన్నపూర్ణ స్టూడియోలో ప్రారంభమయ్యాయి. మహేశ్‌తో ఇంతకుముందు 'రాజకుమారుడు', 'సైనికుడు' చిత్రాలను నిర్మించిన అశ్వనీదత్, 'సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు' చిత్రాన్ని నిర్మించిన దిల్ రాజు ఈ సినిమాని సంయుక్తంగా నిర్మిస్తుండటం విశేషం. ఇలా ఇద్దరు అగ్రనిర్మాతలు కలసి నిర్మిస్తున్న ఈ భారీ చిత్రానికి వంశీ పైడిపల్లి దర్శకుడు. 'ఊపిరి' సినిమా తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న సినిమా ఇదే. సాధారణంగా తన చిత్రాల ప్రారంభోత్సవానికి మహేశ్ హాజరు కారు. అది ఆయనకు సెంటిమెంట్. అలాగే ఈ చిత్ర ప్రారంభోత్సవానికీ ఆయన రాలేదు. మహేశ్ శ్రీమతి నమ్రత, పిల్లలు గౌతమ్, సితార హాజరయ్యారు. నిర్మాతలు శిరీష్, లక్ష్మణ్, అశ్వనీదత్ కుమార్తె స్వప్నదత్, దిల్ రాజు కుమార్తె హన్షితారెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.




అన్నం పెట్టినా.. అదీ దేశభక్తే!

- అర్జున్

కష్టాల్లో ఉన్నవారిని ఆదుకున్నా, పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచినా, ఒకరికి అన్నం పెట్టినా.. దేశభక్తి కిందికే వస్తుందని అంటున్నారు 'యాక్షన్ కింగ్' అర్జున్. సోమవారం ఆయన హైదరాబాద్‌లో పత్రికలవారితో మాట్లాడుతూ దేశభక్తికి తనదైన నిర్వచనం ఇచ్చారు. "మొదట మన గదిని శుభ్రంగా ఉంచాలనుకుంటాం. తర్వాత ఇల్లంతా బాగుండాలనుకుంటాం. ఆ తర్వాత మన ఇంటి ముందు శుభ్రంగా ఉండాలనీ, ఎవరూ చెత్తవేయకూడదనీ భావిస్తాం. మన ఇల్లు ఎలాగో దేశం కూడా అలాగే. దేశమంతా శుభ్రంగా, మంచిగా ఉండాలని కోరుకోవాలి. దేశభక్తి అంటే సరిహద్దుల్లో ఏకే 47 గన్స్ పట్టుకొని కాపలా కాస్తూ దేశాన్ని కాపాడుకోవడం, శత్రువులు రాకుండా చూడటమే కాదు.. దేశంలోని పేదలకు చిన్న సాయం చేసినా చాలు.. అది దేశభక్తే. మన దేశంలో చాలా మంది పేదవాళ్లున్నారు. ఒక రోజు ఒకరికి అన్నం పెడితే సేవ చేస్తున్నామన్న మాటే. అది దేశభక్తే. మనం వెళ్తుంటే రోడ్డుపై పనికిరాని వస్తువులు, చెత్త కనిపిస్తుంటాయి. వాటిని తీసి చెత్తకుండీలో వేసినా చాలు. ఏ రూపంలోనైనా ఒక మంచి పని చేస్తే, కష్టాల్లో ఉన్నవాళ్లకు చేయగలిగినంత సాయం చేస్తే అది దేశభక్తే. నేను నాకు సాధ్యమైన రీతిలో అలాంటి పనులు చేస్తూనే ఉంటాను. అయితే వాటికి పబ్లిసిటీ ఇచ్చుకోవడం ఇష్టం ఉండదు" అని చెప్పుకొచ్చారు అర్జున్.










DR. D.RAMANAIDU PRESENTS
BLUE PLANET
Entertainments
ఇంతటి ఘన విజయం అందించిన
మన తెలుగు మరియు దేశ ప్రజలకు
71వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
- మీ రాధ జోగేంద్ర
నేనే రాజు నేనే మంత్రి
TEJA
SURESH BABU KIRAN REDDY BHARATH CHOWDARY
ANUP RUBENS VENKAT.C.DILIP KOTAGIRI VENKATESWARA RAO PARCHURI BROTHERS
LAXMI BHUPALA NARAYAN REDDY SURENDRA KRISHNA SHANKAR RAVI VERMA
PANTHER NAGARAJ VIVEK KUCHIBOTLA ABHIRAM DAGGUBATI
A SURESH PRODUCTIONS (P) LTD AND BLUE PLANET ENTERTAINMENTS LLP PRODUCTION
U/A

▲ 235.44	▲ 83.35	▼ 190	▼ 300	▲ రూపాయి	▼ ముడి చమురు
సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం (ముంబై)	వెండి	Vs డాలర్	
31449.03	9794.15	29,020	38,810	64.12	52.01
		10 గ్రాములు (99.9 స్వచ్ఛత)	కిలో (రూపాయల్లో)		బ్యారెల్ ధర (డాలర్లలో..)



ఎగుమతుల్లో మందగమనం

8 నెలల కనిష్ఠ స్థాయి నమోదు

న్యూఢిల్లీ: భారత ఎగుమతుల రంగం వృద్ధి రేటు జూలై నెలలో 8 నెలల కనిష్ఠ స్థాయికి దిగజారి 3.94 శాతం వృద్ధికే పరిమితమైంది. దీంతో వాణిజ్య లోటు 1,144 కోట్ల డాలర్లకు పెరిగింది. 2016 నవంబర్‌లో నమోదైన 2.29 శాతం వృద్ధి తర్వాత ఇంత కనిష్ఠ వృద్ధి నమోదు కావడం ఇదే ప్రథమం. పెట్రోలియం, రసాయనాలు, సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు పెరిగినప్పటికీ ఈ రంగంలో వృద్ధికి కీలకమైన ఫార్మా, ఆభరణాలు, వజ్రాలు, రెడీమేడ్ దుస్తుల ఎగుమతులు భారీగా క్షీణించడం ఇందుకు కారణం. మొత్తం మీద జూలైలో 2254 కోట్ల డాలర్ల (రూ.1,44,256 కోట్లు) ఎగుమతులు జరిగాయి. ఇదే సమయంలో దిగుమతుల్లో 15.42 శాతం వృద్ధి నమోదై 2945 కోట్ల డాలర్లకు (రూ.1,88,48 కోట్లు) చేరింది. ప్రధానంగా క్రూడాయిల్ దిగుమతులు 15 శాతం, బంగారం దిగుమతులు 95 శాతం పెరగడం ఇందుకు కారణమైంది. దీంతో వాణిజ్య లోటు 1,144 కోట్ల డాలర్లకు (రూ.73,216 కోట్లు) చేరిందని వాణిజ్య శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. కాగా ఏప్రిల్-జూలై నెలల మధ్య కాలంలో ఎగుమతులు 8.91 శాతం పెరిగి 9,475 కోట్ల డాలర్లకు (రూ. 6.06 లక్షల కోట్లు), దిగుమతులు 28.30 శాతం పెరిగి 14,625 కోట్ల డాలర్లకు (రూ. 9.36 లక్షల కోట్లు) చేరాయి.

నాలుగు నెలల కాలంలో వాణిజ్య లోటు 5,150 కోట్ల డాలర్లుగా (రూ.3.30 లక్షల కోట్లు) నమోదైంది.

పోటెత్తిన బంగారం దిగుమతులు

జూలై నెలలో బంగారం దిగుమతులు పోటెత్తి వాణిజ్య లోటు పెరగడానికి కారణమయ్యాయి. గత ఏడాది జూలై నెలతో పోల్చితే బంగారం దిగుమతులు 95 శాతం పెరిగి 210 కోట్ల డాలర్లకు (రూ.16,960 కోట్లు) చేరాయి. గత ఏడాది జూలైలో బంగారం దిగుమతుల పరిమాణం 107 కోట్ల డాలర్లు (రూ.6,848 కోట్లు).

51 శాతం తగ్గిన అపోలో హాస్పిటల్స్ లాభం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అపోలో హాస్పిటల్స్... జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలను ప్రకటించింది. వ్యయాలు గణనీయంగా పెరిగిపోవటంతో ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అపోలో హాస్పిటల్స్ స్టాండ్‌ఎలోన్ నికర లాభం 51.21 శాతం తగ్గి 35.21 కోట్ల రూపాయలుగా నమోదైంది. గత ఏడాది ఇదే కాలంలో సంస్థ నికర లాభం 72.17 కోట్ల రూపాయలుగా ఉంది. కాగా త్రైమాసిక సమీక్షా కాలంలో మొత్తం రాబడులు 15 శాతం వృద్ధి చెంది 1,456.43 కోట్ల రూపాయల నుంచి 1,684.46 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. తరుగుదల గరిష్ఠ స్థాయికి చేరుకోవటం, కొత్త పడకల కోసం తీసుకున్న రుణాలపై వడ్డీ వ్యయాలు పెరిగిపోవటంతో త్రైమాసిక కాలంలో ఆశించిన స్థాయిలో పనితీరును కనబరచ లేకపోయినట్లు అపోలో పేర్కొంది. అయితే రానున్న సంవత్సరాల్లో మెరుగైన పనితీరును కనబరిచే అవకాశం ఉందని తెలిపింది. ఈ కాలంలో హెల్త్‌కేర్ సర్వీసుల రాబడులు 10 శాతం, స్టాండ్ ఎలోన్ ఫార్మసీ రాబడులు 21 శాతం వృద్ధి చెందినట్లు తెలిపింది. త్రైమాసిక కాలంలో మొత్తం హాస్పిటల్ ఆక్యుపెన్సీ 62 శాతంగా ఉందని పేర్కొంది. డీమానిటైజేషన్ కారణంగా గత ఆర్థిక సంవత్సరం చివరి రెండు త్రైమాసికాల్లో స్తబ్దుగా ఉన్న వ్యాపారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఊపందుకుందని తెలిపింది. గడచిన మూడేళ్ల కాలంలో కొత్తగా 2,400 పడకలను చేర్చుకోవటం ద్వారా దేశీయ హెల్త్‌కేర్ రంగంలో అగ్రస్థానాన్ని కొనసాగిస్తున్నట్లు అపోలో హాస్పిటల్స్ చైర్మన్ ప్రతాప్ సి రెడ్డి చెప్పారు. అంతేకాకుండా అంకాలజీ, న్యూరోసైన్సెస్, ఆర్థోపెడిక్స్, ట్రాన్స్‌ప్లాంట్స్ వంటి స్పెషాలిటీ విభాగాల్లో వైద్య సేవలను మరింతగా పెంచనున్నట్లు ఆయన తెలిపారు. రానున్న ఏడాది, రెండేళ్ల వ్యవధిలో రోగులకు అత్యుత్తమమైన వైద్య సేవలను అందించటంపై అపోలో ప్రధానంగా దృష్టి కేంద్రీకరించనుందన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో అత్యుత్తమ వైద్య సేవలందించేందుకు గాను త్రైమాసిక కాలంలో గువహతిలో హాస్పిటల్‌ను ప్రారంభించినట్లు అపోలో తెలిపింది. కాగా సంవత్సరాంతం నాటికి నవీ ముంబైలో సమగ్రమైన అంకాలజీ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొంది. దీంతోపాటు అపోలో కేన్సర్ ఇనిస్టిట్యూట్స్‌ను మరిన్ని నగరాలకు విస్తరించనున్నట్లు తెలిపింది. కాగా అపోలో హాస్పిటల్స్ బోర్డులో ఇండిపెండెంట్ డైరెక్టర్లుగా ఉన్న హబీబుల్లా బాద్‌షా, రాజ్‌కుమార్ మీనన్, రఫీఖ్ అహ్మద్ రాజీనామా చేసినట్లు తెలిపింది. వీరి స్థానంలో బివిఆర్ మోహన్ రెడ్డిని ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా నియమించినట్లు అపోలో హాస్పిటల్స్ పేర్కొంది. ఈయన నియామకం సోమవారం నుంచి అమల్లోకి వచ్చిందని తెలిపింది. సోమవారం బిఎస్ఇలో అపోలో హాస్పిటల్స్ షేరు 1.96 శాతం నష్టంతో 1,192.40 రూపాయల వద్ద క్లోజైంది.

Q1 ఫలితాలు

కోల్ ఇండియా లాభాలకు ఖర్చుల దెబ్బ

క్యు1లో 23 శాతం తగ్గిన నికర లాభం

ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ప్రభుత్వ రంగంలోని కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) నికర లాభాలకు గండి పడింది. ఈ కాలానికి అనుబంధ కంపెనీలతో కలిసి సిఐఎల్ రూ.21,774.4 కోట్ల ఆదాయంపై రూ.2,351.2 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఆదాయం 4.5 శాతం పెరిగింది. అయితే ఖర్చులు పెరిగిపోవడంతో కంపెనీ నికర లాభం 23 శాతం తగ్గింది. ఇదే కాలంలో సిఐఎల్ బొగ్గు ఉత్పత్తి 12.56 కోట్ల టన్నుల నుంచి 11.88 కోట్ల టన్నులకు తగ్గింది. అనుబంధ కంపెనీలను మినహాయిస్తే జూన్, 2017తో ముగిసిన త్రైమాసికంలో సిఐఎల్ నికర లాభం రూ.3.6 కోట్ల నుంచి రూ.32.18 కోట్లకు చేరింది. అయితే ఇదే కాలంలో ఆదాయం స్వల్పంగా తగ్గి రూ.189 కోట్ల నుంచి రూ.187.8 కోట్లకు పడిపోయింది.

ఐడిబిఐ నష్టం రూ. 853 కోట్లు

ముంబై: మొండి పద్దుల కోసం పెద్ద ఎత్తున కేటాయింపులు చేయటంతో జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో ఐడిబిఐ బ్యాంక్ 853 కోట్ల రూపాయల నికర నష్టాలను మూటగట్టుకుంది. గత ఏడాది ఇదే కాలంలో బ్యాంకు నికర లాభం 241.10 కోట్ల రూపాయలుగా ఉంది. బ్యాంకు నష్టాలను ప్రకటించటం వరుసగా ఇది మూడో త్రైమాసికం కావటం గమనార్హం. కాగా సమీక్షా కాలంలో బ్యాంకు మొత్తం రాబడులు 8,219.43 కోట్ల రూపాయల నుంచి 6,730.88 కోట్ల రూపాయలకు పడిపోయాయి. ఈ కాలంలో బ్యాంకు స్థూల మొండి పద్దులు 27,275.15 కోట్ల రూపాయల నుంచి ఏకంగా 50,173.20 కోట్ల రూపాయలకు దూసుకుపోయాయి. నికర ఎన్‌పిఎల కూడా 7.47 శాతం నుంచి 15.8 శాతానికి పెరిగాయి.

గాయత్రి ప్రాజెక్ట్స్ లాభం రూ. 45 కోట్లు

జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో గాయత్రి ప్రాజెక్ట్స్ ప్రోత్సాహకర ఫలితాలను ప్రకటించింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కంపెనీ 45 కోట్ల రూపాయల నికర లాభం నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంలో కంపెనీ నికర లాభం 16.14 కోట్ల రూపాయలుగా ఉంది. త్రైమాసిక సమీక్షా కాలంలో కంపెనీ మొత్తం రాబడులు 439.86 కోట్ల రూపాయల నుంచి 659.78 కోట్ల రూపాయలకు పెరిగాయి. సోమవారం బిఎస్ఇలో కంపెనీ షేరు 3.51 శాతం లాభంతో 160.60 రూపాయల వద్ద స్థిరపడింది.

గ్రాన్యూల్స్ లాభం రూ.37 కోట్లు

జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో గ్రాన్యూల్స్ ఇండియా 36.80 కోట్ల రూపాయల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది (38.96 కోట్ల రూపాయలు)తో పోల్చితే నికర లాభం 5.54 శాతం తగ్గింది. సమీక్షా కాలంలో కంపెనీ మొత్తం రాబడులు 352.83 కోట్ల రూపాయల నుంచి 386.33 కోట్ల రూపాయలకు పెరిగింది. త్రైమాసిక కాలంలో అనుబంధ సంస్థ గ్రాన్యూల్స్ ఓమ్నికెమ్ ప్రైవేట్ లిమిటెడ్ రాబడులను చేర్చలేదని కంపెనీ తెలిపింది. కాగా 1 రూపాయి ముఖ విలువ ప్రతి షేరుకు 0.25 రూపాయల మధ్యంతర డివిడెండ్‌కు బోర్డు ఆమోదం తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికాన్ని సానుకూలంగా ప్రారంభించినట్లు గ్రాన్యూల్స్ ఇండియా చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణప్రసాద్ చిగురుపాటి తెలిపారు. కీలక వ్యాపారాన్ని మరింత పటిష్ఠం చేయటంపై ప్రధానంగా దృష్టి సారించినట్లు చెప్పారు. సోమవారం బిఎస్ఇలో కంపెనీ షేరు 6.49 శాతం లాభంతో 116.45 రూపాయల వద్ద స్థిరపడింది.

పెన్నార్ లాభంలో 38 శాతం వృద్ధి

పెన్నార్ ఇండస్ట్రీస్ జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో 460 కోట్ల రూపాయల మొత్తం రాబడులపై 10.7 కోట్ల రూపాయల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలం (7.8 కోట్ల రూపాయలు)తో పోల్చితే నికర లాభం 37.8 శాతం వృద్ధి చెందగా మొత్తం రాబడులు (333.40 కోట్ల రూపాయలు) 35.9 శాతం వృద్ధి చెందాయి. కాగా అనుబంధ సంస్థ పెన్నార్ రెన్యువబుల్‌లో వాటాలను గ్రీన్‌కో సోలార్ ఎనర్జీకి విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు పెన్నార్ తెలిపింది. ఈ వాటాల విక్రయం పూర్తయితే కన్సాలిడేటెడ్ బ్యాలెన్స్ షీట్‌లో రుణ భారం 101 కోట్ల రూపాయలు తగ్గుతుందని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. అంతేకాకుండా ఉత్పత్తుల పోర్టుఫోలియోను విస్తరించటంతో పాటు కొత్త మార్కెట్లకు విస్తరించేందుకు ఈ డీల్ ఉపయోగపడుతుందని పెన్నార్ తెలిపింది. మెట్రో రైల్ ప్రాజెక్టులు కంపెనీ వృద్ధికి చోదక శక్తులుగా ఉండటమే కాకుండా పటిష్ఠంగా ఉన్న ఆర్డర్ బుక్‌తో రాబడుల్లో 50 శాతం వృద్ధిని అంచనా వేస్తున్నట్లు పెన్నార్ ఇండస్ట్రీస్ వెల్లడించింది. మరోవైపు హైదరాబాద్ సమీపంలోని పటాన్‌చెరు వద్ద ఉన్న మూడు మిల్లుల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచినట్లు తెలిపింది. ఆటోమొబైల్, ఇండస్ట్రియల్ కాంపోనెంట్స్, ఉక్కు ఉత్పత్తుల రంగం నుంచి పెద్ద ఎత్తున వ్యాపారాన్ని చేజిక్కించుకోవచ్చని అంచనా వేస్తున్నట్లు పెన్నార్ తెలిపింది. సోమవారం బిఎస్ఇలో పెన్నార్ షేరు 8.45 శాతం లాభపడి 53.25 రూపాయల వద్ద స్థిరపడింది.

9 శాతం తగ్గిన సువెన్ లాభం

జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో సువెన్ ఫార్మాసుటికల్స్ నిరుత్సాహకర ఫలితాలను ప్రకటించింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 8.98 శాతం తగ్గి 29.54 కోట్ల రూపాయలుగా నమోదైంది. గత ఏడాది ఇదే కాలంలో నికర లాభం 32.46 కోట్ల రూపాయలుగా ఉంది. కాగా త్రైమాసిక సమీక్షా కాలంలో కంపెనీ మొత్తం రాబడులు మాత్రం 6.48 శాతం వృద్ధితో 133.22 కోట్ల రూపాయల నుంచి 144.10 కోట్ల రూపాయలకు పెరిగాయి. కాగా గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంతో పోల్చితే మాత్రం కంపెనీ రాబడులు 20.77 శాతం, నికర లాభం 26.70 శాతం తగ్గాయి. సోమవారం బిఎస్ఇలో సువెన్ షేరు 2.73 శాతం లాభపడి 160.20 రూపాయల వద్ద క్లోజైంది.

వివిఎన్ఆర్ ఇన్‌ఫ్రాను మూసేయాలని ఎన్‌సిఎల్‌టి ఆదేశం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఆంధ్రప్రదేశ్ ఎంఎల్‌సి వాకాటి నారాయణ రెడ్డికి చెందిన వివిఎన్ఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీని మూసేయాలని హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) బెంచ్ ఆదేశించింది. కంపెనీ పునరుద్ధరణపై ప్రమోటర్లు, అప్పులిచ్చిన బ్యాంకర్లు ఒక అంగీకారానికి రాలేక పోవడంతో ఎన్‌సిఎల్‌టి ఈ ఆదేశాలు జారీ చేసింది. వివిఎన్ఆర్ ఇన్‌ఫ్రా రైల్వే ఇఆర్‌పి కాంట్రాక్టుల రంగంలో ఉంది. ఎస్‌బిఐ, ఐఎఫ్‌సితో పాటు మరిన్ని బ్యాంకులకు కంపెనీ దాదాపు రూ.1,102 కోట్ల అప్పులు చెల్లించాల్సి ఉంది. మరోవైపు నికర ఆస్తులన్నీ తుడిచి పెట్టుకు పోయి కంపెనీ నష్టాలు రూ.125 కోట్లకు చేరాయి. దీంతో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు అప్పులను రూ.850 కోట్లకు తగ్గించి అందులో సగభాగాన్ని ఈక్విటీగా మార్చి మిగతా మొత్తాన్ని 15 సంవత్సరాల్లో చెల్లించే వెసులుబాటు కల్పించాలని కంపెనీ కోరింది. బ్యాంకులు ఇందుకు తిరస్కరించడంతో కంపెనీ ఈ సంవత్సరం ఫిబ్రవరిలోనే దివాలా చట్టం కింద ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించింది. కేసును విచారించిన ఎన్‌సిఎల్‌టి హైదరాబాద్ బెంచ్ కంపెనీ పునరుద్ధరణకు ఎలాంటి అవకాశం లేకపోవడంతో కంపెనీని మూసేయాలని ఆదేశించింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో కొత్త దివాలా చట్టం కింద మూతపడే తొలి కంపెనీగా వివిఎన్ఆర్ ఇన్‌ఫ్రా రికార్డుల్లోకి ఎక్కనుంది.

ఇఓయుల బంగారం ఎగుమతుల ఆంక్షలు సడలింపు

న్యూఢిల్లీ: దేశంలోని ఎగుమతి ఆధారిత యూనిట్ల (ఇఓయు) నుంచి 8 నుంచి 22 కారెట్ల బంగారం ఆభరణాలు ఎగుమతి చేసేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఇఓయులు, ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ టెక్నాలజీ పార్కులు, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కుల నుంచి ఎగుమతులపై కొన్ని ఆంక్షలుండేవి. 2015-20 విదేశీ వాణిజ్య విధానానికి ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలో ఇఓయుల నుంచి 8 కారెట్ల నుంచి గరిష్ఠంగా 22 కారెట్ల వరకు నాణ్యత గల బంగారు ఆభరణాల ఎగుమతులను అనుమతించనున్నట్లు ప్రకటించింది. దేశీయ సుంకాలు అమలులో ఉండే ప్రాంతాల్లో తయారయ్యే ఆభరణాలకు కూడా ఇది వర్తిస్తుందని పేర్కొంది.

ఎస్‌బిఐలో 6 వేల మందికి ఉద్వాసన

ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) 6,622 మంది ఉద్యోగులను తగ్గించుకుంది. ఉద్యోగుల పదవీ విరమణ, స్వచ్ఛంద పదవీ విరమణ పథకం ద్వారా ఉద్యోగుల సంఖ్య ఈ మేరకు తగ్గింది. దీంతో బ్యాంకు మొత్తం ఉద్యోగుల సంఖ్య 2.73 లక్షలకు చేరుకుంది.



నైపుణ్య శిక్షణలో 2017 సంవత్సరానికి గాను అత్యుత్తమ హయ్యర్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్ అవార్డును ఫ్రాంక్‌ఫిన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎయిర్ హోస్టెస్ ట్రైనింగ్ గెలుచుకుంది. ఇటీవల ఢిల్లీలో జరిగిన అసోచామ్ ఇండియా సమ్మిట్ కార్యక్రమంలో కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ మంత్రి రాజీవ్ ప్రతాప్ రూడీ చేతుల మీదుగా ఫ్రాంక్‌ఫిన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎయిర్‌హోస్టెస్ మేనేజింగ్ డైరెక్టర్ విలియం డానియల్ ఈ అవార్డును అందుకున్నారు.

బిఎస్ఎన్ఎల్ స్వాతంత్ర్య దినోత్సవ ఆఫర్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. రూ.20, రూ.40, రూ.60, రూ.80 టాప్‌అప్‌లపై ఫుల్ టాక్‌టైమ్‌ను, రూ.120 టాప్ అప్‌పై రూ.130 టాక్‌టైమ్, రూ.160 పై రూ.180 టాక్ టైమ్, రూ.220 పై రూ.250 టాక్‌టైమ్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. అలాగే రూ.78, 98, 155, 198, 241, 292, 561, 821, 1949, 1498, 2798, 3998, 4498 డేటా ఎస్‌టివిలపై డబుల్ డేటాను ఆఫర్ చేస్తున్నట్లు పేర్కొంది. ఈ నెల 15 నుంచి 20 వ తేదీ వరకు ఈ ఆఫర్లు అందుబాటులో ఉంటాయని బిఎస్ఎన్ఎల్ వెల్లడించింది.

రెండేళ్లలో ఎపి, తెలంగాణలో 10 ఆస్పత్రులు

రూ.100 కోట్లతో హైదరాబాద్‌లో హాస్పిటల్ : విన్ హెల్త్‌కేర్



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): విన్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 10 హాస్పిటల్స్‌ను ఏర్పాటు చేసేందుకు రెడీ అవుతోంది. హైదరాబాద్‌లో 250 పడకల హాస్పిటల్‌ను త్వరలో ప్రారంభించనుండగా, కార్యకలాపాల విస్తరణలో భాగంగా వచ్చే రెండేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో పది హాస్పిటల్స్‌ను నెలకొల్పాలని నిర్ణయించినట్లు విన్ హెల్త్‌కేర్ వినాయక్ పాంపాటి తెలిపారు. విన్ గ్రూప్ ఇప్పటికే నేపాల్‌లో 1600 పడకల సామర్థ్యం గల హాస్పిటల్స్‌ను నిర్వహిస్తోందని, విస్తరణలో భాగంగా 100 కోట్ల రూపాయల పెట్టుబడితో 250 పడకల హాస్పిటల్‌ను హైదరాబాద్‌లోని బేగంపేటలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అలాగే మరో ఆరు నెలల్లో 200 పడకల హాస్పిటల్‌ను లక్డికాపూల్‌లో నెలకొల్పనున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా హాస్పిటల్ పడకల సామర్థ్యాన్ని 2500కు చేర్చాలన్న లక్ష్యంతో తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా హాస్పిటల్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వినాయక్ పేర్కొన్నారు.

సహారా యాంబీ వ్యాలీ వేలం షురూ

- కనీసం ధర రూ.37,392 కోట్లు

ముంబై: సహారా గ్రూప్‌కు చెందిన యాంబీ వ్యాలీ రిసార్ట్స్ వేలం ప్రక్రియ ప్రారంభమైంది. సుప్రీం కోర్టు ఆదేశాలతో బొంబాయి హైకోర్టుకు చెందిన అధికారిక లిక్విడేటర్ ఇందుకోసం నోటిఫికేషన్ జారీ చేశారు. మొత్తం రూ.1,500 కోట్లు రాబట్టుకునేందుకు ఈ వేలం కింద మహారాష్ట్ర పుణె జిల్లాలోని లోనావాల దగ్గర ఉన్న యాంబీ వ్యాలీకి రిసార్ట్స్‌కు చెందిన 6,761.6 ఎకరాలు, మహారాష్ట్రలోనే మరో రెండు చోట్ల ఉన్న 1,700 ఎకరాల భూములను వేలం వేస్తారు. ఇందు కోసం ఈ భూముల కనీస వేలం ధరను రూ.37,392 కోట్లుగా నిర్ణయించారు. సహారా గ్రూప్ మాత్రం ఈ భూముల ధర ఎంత లేదన్నా రూ.లక్ష కోట్ల వరకు ఉంటుందని చెబుతోంది.

తేలని జిఎంఆర్ విద్యుత్ ప్లాంట్ వాటా విక్రయం

- గడువు పొడిగించేందుకు ఆర్‌బిఐ నో

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి సమీపంలో జిఎంఆర్ రాజమండ్రి ఎనర్జీ లిమిటెడ్ ఏర్పాటు చేసిన గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్టులో 55 శాతం వాటాను విక్రయించాలన్న బ్యాంకుల ప్రయత్నాలకు భారత రిజర్వు బ్యాంకు (ఆర్‌బిఐ) గండికొట్టింది. వాస్తవానికి గత జూన్‌లోనే బ్యాంకులు వాటాను విక్రయించే పనిని పూర్తి చేయాల్సి ఉంది. కానీ ఇన్వెస్టర్లు ఎవరూ ముందుకురాకపోవడంతో మరో మూడు నెలలు గడువుకావాలన్న బ్యాంకుల విజ్ఞప్తిని ఆర్‌బిఐ తోసిపుచ్చింది. ఈ ప్రాజెక్టు కోసం తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించడంలో జిఎంఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విఫలమవడంతో ఐడిబిఐ బ్యాంక్ సారథ్యంలోని కన్సార్టియం ఇచ్చిన రుణాన్ని 55 శాతం ఈక్విటీగా మార్చుకుంది. మిగిలిన 45 శాతం వాటా జిఎంఆర్ చేతిలోనే ఉంది. తమ నియంత్రణలో ఉన్న మోజారిటీ వాటాను విక్రయించడం ద్వారా ఇచ్చిన రుణాల్లో కొంతయినా వసూలు చేసుకోవచ్చని బ్యాంకులు భావించాయి. అయితే ఈ వాటాను తీసుకునేందుకు ఏ కంపెనీ ఇందుకు ముందుకు రాకపోవడంతో బ్యాంకుల ఆశలు నీరుగారిపోతున్నాయి. ఈ నేపథ్యంలో గడువు మరింత పొడిగించేందుకు ఆర్‌బిఐ నిరాకరించడంతో బ్యాంకులు పునరాలోచనలో పడిపోయాయి.

మొదటి నుంచీ కష్టాలే..

కేజీ బేసిన్ నుంచి అందే గ్యాస్‌ను దృష్టిలో ఉంచుకుని జిఎంఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రాజమండ్రి సమీపంలో 768 మెగావాట్ల గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేసింది. ఈ ప్లాంట్ 2012నాటికే పూర్తయింది. అయితే అవసరం మేరకు గ్యాస్ సరఫరా లేకపోవడంతో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించలేకపోయింది. 2015 అక్టోబర్‌లో కేంద్ర చొరవతో కొంత దిగుమతి చేసుకున్న గ్యాస్ అందే వరకు ప్లాంట్ మూతపడే ఉంది. దీంతో ఈ ప్రాజెక్టు కోసం తీసుకున్న రుణాలపై వడ్డీలు పెరిగిపోయి అప్పుల భారం తడిసి మోపెడైంది. ఈ తరుణంలో వ్యూహాత్మక రుణ పునర్ వ్యవస్థీకరణ (ఎస్‌డిఆర్) పథకం కింద బ్యాంకులు తమ రుణాల్లో దాదాపు రూ.1,413.99 కోట్లను 55 శాతం ఈక్విటీగా మార్చుకున్నాయి.

రేట్లు తగ్గిస్తారా లేదా?

ద్రవ్యోల్బణం కనిష్ఠ స్థాయిల్లో ఉన్న కారణంగా వడ్డీ రేట్లను తగ్గించాల్సిందిగా పారిశ్రామిక రంగం కొంతకాలంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్న విషయం తెలిసిందే. తాజాగా మధ్యంతర ఆర్థిక సర్వేలోనూ వడ్డీ రేట్లను తగ్గించేందుకు బోలెడు వెసులుబాటు ఉందని పేర్కొన్నారు. ఇప్పుడు హోల్‌సేల్ ద్రవ్యోల్బణం పెరుగుదలను చూస్తే రేట్ల విషయంలో ఆర్‌బిఐ వైఖరిపై సందేహాలు కలుగుతున్నాయి. ప్రైవేట్ రంగంలో ఇన్వెస్ట్‌మెంట్లు బలహీనంగా ఉన్న కారణంగా రేట్ల తగ్గింపు అవసరం చాలా ఉందనీ ఫిక్కీ ప్రెసిడెంట్ పంకజ్ పటేల్ అన్నారు.

పండగల సీజన్‌లో వినియోగం మళ్లీ పుంజుకుంటుందని, రుతుపవనాల సానుకూలత కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో రాబడులు పెరుగుతాయని ఈ నేపథ్యంలో ఇన్వెస్ట్‌మెంట్లను ప్రోత్సహించేందుకు వీలున్నంత తొందరగా ఆర్‌బిఐ రేట్లను తగ్గించాలని పటేల్ అన్నారు. అసోచామ్ సెక్రటరీ జనరల్ రావత్ కూడా వడ్డీ రేట్ల విషయంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిఎస్‌టి నేపథ్యంలో పెరిగిన కొన్ని ఉత్పత్తుల రేట్లు ద్రవ్యోల్బణాన్ని ప్రభావితం చేసినట్టుగా నిపుణులు చెబుతున్నారు.



జిఎస్‌టి వచ్చిన తొలి నెలలోనే..

జడలు విప్పిన ద్రవ్యోల్బణం

కూరగాయలు, ఆహార ఉత్పత్తుల ధరల పెరుగుదలే కారణం.. జూలై రిటైల్ ద్రవ్యోల్బణం 2.36 శాతం.. టోకు ద్రవ్యోల్బణం 1.88 శాతం

గత కొద్ది నెలలుగా కనిష్ఠ స్థాయిలకు పరిమితమైన ద్రవ్యోల్బణం గణాంకాల్లో మళ్లీ చలనం కనిపిస్తోంది. జూలైలో రిటైల్ ద్రవ్యోల్బణం, హోల్‌సేల్ ద్రవ్యోల్బణం రెండూ దూసుకుపోయాయి. రిటైల్ ద్రవ్యోల్బణం గత మూడునెలల్లో తొలిసారిగా, హోల్‌సేల్ ద్రవ్యోల్బణం గత ఐదు నెలల్లో మొదటిసారిగా పెరుగుదల చూపాయి. జూలైలో హోల్‌సేల్ ద్రవ్యోల్బణం 1.88 శాతానికి, రిటైల్ ద్రవ్యోల్బణం 2.36 శాతానికి పెరిగాయి. కూరగాయలు, ఆహార ఉత్పత్తుల ధరల్లో పెరుగుదల ద్రవ్యోల్బణాన్ని ప్రభావితం చేసింది. కేంద్ర గణాంకాల శాఖ రిటైల్ ద్రవ్యోల్బణం వివరాలను, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్ హోల్‌సేల్ ద్రవ్యోల్బణం వివరాలను విడుదల చేశాయి. ఆర్‌బిఐ ప్రధానంగా రిటైల్ ద్రవ్యోల్బణాన్ని టార్గెట్ చేస్తుంటుంది. దీనిని 4 శాతం దాటకుండా అదుపులో ఉంచాలన్నది ఆర్‌బిఐ లక్ష్యం.

ప్రస్తుతం లక్ష్యానికి అనుగుణంగా ఉన్నప్పటికీ రానున్న నెలల్లో ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. కూరగాయలు, చక్కెర, కన్ఫెక్షనరీ ఉత్పత్తులు, పాన్, పొగాకు వంటి ఉత్పత్తుల ధరలు పెరగడంతో రిటైల్ ద్రవ్యోల్బణం జూలైలో 2.36 శాతానికి ఎగబాకింది. జూన్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 1.46 శాతం ఉంది. ఆహార ఉత్పత్తులు, పప్పులు, గుడ్ల ధరల్లో మాత్రం తరుగుదల ఉంది. రిటైల్ ద్రవ్యోల్బణం పెరుగుదలలో ఆహార ఉత్పత్తుల పాత్ర లేనప్పటికీ హోల్‌సేల్ ద్రవ్యోల్బణం పెరుగుదలను మాత్రం ఆహార ఉత్పత్తుల ధరలే ప్రభావితం చేశాయి. గత ఏడాది జూన్‌లో 0.63 ఉన్న హోల్‌సేల్ ద్రవ్యోల్బణం ఈ ఏడాది జూన్‌లో 0.9 శాతంగా నమోదైంది. ఈ జూలైలో ఏకంగా 1.88 శాతానికి దూసుకుపోయింది. జూన్‌తో పోలిస్తే జూలైలో నూరు శాతం పెరుగుదల ఉండటం గమనార్హం. కూరగాయలతో పాటు కొన్ని ఆహారయేతర వస్తువులు రిటైల్ ద్రవ్యోల్బణాన్ని ప్రభావితం చేయగా, హోల్‌సేల్ ద్రవ్యోల్బణం మాత్రం కూరగాయలతో సహా పలు ఆహార ఉత్పత్తుల ధరలు పెరగడంతో దూసుకుపోయింది. ద్రవ్యోల్బణం మళ్లీ జూలు విదిల్చి దూసుకుపోతుందన్న నిర్ధారణలకు ఇప్పుడే రావడంసరికాదని, అయితే ఆహార ఉత్పత్తుల ధరలపై మాత్రం కన్నేసి ఉంచకతప్పదని నిపుణులు అంటున్నారు.

ఈ ఏడాది ఆఖరు వరకు ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ టార్గెట్ 4 శాతాన్ని మించకపోవచ్చని వారి అంచనా. గతేడాది మార్చి నుంచి ద్రవ్యోల్బణం కనిష్ఠ స్థాయికి దిగిపోతూ వచ్చింది. గత రెండు నెలలుగా ఆహార ఉత్పత్తుల్లో ప్రతి ద్రవ్యోల్బణ ధోరణులు కనిపిస్తూ వచ్చాయి. ఈ నేపథ్యంలో డిమాండ్, వినియోగం పుంజుకున్నాయనడానికి గుర్తుగా ద్రవ్యోల్బణం రాజుకుంటోంది.



మెర్సిడెస్ జిఎల్‌సి ‘సెలబ్రేషన్ ఎడిషన్’

- ధర రూ.50.86 లక్షలు

ముంబై: లగ్జరీ కార్ల దిగ్గజం మెర్సిడెస్ బెంజ్ సోమవారం నాడు దేశీయ మార్కెట్లోకి స్పోర్ట్స్ యుటిలిటీ వెహికిల్ జిఎల్‌సిలో సెలబ్రేషన్ ఎడిషన్‌ను విడుదల చేసింది. దీని ధర 50.86 లక్షల రూపాయల నుంచి 51.25 లక్షల రూపాయల వరకు ఉంది. 70వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ లిమిటెడ్ ఎడిషన్‌ను తెచ్చినట్టు కంపెనీ పేర్కొంది. 2016 జూన్‌లో జిఎల్‌సి క్లాస్‌ను మెర్సిడెస్ మార్కెట్లోకి తెచ్చింది. కంపెనీ పోర్ట్‌ఫోలియోలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఎస్‌యువి ఇదేకావడం విశేషం. కొత్తగా తెచ్చిన సెలబ్రేషన్ ఎడిషన్‌లో స్పోర్టీ ఎక్స్‌టీరియర్, ఆకర్షణీయమైన ఇంటీరియర్ ఉన్నట్టు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ రోలాండ్ ఫోల్గర్ తెలిపారు. అమ్మకాల వృద్ధికి జిఎల్‌సి కీలకంగా ఉంటుందని భావిస్తున్నామన్నారు. ప్రస్తుతం పుణె ప్లాంట్‌లోనే తొమ్మిది కార్లను మెర్సిడెస్ బెంజ్ తయారు చేస్తోంది.

పెట్టుబడులే ఆర్థిక వృద్ధికి కీలకం



హైదరాబాద్: దేశ ఆర్థికాభివృద్ధికి పెట్టుబడులు అత్యంత కీలకమని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ సుబ్బా రావు స్పష్టం చేశారు. గత వారం ప్రభుత్వం పార్లమెంట్‌కు సమర్పించిన ఆర్థిక సర్వేపైనా సుబ్బారావు మాట్లాడారు. ఆ సర్వేలో పేర్కొన్న విధంగా పెట్టుబడులు, ఎగుమతులు, పరపతి వితరణ నీరసించినంత కాలం ఏడు శాతానికి మించి జిడిపి వృద్ధి రేటు సాధించాలన్న లక్ష్యం సాధించడం కష్టమన్నారు. ‘భారత్‌లో వృద్ధి రేటు కొనసాగడానికి ఏం చేయాలో ఒక్క మాటలో చెప్పమంటే పెట్టుబడులే మార్గమని చెబుతా’ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, ఎఫ్‌టాప్సి నిర్వహించిన ఒక సమావేశంలో సుబ్బా రావు ఈ విషయాలు స్పష్టం చేశారు. పెట్టుబడులు-వృద్ధి రేటు మధ్య దగ్గరి సంబంధం ఉందన్నారు. భారీ పెట్టుబడుల వలనే 2003-2008 మధ్య భారత ఆర్థిక వ్యవస్థ ఏటా తొమ్మిది శాతానికిపైగా వృద్ధి రేటుతో దూసుకు పోయిన విషయాన్ని గుర్తు చేశారు.

దూసుకుపోయిన సెన్సెక్స్

ఐదు రోజుల నష్టాలకు తెర.. 235 పాయింట్లు అప్



ముంబై: ఐదు రోజుల వరుస నష్టాలతో ఇన్వెస్టర్లను హడలగొట్టిన ఈక్విటీ మార్కెట్లు సోమవారం నాడు మళ్లీ దూకుడును ప్రదర్శించాయి. సెన్సెక్స్ 235 పాయింట్ల భారీ పెరుగుదలతో 31449 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 83 పాయింట్ల లాభంతో 9794 వద్ద క్లోజైంది. నిఫ్టీ 9800 స్థాయిని దాటకపోవడం మాత్రం ఇన్వెస్టర్లను నిరుత్సాహానికి గురిచేసింది. అంతర్జాతీయ సంకేతాలు పాజిటివ్‌గా ఉండటం, గత ఐదు రోజుల మార్కెట్ పతనం కారణంగా భారీగా తగ్గిన బ్లూచిప్ షేర్లు, ఎంపిక చేసిన మరికొన్ని షేర్లలో కొత్తగా కొనుగోళ్లు పుంజుకోవడం సూచీల పెరుగుదలకు దోహదం చేశాయి. సెన్సెక్స్ షేర్లలో సిప్లా, సన్ ఫార్మా, టాటా స్టీల్ 5 శాతం వరకు పెరిగాయి. అదానీ పోర్ట్స్ 3 శాతం లాభపడింది. మిడ్‌క్యాప్ షేర్లలో భారీ ట్రేడింగ్ జరిగింది. రిలయన్స్ కమ్యూనికేషన్ 16 శాతం, టాటా గ్లోబల్ 9 శాతం, టాటా కమ్యూనికేషన్స్ 8 శాతం పెరిగాయి.

- స్మాల్ క్యాప్ షేర్లలో విశాక ఇండస్ట్రీస్, అవంతి ఫీడ్స్ 16 శాతం వరకు లాభపడ్డాయి. జిటిఎల్ ఇన్‌ఫ్రా 17 శాతం పెరిగింది.
- గతవారం సెబి నిషేధం కారణంగా ట్రేడింగ్‌కు దూరమైన పార్శ్వనాథ్ డెవలపర్స్, పిన్‌కాన్ స్పిరిట్స్, సైనెట్ ఇండస్ట్రీస్.... మరో మూడు కంపెనీల షేర్లలో సోమవారం మళ్లీ ట్రేడింగ్ ప్రారంభమైంది. ఈ షేర్ల ధర 20 శాతం మేర పతనమైంది
- జనరిక్ ఔషధం లాంథనమ్‌కు అమెరికా ఆమోదం లభించడంతో నాట్కో దాని భాగస్వామి సంస్థ లుపిన్ షేర్లు పెరిగాయి. నాట్కో షేరు ధర 6.5 శాతం లాభపడింది. ఫార్మాలో సిప్లా, సన్ ఫార్మా కూడా లాభాలతో ముగిశాయి.
- సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో రుణాలకు సంబంధించిన సెటిల్‌మెంట్ కుదుర్చుకున్న వార్తలతో హెచ్‌డిఐఎల్ షేరు ధర 10 శాతం పెరిగింది. టూరిజం ఫైనాన్స్ కార్పొరేషన్‌లోని మొత్తం వాటాలను విక్రయిస్తున్నట్టుగా ప్రకటించడంతో ఐఎఫ్‌సిఐ షేరు ధర 6 శాతం లాభపడింది.
- ఆర్‌కామ్, ఎయిర్‌సెల్ విలీనం, బ్రూక్‌ఫీల్డ్ టవర్ విక్రయాలకు నేషనల్ కంపెనీల లా ట్రిబ్యునల్ ఆమోదం లభించడంతో ఆర్‌కామ్ షేరు ధర 16 శాతం పెరిగింది.

నేడు మార్కెట్లకు సెలవు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, ఫారెక్స్, మనీ, బులియన్, ఆయిల్స్ సహా ప్రధాన మార్కెట్లు పని చేయవు.

ఆరు నెలల్లో డబుల్

ఎడల్‌విజ్ ఫైనాన్షియల్ షేరు ధర గత ఆరు నెలల కాలంలోనే నూరు శాతం కంటే మించి పెరిగింది. ఈ షేరు ధర ఈ ఏడాది ఫిబ్రవరి 14న 115 రూపాయలుండగా ఆగస్టు 14న 239 రూపాయల వద్ద ముగిసింది. బిఎస్‌ఇ 200 షేర్లలో గత ఆరునెలల్లో ఈ స్థాయిలో లాభాలను గడించిన ఏకైక షేరు ఇదేకావడం గమనార్హం.

రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ ఐపిఒ

రిలయన్స్ క్యాపిటల్ నిర్వహణలో ఉన్న రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ పబ్లిక్ ఇష్యూ సన్నాహాల్లో ఉంది. అనుమతుల కోసం ఐఆర్‌డిఎకు దరఖాస్తు చేశారు. ఇష్యూ ద్వారా రూ.2,000 కోట్ల వరకు సమీకరించే అవకాశం ఉంది. ఇష్యూతో రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్‌లో 25 శాతం వాటాను రిలయన్స్ క్యాప్ విక్రయించే అవకాశం ఉంది.

కేజీ డి-6 అనుబంధ క్షేత్రాలపై కొత్త పెట్టుబడి ప్రణాళిక

ఆర్ఐఎల్, బిపి కసరత్తు

న్యూఢిల్లీ: కేజీ డి-6 బ్లాక్‌లోని 4 అనుబంధ చమురు క్షేత్రాల్లో సవరించిన పెట్టుబడి ప్రణాళికను ఆర్ఐఎల్, ఆ సంస్థ భాగస్వామి బిపి పిఎల్‌సి ఈ ఏడాది చివరికి ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉంది. సమీపంలోని మరో 2 క్షేత్రాలను కలిపి కొత్త పెట్టుబడి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు కంపెనీవర్గాలు చెబుతున్నాయి. కేజీ డి-6 బ్లాక్‌లోని డి2, డి6, డి19, డి22లతోపాటు డి29, డి30 క్షేత్రాలను ఈ భాగస్వామ్యం అభివృద్ధి చేయనున్నట్టు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు తెలిపారు. ఈ క్షేత్రాల అభివృద్ధిపై రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ఉభయ సంస్థలు గత జూన్‌లో ప్రకటించాయి. డబ్ల్యుఎన్-98/3 క్షేత్రంలో 4 అనుబంధ క్షేత్రాల నుంచి 2016-17 నాటికి రోజుకి 103.6 కోట్ల క్యూబిక్ మీటర్ల సహజ వాయువు ఉత్పత్తి కోసం 1,529 కోట్ల డాలర్ల ప్రణాళికను ప్రభుత్వం 2012లో ఆమోదించింది. ఈ 4 క్షేత్రాల్లో 61వేలపాటు ఉత్పత్తి చేయడానికి వీలు గల 61700 కోట్ల క్యూబిక్ అడుగుల చమురు నిల్వలున్నాయని అంచనా.

మైనర్ రికవరీ

నిఫ్టీ బలమైన రికవరీతో ప్రారంభమై కీలక స్థాయి 9800 స్థాయిని కూడా దాటింది. కాని ఆ స్థాయిలో నిలదొక్కుకోలేక చివరికి అంతకన్నా స్వల్పంగా దిగువన డే గరిష్ఠ స్థాయిలో కన్సాలిడేషన్ అప్రమత్త ధోరణితో క్లోజయింది. స్వల్పకాలంలో మరింత బలమైన కన్సాలిడేషన్ ఉండవచ్చుననేందుకు ఇది సంకేతం. కాని 9700 వద్ద పునరుజ్జీవం సాధించడం ద్వారా తక్షణ డౌన్‌ట్రెండ్‌ను నివారించుకుంది. రానున్న కొద్ది రోజుల్లో ఆ స్థాయిలో నిలదొక్కుకోగలిగితే స్వల్పకాలిక అప్‌ట్రెండ్‌లో పురోగమిస్తుంది.

టెక్ వ్యూ

బుధవారం స్థాయిలివే...

నిరోధం: 9820 మద్దతు: 9760

- మైనర్ నిరోధ స్థాయి 9820 పాయింట్లకన్నా పైన నిలదొక్కుకోగలిగితే మరింత అప్‌ట్రెండ్ ఉంటుంది. ప్రధాన నిరోధం 9900. ఆ పైన మాత్రమే స్వల్పకాలిక అప్‌ట్రెండ్‌కు అవకాశం ఉంటుంది.
- మైనర్ ఇంట్రాడే మద్దతు స్థాయి 9760 పాయింట్లకన్నా దిగజారితే మైనర్ కరెక్షన్ సంకేతం ఇస్తుంది. ప్రధాన మద్దతు స్థాయి 9700. అంతకన్నా దిగజారితే స్వల్పకాలిక కరెక్షన్‌లో ప్రవేశిస్తుంది.
- బ్యాంక్ నిఫ్టీ తదుపరి ప్రధాన స్థాయి 24000 పాయింట్ల కన్నా పైన నిలకడగా క్లోజయింది.

■ వి.సుందర్ రాజా

ఎన్ఎస్ఇ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా.. NSE

AARTIDRUGS 513.15(515.05)5992
AARTIIND 874.95(864.75)52971
ABAN 163.95(162.7)331792
ABB 1349.95(1343.05)58794
ABFRL 164.15(162.25)163592
ABGSHIP 12.05(12.05)40957
ACC 1784.8(1760.55)582994
ADANIENT 116.65(113.7)2885275
ADANIPORTS 396.2(382.75)2746774
ADANIPOWER 28.6(27.2)6324506
ADANITRANS 109.85(107.85)426495
AEGISCHEM 189.05(181.35)129255
AHLUCONT 265.25(266.05)8582
AIAENG 1406.05(1388.25)15038
AJANTPHARM 1238.35(1224.3)106151
AKZOINDIA 1783.35(1770.05)9325
ALBK 65.2(64.6)3203665
ALLCARGO 165.9(162.25)79837
ALOKTEXT 2.9(2.8)1348950
AMARAJABAT 811.25(801.2)1104698
AMBUJACEM 265.1(263.35)2162725
AMTEKAUTO 25.35(24.2)652887
ANANTRAJ 53.65(51.5)850559
ANDHRABANK 49.95(49.75)1857163
APARINDS 749.95(721.1)16454
APLLTD 521.5(515)5903
APOLLOHOSP 1191.25(1217.25)42944
APOLLOTYRE 262.9(257.05)2552441
ARVIND 370.95(365.5)794655
ASHIANA 171.75(172.15)36574
ASHOKA 188.3(176.4)1351683
ASHOKLEY 104.75(102.65)7301143
ASIANPAINT 1154(1143.9)511994
ASTRAL 651.7(641.9)4529
ASTRAZEN 900.2(900.15)3409
ATUL 2100.55(2056.75)8018
AUROPHARMA 714.5(705)2025249
AVANTIFEED 1898.5(1646.8)655066
AXISBANK 491.75(489.7)3983656
BAJAJ-AUTO 2831.6(2788.2)165120
BAJAJCORP 410.95(402.25)46210
BAJAJELEC 304.75(306.7)415238
BAJAJFINSV 5222.05(4992)195624
BAJAJHIND 15.2(14.5)5188171
BAJAJHLDNG 2555.7(2515.65)11808
BALKRISIND 1531.25(1509.9)38907
BALLARPUR 14.9(14.35)531017
BALMLAWRIE 229.5(228.05)75330
BALRAMCHIN 169.3(165.15)1525479
BANKBARODA 142.25(142.25)16094565
BANKINDIA 144.95(143.05)4518645
BASF 1422.5(1393.3)4131
BATAINDIA 659.75(635.5)1754636
BBTC 889.2(884.15)21517
BEML 1749.7(1556.2)2819827
BERGEPAINT 247.4(238.2)657578
BFUTILITIE 337.2(326.8)170273
BGRENERGY 128.75(126.55)115521
BHARATFIN 802.75(785.9)1592887
BHARATFORG 1180.8(1158.95)587774
BHARTIARTL 408.55(414.55)2013666
BHEL 126.45(125)12864283
BHUSANSTL 65.65(63.7)405155
BIOCON 349.3(340.55)1812643
BIRLACORPN 946.75(928.5)39787
BLISSGVS 163.15(160.8)46482
BLUEDART 3943.9(3926.45)7417
BLUESTARCO 705.6(672.8)78760
BOMDYEING 74.85(70.6)1125895
BOSCHLTD 22138.1(22623.2)31086
BPCL 478.35(484.3)4842669
BRFL 131.3(129.4)114947
BRIGADE 263.8(251.4)25648
BRITANNIA 4160(4101.95)99328
CADILAHC 485.05(482.5)1067555
CANBK 330.3(325.9)1208731
CANFINHOME 2930.6(2882.3)46468
CAPF 730.6(705.45)343823
CARERATING 1557.9(1571.2)14041
CASTEXTECH 6.15(6.1)256680
CASTROLIND 378.6(374.5)317124
CCL 277.7(279.5)35925
CCL 290.5(288)50000
CEATLTD 1698.1(1693.35)497479
CENTRALBK 77.05(73.2)801955
CENTURYPLY 261.4(254.45)158844
CENTURYTEX 1210.7(1176.95)575195
CERA 2775.05(2730.45)3059
CESC 941.25(918.15)476618
CHAMBLFERT 137.65(132.95)764496
CHENNPETRO 378.05(386.7)1324677
CHOLAFIN 1150.9(1143.45)59009
CIPLA 570.05(541.4)4029605
CLNINDIA 589.95(574.1)24480
COALINDIA 238.15(235.9)3086137
COLPAL 1047.1(1047.25)110435
CONCOR 1170.05(1157.95)244495
COROMANDEL 425.35(406.25)133257
CORPBANK 45.95(46.65)393257
COX&KINGS 270.05(265.7)83504
CRISIL 1844.65(1828.05)6658
CUB 156.1(155.2)167171
CUMMINSIND 886.8(892)417667
CYIENT 490.9(492.95)18737
DABUR 307.1(303.4)554059
DALMIABHA 2554.65(2493.35)80496
DBCORP 372.55(366.7)10563
DBREALTY 36.7(34.7)547744
DCBBANK 181.15(173.85)1206322
DCMSHRIRAM 384.45(368.8)149113
DEEPAKFERT 345.65(336.15)189975
DELTACORP 167.95(164.1)1288128
DEN 81.55(76.7)123219
DENABANK 31.25(31.15)398109
DHANUKA 754.45(730.6)12779
DHFL 438.75(416.8)2106047
DISHTV 73.4(71.25)2847311
DIVISLAB 639.05(627.2)933408
DLF 181.65(155.55)31036798
DREDGECORP 575.95(548.05)387329
DREDDY 2002.05(2011.15)843270
DYNAMATECH 2144.05(2140.55)1746
ECLERX 1279.6(1252.3)5947
EDELWEISS 239.8(236.9)4448251
EICHERMOT 30385.6(29627.35)45492
EIDPARRY 308.95(299.4)118426
EIHOTEL 130.3(131.35)23816
ELECTCAST 25.4(25.8)779771
ELGIEQUIP 223.4(218.95)29245
EMAMILTD 1113.25(1075.8)156035
ENGINERSIN 150.7(149.6)929227
EROSMEDIA 193.4(189.75)311586
ESCORTS 611.55(592.4)1071440
ESSDEE 34.05(33.85)20450
ESSELPACK 259.8(246.95)80783
EVEREADY 304.75(301)74044
EXIDEIND 207.95(203)760852
FCONSUMER 41.25(38.75)3495789
FDC 169.55(171)11852
FEDERALBNK 108.8(105.65)5728396
FINCABLES 510.4(495.05)59930
FINPIPE 585.9(574.4)55326
FLFL 315.3(311.9)538228
FORTIS 150(151.95)4650019
FSL 34.8(33.5)1345418
GAIL 372.5(368.95)2522939
GATI 109.1(106)243437
GDL 247.3(247.3)35415
GEPIL 673.25(666.6)3692
GESHIP 382(368.25)143259
GET&D 383.85(387.7)149628
GILLETTE 5320(5138.55)3893
GLAXO 2402.75(2380.9)8247
GLENMARK 629.8(616.6)520941
GLOBOFFS 33.7(32.75)19663
GMDCLTD 137.45(132.55)386997
GMRINFRA 16.05(15.5)23289620
GODFRYPHLP 909.75(895.55)73415
GODREJCP 917.45(899.8)764490
GODREJIND 576.3(559.3)510741
GODREJPROP 509.85(498.55)84706
GPPL 140.35(137.95)1184922
GRANULES 116.1(109.2)2998912
GREAVESCOT 149.25(150.75)113608
GREENPLY 274.9(269.2)31258
GRINDWELL 386.8(380.6)13538
GRUH 463.8(465.7)141244
GSFC 127.05(123.6)829714
GSKCONS 5366.3(5324.9)17076
GSPL 183.95(180.1)428331
GUJFLUORO 748(744.55)38645
GUJGASLTD 764(772.65)19157
GULFOILLUB 819.1(810.75)12680
GVKPIL 12.55(12.15)8309072
HATHWAY 32(30.8)168738
HAVELLS 476.1(458.65)711527
HCC 35.05(33.8)4978355
HCL-INSYS 43.35(41)1026626
HCLTECH 860.1(872.3)404049
HDFC 1713.95(1695.35)2144672
HDFCBANK 1757.2(1749.05)894271
HDIL 63.05(58.45)5247478
HEIDELBERG 118.1(115.7)166203
HEROMOTOCO 3957.05(3840.9)263329
HEXAWARE 263.5(254.5)1711155
HFCL 15.85(15.45)2814672
HIMATSEIDE 332.25(311)144288
HINDALCO 229.15(221)10891996
HINDCOPPER 62(59.9)1057012
HINDPETRO 436.6(429.05)4298386
HINDUNILVR 1155.7(1152.8)526828
HINDZINC 281(270.5)1127785
HMT 33.05(32.2)1429
HMVL 267.05(263.8)11068
HONAUT 12803.15(12597.75)329
HOTELEELA 20.9(20.55)183798
HSIL 350.75(346.85)71936
HTMEDIA 86.65(84.1)232310
IBREALEST 227.75(224.9)10876395
IBULHSGFIN 1173.75(1149.9)1221653
ICICIBANK 291.8(286.95)8428420
ICRA 3912.9(3892.4)622
IDBI 52.3(52.65)10889090
IDEA 86.3(86.2)7611248
IDFC 54.7(53.6)6308470
IFBIND 666.95(639.6)2353
IFCI 23(21.7)10283682
IGARASHI 994.35(993.05)11372
IGL 1295.65(1215.5)1319880
IIFL 585.55(563.8)457664
IL&FSTRANS 78.05(77.6)217994
INDHOTEL 125.05(122.4)130179
INDIACEM 184.45(176.45)3519434
INDIANB 293.9(279.85)915826
INDOCO 191.95(192.75)36590
INDUSINDBK 1624.7(1625.35)900057
INEOSSTYRO 849.35(846.3)17667
INFRATEL 379.85(382.3)2677716
INFY 981.45(987.7)1908235
INGERRAND 795.1(778.6)8068
INOXLEISUR 248.9(232.1)109044
INOXWIND 110.85(110.1)398696
INTELLECT 102.55(99.55)170923
IOB 22.65(22.5)409607
IOC 419.45(411.8)2988060
IPAPPM 292.45(285.4)12100
IPCALAB 417.6(409.45)54613
IRB 208.9(203.05)1341257
ITC 271.25(271.5)9693041
J&KBANK 75.2(72.25)217264
JAGRAN 168.5(172.1)155545
JAICORPLTD 71.95(69.7)462107
JBCHEPHARM 296.5(294.45)41380
JBFIND 170.2(161.25)296049
JCHAC 2012.75(1926.9)5833
JETAIRWAYS 564.7(557.3)138147
JINDALPOLY 365.15(358.55)66208
JINDALSTEL 136.65(127.65)12010871
JISLJALEQS 95.25(91.7)5092357
JKCEMENT 1037.4(1030.7)38792
JKIL 187.25(227.35)5021035
JKLAKSHMI 421.2(418.3)19923
JKTYRE 151.7(147)781115
JMFINANCIL 120.4(117.95)266488
JPASSOCIAT 22.95(21.25)132906262
JPINFRATEC 17.1(17.95)220426
JPPOWER 5.65(5.7)10974274
JSWENERGY 64.2(63.75)16313758
JSWHL 1735.7(1740.45)8574
JUBILANT 678.25(680.9)194093
JUBLFOOD 1370.7(1296.6)1253203
JUSTDIAL 346.6(341.55)1887728
JYOTHYLAB 380.25(376.1)97880
KALPATPOWR 351.45(343.6)38592
KANSAINER 457.95(443.55)84184
KEC 286(281.55)609530
KESORAMIND 127.85(126.05)201146
KIRLOSENG 388.2(384.85)80647
KITEX 231.7(227.6)572571
KOLTEPATIL 162(147.1)269346
KOTAKBANK 982.6(992.2)2666347
KPIT 111.65(109.8)515646
KRBL 447.65(450.15)61822
KSCL 537.5(524.1)1623493
KSK 7.2(6.7)4241382
KTKBANK 142.7(138.5)1240101
KWALITY 136.75(139.85)2303286
L&TFH 172.2(163.8)4510781
LAKSHVILAS 170.9(169.95)553300
LAOPALA 467.4(466.7)5376
LAXMIMACH 6176.25(5807.05)21393
LICHSGFIN 657.2(651.8)1156579
LITL .95(1)983460
LT 1146.9(1131.95)1866838
LUPIN 966.85(940.9)1380569
M&M 1355.75(1348.05)685342
M&MFIN 425.15(411.4)1018472
MAGMA 175.6(176.15)256338
MAHINDCIE 238.7(231.55)80362
MAHLIFE 413.7(414.95)16281
MANAPPURAM 88.55(85.85)6761958
MANPASAND 802.5(792.3)61717
MARICO 318.35(319.95)1144214
MARKSANS 40.45(39.55)1879050
MARUTI 7608.45(7457.4)328598
MAYURUNIQ 340.15(325.7)77049
MCDOWELL-N 2474.95(2418.8)276421
MCLEODRUSS 174.1(169.75)104530
MERCK 1127.6(1114.55)4092
MHRIL 354.8(342.25)35233
MINDACORP 106.75(103.15)121792
MINDTREE 467.25(457.15)160503
MMTC 55.45(54.15)473620
MOIL 355.15(340.55)448901
MONSANTO 2485.05(2500.05)12726
MOTHERSUMI 323.55(323.25)1492739
MOTILALOFS 1083.15(1086)82340
MPHASIS 591.1(571.45)35737
MRF 63770.65(63922)11840
MRPL 121.1(118.6)866679
MTNL 17.9(17.2)646393
MUTHOOTFIN 453.9(442.85)377613
NATCOPHARM 738.45(699.1)1230324
NATIONALUM 66.15(62.5)2823938
NAUKRI 969.05(956.25)11004
NAVKARCORP 195.75(179.5)73605
NCC 86.25(83.05)3351685
NETWORK18 51.55(51.05)263032
NHPC 31.15(30.3)2703900
NIITTECH 485.7(479.6)108169
NITINFIRE 4.75(5)779396
NLCINDIA 96.95(94.9)176815
NMDC 120.95(117.65)2716827
NTPC 171.75(168.85)4129530
OBEROIRLTY 372.95(367.35)145940
OFSS 3591.1(3457)20676
OIL 280.05(278.95)354515
OMAXE 203.95(200)598246
ONGC 161.7(159.65)3892174
ORIENTBANK 118.6(118)2810810
ORIENTCEM 154.95(153)62572
ORISSAMINE 1706(1673.85)3412
PAGEIND 16687.65(15869.15)16990
PARSVNATH 21.45(23.8)11720
PCJEWELLER 330.4(297.1)4417918
PEL 2759.55(2701.85)175926
PERSISTENT 610.35(610.5)42224
PETRONET 217.4(210.95)5289440
PFC 119(117.65)4953340
PFIZER 1799.25(1791.95)9098
PFS 37.1(36.65)1148115
PGHH 8131.55(7955.35)4962
PHOENIXLTD 509.3(496.35)80970
PIDILITIND 812.8(790.3)497414
PIIND 712.35(692.25)268879
PNB 143.2(140.35)5282514
POLARIS 235.25(232.7)44196
POWERGRID 222.75(218.9)2807320
PRAJIND 66.75(66.05)312748
PRESTIGE 259.95(254.4)138046
PRISMCEM 112.2(112.05)171228
PTC 113.25(108.6)2074232
PUNJLLOYD 19.3(18.95)830369
PURVA 70.05(67.8)76928
PVR 1288(1285.9)401325
RADICO 144.3(139.75)297969
RAIN 119.85(115.75)1476245
RAJESHEXPO 709.35(709.05)292181
RALLIS 229.9(233.45)119146
RAMCOCEM 673.8(661.4)179445
RAMCOSYS 360.9(345.1)30915
RATNAMANI 805.05(822.3)10632
RAYMOND 731.45(718.15)229657
RCF 94.55(92.85)3480443
RCOM 24.1(20.75)54805506
RDEL 52.6(51.2)1814418
RECLTD 166.85(165.2)3832224
REDINGTON 149.05(143.4)472924
RELAXO 491.5(485.75)17206
RELCAPITAL 774.2(748.9)4308617
RELIANCE 1573.05(1546.25)3072299
RELINFRA 489.55(469.2)1772296
RENUKA 16.7(16.65)2605273
REPCOHOME 667.95(634.7)140254
RIIL 409.55(397.7)139515
RKFORGE 538.1(525.85)14719
ROLTA 53.5(51.9)292908
RPOWER 40(38.7)2662457
RTNPOWER 6(5.9)1648374
RUCHISOYA 23.55(20.7)1913431
SADBHAV 274.15(269.05)93576
SADBHIN 102.45(101.25)9447
SAIL 58.05(56.5)6854206
SANOFI 4125.6(4103.05)3069
SBIN 278.2(280.15)23773509
SCHAEFFLER 4413.1(4322.55)8143
SCHNEIDER 119.3(119.05)65302
SCI 83.1(82.4)435573
SHARDACROP 445.8(445.15)6614
SHILPAMED 580.2(569.25)20839
SHK 259.15(252.8)32508
SHOPERSTOP 339.05(344.7)23567
SHREECEM 17544.15(17524.1)20620
SHRIRAMCIT 2101.85(2077)21297
SIEMENS 1289.15(1282.65)98319
SIMPLEXINF 466.9(449.1)14830
SINTEX 31.75(28.5)40854349
SITINET 25.55(25.5)358743
SJVN 31.05(31.05)816082
SKFINDIA 1529.15(1523.25)5816
SMLISUZU 950.4(959)20216
SNOWMAN 49.95(48.25)277502
SOBHA 380.15(370.8)511702
SOMANYCERA 765.2(756)11747
SONATSOFTW 153.3(150)191688
SOUTHBANK 27.2(26.3)5723102
SPARC 335.1(337.55)369063
SREINFRA 118.8(110.5)1836921
SRF 1466.7(1479.8)129224
SRTRANSFIN 973.4(952.05)787107
STAR 910.35(874.8)404456
STCINDIA 150.85(147.35)96374
SUNDARMFIN 1639.6(1622.45)56066
SUNDRMFAST 386.55(373.15)137244
SUNPHARMA 471.8(450)20846332
SUNTV 750.7(706.9)2204323
SUPREMEIND 1073.45(1031.55)27744
SUVEN 160.3(156.2)141476
SUZLON 17.4(15.25)150023582
SWANENERGY 118.95(117.9)175890
SYMPHONY 1237.55(1221.7)13190
SYNDIBANK 63.35(62.4)1706732
SYNGENE 451.75(449.35)38968
TAKE 140.15(139.3)195951
TATACHEM 592(578.35)315373
TATACOFFEE 125.85(119.15)424117
TATACOMM 628.4(587.95)824656
TATAELXSI 1646.9(1605.1)235965
TATAGLOBAL 178.75(164.2)9368807
TATAMOTORS 375.4(374.5)8216208
TATAMTRDVR 226.45(223.2)1869959
TATAPOWER 79.55(76.55)8120241
TATASPONGE 827.2(795.9)138572
TATASTEEL 623.75(596.75)8555920
TBZ 99.05(94.95)557919
TCS 2469.4(2496.05)393252
TECHM 402.2(402.8)1213339
TECHNO 372.8(346.45)182110
TEXRAIL 85.7(86)1180432
THERMAX 882.25(865.1)6281
THOMASCOOK 218.6(219.75)178538
TIDEWATER 5659.3(5685.4)2783
TIMKEN 684.35(677.2)15332
TITAN 630.4(607)2945005
TNPL 343.2(345.45)496699
TORNTPHARM 1220.2(1216.05)86830
TORNTPOWER 203.05(194.1)1916983
TREEHOUSE 15.7(14.65)133968
TRIDENT 75.9(75.2)989222
TRITURBINE 134.1(133.5)16163
TTKPRESTIG 6280.1(6272.7)1706
TTML 6.75(6.5)2088854
TUBEINVEST 796.6(766.3)253734
TV18BRDCST 36.35(35.25)1526164
TVSMOTOR 553.85(536.8)1734931
TVSSRICHAK 3300.3(3300.9)10712
TVTODAY 245.75(247.7)165678
UBL 797.45(787.6)200091
UCOBANK 30.1(29.9)461016
UFLEX 401.4(387.85)229680
ULTRACEMCO 3960.5(3922.55)83680
UNICHEMLAB 242.65(240.7)18937
UNIONBANK 128.25(127.3)2602207
UNITECH 7.9(7.45)31745762
UPL 858.45(811.35)1013700
VAIBHAVGBL 512.05(492.45)7249
VAKRANGEE 448.65(442.95)641960
VEDL 289.15(279.1)12751925
VIDEOIND 19.45(18.55)378560
VIJAYABANK 66.95(66.35)573080
VINATIORGA 1017.55(962.05)52167
VIPIND 195.45(188.55)309504
VOLTAS 554.2(517.2)2649764
VRLLOG 326.9(323.65)33283
VSTIND 2695.45(2621.85)1667
VTL 1162.35(1173.6)21546
WABAG 620.95(620.6)43608
WABCOINDIA 5626.8(5371.1)16422
WELCORP 120.75(116.9)456231
WELSPUNIND 73.15(69)593904
WHIRLPOOL 1166.3(1150.15)31991
WIPRO 288.5(289.7)1609558
WOCKPHARMA 564.7(555.65)295657
WONDERLA 339.25(337.4)10113
YESBANK 1778.5(1739.4)1985201
ZEEL 517.2(504.9)2735176
ZEELEARN 41.3(39)205864
ZENSARTECH 787.15(793.3)8259
ZYDUSWELL 863.8(859.35)1950

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

BSE

ADITYA SPIN. 9.07(8.64)903
AGRO TECH FO 510.05(515.3)410
AISHWARYA TE 3.95(4)7050
ALPHAGEO (I) 807.5(794.15)2179
ALU FLUORIDE 54.5(51.65)3423
AMAR RAJA BA 810.65(800.75)879940
ANDHRA BANK 49.95(49.75)287828
ANDHRA CEMEN 9.11(8.79)33911
ANDHRA PETRO 28.3(24.1)172724
ANJANI PORTL 207.75(203.05)1367
ASTRA MICRO 123.75(119.9)26084
AUROB.PHARMA 715.15(704.8)238970
AVANTEL LTD 211.25(219.75)1237
AVANTI FEEDS 1901.1(1645.1)91209
B.N.RATHI SE 32.45(29.65)4030
BALAJI AMINE 313.05(308.55)6745
BAMBINO AGRO 171.6(175)295
BARTRONICSIN 14.15(14.05)16589
BHAGIRA.CHEM 171(174.95)311
BHAGYA INL 21.15(22.2)1871
BHARATFIN 802.8(785.5)160455
BNR UDYOG 37.1(37.85)12121
CAMBRIDGE 67.05(65.95)24398
CCHHL 13.2(13.01)67627
CCL PRODUCTS 278.7(279.85)6310
CELESTIAL 22.4(21.9)3486
CIL SECURITS 34.6(38.4)8601
COROM INTER 425.5(407.05)12470
CUBEX TUBING 16.65(15.9)521
CYIENT 492.2(493.1)3298
DANLAW TECH. 49(48.9)1770
DECAN CEMENT 1120.3(1089.65)2168
DIAMONPOWER 22.65(21.65)13439
DIVI'S LAB. 639(626.85)79956
DIVYA.GRANIT 96.15(97.25)456
DQ ENT 12.5(11.84)14326
DR.REDDY'S 2001.75(2011.35)68643
EMPEE SUGARS 5.5(5.4)4030
EVEREST ORG. 94.4(96.7)1882
FACOR ALLOYS 3.85(3.85)152246
FIRSTOBJ 15.75(15.85)8665
GATI LTD. 109.2(105.95)106524
GAYATRI PROJ 160.6(155.15)7629
GENNEX LAB 4.04(3.99)126853
GMR INFRASTR 16.1(15.5)4018083
GODAVARI DRU 35(34.35)2355
GOLDST INFRA 112.65(107.3)10297
GOLDSTONE EN 10.49(11.04)17387
GRANULES (I) 116.45(109.35)301673
GVK POWERINF 12.55(12.19)1755076
HBL P SYS 44.9(43.55)13647
HERITGFOOD 1261.25(1217.5)1702
HIND.FLUROCA 14.5(14.65)300
I.C.S.A. IND 2.7(2.68)7338
INCAP LTD. 55.9(53.25)3179
IPAPPM 293.45(285.65)1504
IVRCL LTD 5.24(5.3)569348
KAKATIYA CEM 342.05(319.95)3546
KALLAM SPG. 28.1(27.6)25072
KAVERI SEED 535.05(524.55)136946
KCP LTD 101.65(97.4)14778
KERNEX MICRO 32.6(32.7)21019
KNR CONST 220.35(202.95)41258
KREBS BIOCHM 92(91.1)1129
LANCO INFRA .91(.95)1292245
LOKESH MACH 79.25(77.65)15712
LOTUS CHOC 31(32.6)100
MADHUCON PRJ 27.55(28.4)62540
MOLD-TEK TEC 51.2(49.8)3860
MOSCHIP SEMI 44.25(41.65)63200
MSR INDIA 30.35(28.95)7266
N C L IND. 209.75(195.55)50839
NAGAR.AGRICH 32.1(31.9)15790
NATCO PHARM 739.3(702.5)96053
NCC 86.25(82.85)333019
NEHA INTER. 5.47(5.64)19885
NETTLINX LTD 102.95(99.95)9333
NEULAND LAB. 1285.9(1241.05)800
NIHAR INFO 15.1(15.7)2548
NILE LTD. 585.4(591.8)23073
NTL 4.25(4.09)9066
OIL COUNTRY 40.6(41.5)965
PADMALAYA TE 7.5(7.79)21421
PALRED 88.75(85.65)603
PANYAM CEMEN 59.15(57.95)19049
PENNAR STEEL 53.25(49.1)186192
PFL INFOTECH 5.77(5.74)2950
PHYTOCHEM I. 50.75(51.5)3002
PITTI LAMIN. 50.35(48.6)1200
POKARNA LTD 1231.45(1195.3)2238
PRAJAY ENGS. 7.86(8.17)44895
PREMIER EXPL 458.75(445.7)2015
PRISM CEMENT 112.15(112.1)19015
RAIN 120.15(115.8)209818
RAJ PACKAGIN 58.9(54.75)13390
REG.CERAMIC 5.46(5.67)6063
RESTILE CER. 5.35(4.74)240
SAGAR CEM. 823.15(816.15)1553
SAMKRG PIST. 254.1(250.25)8709
SAMPRE NUTRI 41.5(40)2602
SANGHI IND. 77.95(73.3)146516
SATVAH.ISPAT 38.2(36.75)8403
SAVEN TECHNO 22.3(22)17498
SIBAR AUTO 14.49(13.8)10
SMPL 1.76(1.64)31011
SMS PHARMACE 72(68.85)5250
SREE RAYALA 123.3(121)9003
STEEL EXCH 83(80.25)170384
SUJANA INDUS 1.02(.96)130515
SURANATP 4.65(4.56)2005
SURYACHAKRA 1.18(1.1)102492
SURYAMBA SP 58.45(54.35)901
SURYAVA SPIN 8.57(9)185
SURYLAK.COTT 100.7(98.65)2915
SUVEN LIFE S 160.2(155.95)35202
TAJ GVK HOTL 160.95(159)1989
TANLA 31.85(30.2)61452
TRANSCORP IN 19.05(18.3)6586
TRANSGENE BI 2.18(2.08)1760
TRANSPORT CO 282.3(276.6)6424
USHER AGRO 6.76(6.6)10215
VICEROY HOTE 16.55(16.55)57749
VIJAY TEXTIL 56(55.05)14469
VIMTA LABS 129.85(134.05)6670
VIRAT CRANE 36.6(35.05)3048
VIRINCHI 81.05(79.05)29754
VISAKA IND. 511.5(440.2)47970
VISTA PHARMA 27.05(28.35)7725
VIVIMED LABS 101.55(106.45)204679
VST INDUS. 2728(2622.35)76
WATERBASE 109.55(107.85)300386
XLENERGY 1.8(1.8)3669
YBRANTDIGI 6.92(6.59)44010
ZEN TECH 49.45(49.45)9851
ZENOTECH 46(45.45)8908

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	ప్రొద్దుటూరు	ముంబై	చెన్నై
24 క్యారెట్లు	30,050	30,000	29,900	29,020	--
క్రితం ముగింపు	30,050	30,000	29,730	29,210	--
22 క్యారెట్లు	29,450	27,900	27,780	28,870	27,690
క్రితం ముగింపు	29,450	27,900	27,590	29,060	27,830
వెండి (కిలో)	40,300	40,300	40,000	38,810	--
క్రితం ముగింపు	40,150	40,600	39,900	39,110	--

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.10 నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	351.00	వరంగల్	353.00
విజయవాడ	357.00	చెన్నై	397.00
గోదావరి	357.00	నమక్కల్	384.00
బెంగళూరు	375.00	చిత్తూరు	390.00
విశాఖపట్నం	360.00	ముంబై	396.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	72.00	గోదావరి	73.00
కరీంనగర్	72.00	విజయవాడ	74.00
వరంగల్	72.00	గుంటూరు	74.00
మహబూబ్‌నగర్	72.00	ఒంగోలు	76.00
కర్నూలు	72.00	చిత్తూరు	82.00
విశాఖపట్నం	73.00	నెల్లూరు	82.00

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు)

(రూపాయల్లో...)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	58.20	67.49
పౌండ్	75.76	87.87
యూరో	68.83	79.81
ఆస్ట్రేలియా డాలర్	46.02	53.24
బహ్రెయిన్ దినార్	157.71	180.63
కువైట్ దినార్	175.13	218.16
ఒమని రియాల్	154.32	176.60
సౌదీ రియాల్	15.48	18.35
సింగపూర్ డాలర్	42.78	50.69
యుఎఇ దిరమ్	15.84	18.52





కిలిమంజారోపై మువ్వన్నెల రెపరెపలు

యావత్ భారతం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంటున్న శుభవేళ ప్రపంచంలోనే అత్యంత విశాలమైన కిలిమంజారో పర్వతం అంచున, 5,895 మీటర్ల ఎత్తున 100 మీటర్ల పొడవైన త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. పర్వతారోహక బృందం సోమవారం మువ్వన్నెల జెండాతో పాటు రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్, సీఎం కేసీఆర్ చిత్రపటం, తెలంగాణ లోగోను ప్రదర్శించారు. బృందంలో 2014లో ఎవరెస్టును అధిరోహించిన ఆనంద్, నల్లగొండకు చెందిన పాట్లావత్ అరుణ్ నాయక్, శ్రీకుమార్ నాయక్, చరణ్‌రాజ్(నాగర్‌కర్నూల్), బి.రాఘవేంద్ర(కొత్తకోట), నాయిని మల్లేశ్, ఎస్.సునీత(వనపర్తి), సత్యారావు(విశాఖపట్నం), రఘునాథరావు(గుంటూరు) ఉన్నారు. – భువనగిరి టౌన్

అన్నకు అండగా..

(మొదటి పేజీ తరువాయి)

అనూహ్య ఫలితాలు వచ్చే అవకాశముందన్నారు. అయితే, ప్రియాంక పట్టాభిషేక ముహూర్తంపై మాత్రం సోనియా స్పష్టత ఇవ్వలేదు. నిజానికి, ఈనెల 8న సోనియా నేతృత్వంలో కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశం జరిగింది. క్విట్ ఇండియా ఉద్యమం జరిగి 75 ఏళ్లు అయిన నేపథ్యంలో దానిపై చర్చించింది. చివర్లో మన్మోహన్ సింగ్‌తో పాటు మరి కొంతమంది సీనియర్లు ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతున్నప్పుడు, పార్టీ బాధ్యతలను ప్రియాంక చేపట్టాల్సిన అవసరాన్ని సోనియా ప్రస్తావించారు. 2019 ఎన్నికల్లో మోదీని ఎదుర్కొనేందుకు యువతరం ముందుకు రావాలని, ప్రియాంకకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిఇస్తే బావుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. సోనియా మాటల్లోని ఆంతర్యాన్ని గ్రహించిన సీనియర్లంతా ఆమెకే ఓటేశారు. "మీరు ఏ నిర్ణయం తీసుకున్నా పార్టీ బాగు కోసమే తీసుకుంటారు. కాబట్టి మీ నిర్ణయాన్ని మేమంతా ఏకగ్రీవంగా ఆమోదిస్తాం" అని ముక్తకంఠంతో తెలిపారు. డిసెంబరు నాటికి కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలను పూర్తి చేసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయి. అవన్నీ పూర్తయిన తర్వాత పార్టీ అధ్యక్ష పదవికి కూడా ఎన్నిక జరగాల్సి ఉంది. నిజానికి, పార్టీ అధ్యక్ష బాధ్యతలను రాహుల్‌కు అప్పగించి విశ్రాంతి తీసుకోవాలని సోనియా భావించారు. కానీ, రాహుల్ నాయకత్వ లేమిపై పార్టీ సీనియర్లు విమర్శలుగుప్పిస్తున్న నేపథ్యంలో ఆయనకు జోడీగా ప్రియాంకను తేవాలని సోనియా నిర్ణయించారు. రాహుల్‌ని అధ్యక్షుడిని చేసి, ప్రియాంకను వర్కింగ్ ప్రెసిడెంట్ చేస్తే ఆమె కూడా దేశవ్యాప్తంగా ప్రచారంలో పాల్గొనే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. ఇప్పటి వరకూ ప్రియాంక కేవలం సోనియా, రాహుల్ నియోజకవర్గాలైన రాయ్‌బరేలీ, అమేథీల్లోనే ప్రచారం చేశారు. ఇక దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి రంగంలోకి దింపితే మంచి ఫలితాలొస్తాయని సోనియాతో, సీనియర్లు భావిస్తున్నారు.

హరితహారానికి 10 మార్కులు!

విద్యార్థుల ప్రాజెక్టు వర్క్ కింద హరితహారం ఎంపిక... ఫార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షల్లో గరిష్ఠంగా మార్కులు

- 3 నుంచి 9వ తరగతి విద్యార్థులకు కేటాయింపు
- కరీంనగర్ జిల్లా కలెక్టర్ ముందుచూపు నిర్ణయం
- హరితహారంలో విద్యార్థుల భాగస్వామ్యమే లక్ష్యం
- మార్కుల కేటాయింపుపై మంత్రి కేటీఆర్ అభినందన




కలెక్టర్ సర్ఫరాజ్

హైదరాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ముందడుగు వేశారు. మొక్కలు నాటడం మాత్రమే కాదు.. వాటిని సంరక్షించినప్పుడే కార్యక్రమం విజయవంతమై సత్ఫలితాలనిస్తుందని నమ్మి.. ఈ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 3 నుంచి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఫార్మేటివ్ అసెస్‌మెంట్‌లో భాగంగా.. విద్యార్థులకు ప్రాజెక్టు వర్కుగా హరితహారం కార్యక్రమాన్ని ఎంచుకున్నారు. మొక్కలు నాటడం, సంరక్షణ, నిర్వహణతోపాటు సంరక్షణ, కలుపు నిర్వహణ, మొక్క పెరుగుదల అంశాలుగా విభజించి వాటిని సమర్థవంతంగా నిర్వహించిన విద్యార్థులకు గరిష్ఠంగా 10 మార్కుల వరకు కేటాయించాలని నిర్ణయించారు. ఇందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ ఆదేశాలు జారీ చేశారు. హరితహారం సైన్స్ సంబంధిత సబ్జెక్టు. కాగా 3 నుంచి 9వ తరగతి వరకు గత విద్యార్థులకు సైన్స్ సబ్జెక్టులో ఏడాదికి నాలుగు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతి పరీక్షను 20 మార్కులకు నిర్వహిస్తారు. అందులో 5 మార్కులను ప్రాజెక్టు వర్కుకు కేటాయించగా, మిగతా 15 మార్కులను రాత పరీక్షకు కేటాయించారు. ఇలా ప్రాజెక్టు వర్కుకు సంబంధించి నాలుగు పరీక్షలకు కలిపి 20 మార్కులు ఉంటాయి. ఇందులో ఒక్కో అసెస్‌మెంట్ పరీక్షలో ప్రాజెక్టు వర్కు కింద మొక్కలు నాటి సంరక్షించిన విద్యార్థులకు 2 నుంచి 3 మార్కులు కేటాయించాలని కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. నాలుగు ఫార్మేటివ్ పరీక్షల్లో 2 నుంచి 3 మార్కులు కేటాయించి గరిష్ఠంగా 10 మార్కుల వరకు కేటాయించేలా మార్కుల విభజన చేశారు. నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్-2005 అంశాల ఆధారంగా సమకాలీన సామాజిక అంశాలను పాఠ్యాంశాల్లో చొప్పించాల్సి ఉన్న నేపథ్యంలో ఇందుకు హరితహారాన్ని ఎంచుకున్నారు. హరితహారంలో విద్యార్థులను సీరియస్‌గా భాగస్వామ్యం చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి జిల్లా కలెక్టర్లకు, విద్యాధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, అవార్డులు సైతం ఇస్తామని ప్రకటించారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రాజెక్టు వర్కుల కింద మార్కులు కేటాయించాలని వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా అధికారులకు సూచించారు. అంతేకాదు.. హరితహారాన్ని పాఠ్యాంశంగా చేర్చే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు ఓ సందర్భంలో ప్రకటించారు. అయితే ప్రభుత్వం నుంచి మౌఖిక ఆదేశాలు అందడమే ఆలస్యం.. కరీంనగర్ జిల్లా కలెక్టర్ తన నిర్ణయాన్ని వేగంగా అమలు చేశారు.

నాలుగు సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలకు పది మార్కులు ఇలా..

ఫార్మేటివ్ అసెస్‌మెంట్ -1	మొక్కలు నాటుట, సంరక్షణ, నిర్వహణ	3 మార్కులు
ఫార్మేటివ్ అసెస్‌మెంట్ -2	నాటిన మొక్క సంరక్షణ, కలుపు నిర్వహణ	2 మార్కులు
ఫార్మేటివ్ అసెస్‌మెంట్ -3	నాటిన మొక్క సంరక్షణ, కలుపు నిర్వహణ	2 మార్కులు
ఫార్మేటివ్ అసెస్‌మెంట్ -4	నాటిన మొక్క సంరక్షణ, నిర్వహణ, పెరుగుదల	3 మార్కులు

కేటీఆర్ అభినందన



కరీంనగర్ కలెక్టర్, విద్యాశాఖ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని ఉపాధ్యాయులు అమలు చేయడాన్ని రాష్ట్ర ఐటీ, మునిసిపల్ శాఖ మంత్రి కె.తారక రామారావు అభినందించారు. కరీంనగర్ జిల్లా పరిషత్ ఒడ్యార్ హైస్కూల్‌లో ఆర్.శ్రేష్ఠ అనే 9వ తరగతి విద్యార్థిని మొక్కను నాటి.. సంరక్షిస్తోంది. అందుకు ఆ అమ్మాయికి ఫార్మేటివ్-1లో 3 మార్కులు కేటాయిస్తూ.. టీచర్లు మొక్కకు ట్యాగింగ్ చేశారు. ఈ ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ అంశంపై మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. సంబంధిత స్కూల్ టీచర్లు, విద్యార్థులను అభినందిస్తూ ట్వీట్ చేశారు. విధి నిర్వహణలో చురుకుగా వ్యవహరిస్తూ.. కలెక్టర్ నిర్ణయాన్ని సమర్థవంతంగా అమలు చేసిన ఒడ్యాల జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మాజీ రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును సైతం అందుకున్నారు.


గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్ష నేతలు

కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాల్సిందే

- నేరెళ్ల ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ
- ఎస్పీ, డీఎస్పీపై చర్య తీసుకోవాలి
- గవర్నర్‌కు అఖిలపక్ష నేతల విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): నేరెళ్ల ఘటనకు మంత్రి కేటీఆర్ బాధ్యుడని, ఆయన్ని బర్తరఫ్ చేయాల్సిందేనని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. దాడి జరిగి 40 రోజులు గడిచినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరెళ్ల ఘటనపై సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని, సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జానారెడ్డి, షబ్బీర్‌అలీ, టీడీపీ-టీటీఎస్ నేతలు ఎల్.రమణ, రేవంత్‌రెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, సీపీఐ నేత చాడ వెంకట్‌రెడ్డి, బీజేపీ నేత కె.లక్ష్మణ్, టీజేఏసీ చైర్మన్ కోదండరాం సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌ను కలిసి రాజన్న-సిరిసిల్ల జిల్లా ఎస్పీ, డీఎస్పీలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఖమ్మంలో గిరిజన రైతులకు బేడీలు వేసిన ఘటన మరవక ముందే నేరెళ్ల ఘటన జరిగిందని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. నేరెళ్ల ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేసి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని టీజేఏసీ చైర్మన్ కోదండరాం అన్నారు. ఇసుక మాఫియా అకృత్యాలు పరాకాష్టకు చేరాయని ఎల్.రమణ అన్నారు. నేరెళ్ల ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేశామని లక్ష్మణ్ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహాలకు 'డీఎన్ఏ'

- రెండు రాష్ట్రాలకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలోని మృతదేహాలు ఎవరివో శాస్త్రీయంగా గుర్తించేందుకు తలవెంట్రుకలు, రక్తం, నెత్తుటి మరకలు వంటి ఆధారాలు సేకరించాలని హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. అలా సేకరించిన వాటిని వారి రక్తసంబంధీకుల నమూనాలతో కలిపి డీఎన్ఏ పరీక్షకు పంపేలా దర్యాప్తు అధికారులకు తగిన ఆదేశాలు జారీచేయాలని తెలంగాణ డీజీపీకి స్పష్టం చేసింది. ఈ కేసు తీర్పు ప్రతిని ఏపీ, తెలంగాణ డీజీపీలకు ఇవ్వాలని, దీని ప్రకారం కేసు దర్యాప్తు చేసే అధికారులకు ఆయా రాష్ట్రాల డీజీపీలు తగిన ఆదేశాలు ఇవ్వాలని సూచించింది. ఒక హత్యకేసులో సాక్ష్యాలు లేని వరంగల్ జిల్లా భీమారం గ్రామానికి చెందిన గోపు శ్రీనివాసరెడ్డి అలియాస్ పరంధాములు అనే వ్యక్తిని నిర్దోషిగా ప్రకటించి విడుదల చేయాలని ఆదేశించింది. ఈ కేసులో నిందితుడుని తుదిశ్వాస విడిచేవరకు జైలులోనే ఉంచాలని, ఎలాంటి మినహాయింపులు ఇవ్వరాదని, 10వేల జరిమానా చెల్లించాలని ఆదేశిస్తూ సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది.

ఢిల్లీలో ప్రదర్శనకు మద్దతివ్వండి

- కేంద్ర మంత్రి దత్తాత్రేయను కోరిన కోదండరాం

హైదరాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ నిరసనలు తెలిసేందుకు వేదికైన ధర్నాచౌక్‌ను తొలగించడం సరికాదని టీజేఏసీ చైర్మన్ కోదండరాం అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌ను రాష్ట్ర ప్రభుత్వం తొలగించినందున ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఈ నెల 21, 22వ తేదీల్లో భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనకు మద్దతు ఇవ్వాల్సిందిగా కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయను కోరారు. ఈ మేరకు కోదండరాంతోపాటు పలువురు టీజేఏసీ ప్రతినిధులు సోమవారం దిల్‌కుషా అతిథిగృహంలో దత్తాత్రేయను కలిసి విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా.. నేరెళ్ల ఘటనపై ఎస్సీ కమిషన్ రూపొందించిన నివేదికను పరిశీలించిన తర్వాత అవసరమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి దత్తాత్రేయ అన్నారు. నేరెళ్ల బాధితులకు కేంద్రం నుంచి సాయం అందించాలని టీజేఏసీ చైర్మన్ కోదండరాం చేసిన విజ్ఞప్తిపై ఆయన స్పందించారు. కాగా టీజేఏసీ చేపట్టిన అమరుల స్ఫూర్తియాత్రకు అర్థమేంటని తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్ ప్రశ్నించారు. యాత్ర సందర్భంగా ఎంత మంది అమరుల కుటుంబాలను కలిశారని నిలదీశారు.

రెవెన్యూ శాఖ విలీనం వద్దు: తమ్మినేని

హైదరాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): గ్రామ రెవెన్యూ వ్యవస్థను వ్యవసాయశాఖలో విలీనం చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రంలోనూ రెవెన్యూ శాఖను వేరే శాఖలో విలీనం చేయలేదన్నారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసులు భక్షకులుగా మారారని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం భూవివాదంలో పోలీసులు జులుం ప్రదర్శించారన్నారు. ఎంపీసీఐ వ్యవస్థాపకుడు మద్దికాయల ఓంకార్ పెద్ద కుమారుడు డాక్టర్ విజయ్‌కుమార్ మృతి పట్ల తమ్మినేని సంతాపం ప్రకటించారు.

రెవెన్యూ వ్యవస్థ విచ్ఛిన్నం వద్దు

(మొదటి పేజీ తరువాయి)

విధానానికి వ్యతిరేకంగా సంఘటిత పోరాటాలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ రెవెన్యూసంఘాల జేఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సంఘాలన్నీ తీర్మానం చేశాయి. 'గ్రామ రెవెన్యూ వ్యవస్థను రద్దుచేయడం వల్ల మాకెలాంటి(వీఆర్ఏ, వీఆర్వో) ఇబ్బంది లేదు. ఉన్న ఉద్యోగాలు ఎక్కడికి పోవు. కానీ వ్యవస్థ రద్దుతో ప్రజలకు, రైతులు, సమాజానికి జరిగే నష్టం అంతా ఇంతాకాదు. వ్యవస్థలో లోపాలుంటే సరిచేయాలే తప్ప రద్దుచేయడం పరిష్కారం కాబోదు' అని గుర్తు చేశారు. పాలనను ప్రజలకు చేరువ చేయాలని జిల్లాలు, డివిజన్లు, మండలాలు ఏర్పాటు చేసి, ప్రజల వద్దే ఉన్న గ్రామ రెవెన్యూ వ్యవస్థను రద్దు చేయాలనుకోవడం తొందరపాటు చర్యేనని ఆక్షేపించారు. ఈ నిర్ణయం వెనక్కితీసుకోకపోతే ఉద్యమాలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వి.లచ్చిరెడ్డి, గౌతమ్‌కుమార్(తెలంగాణ తహసీల్దార్ సంఘం), బాణాల రాంరెడ్డి, సత్యనారాయణరెడ్డి, గోల్కొండ సతీష్(తెలంగాణ వీఆర్వోల సంఘం), రాములు, ఈశ్వర్, శివరాం(తెలంగాణ వీఆర్ఏల సంఘం) పాల్గొన్నారు. మరోవైపు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, భూపరిపాలన ప్రధాన కమిషనర్(సీసీఎల్ఏ) ఇన్‌చార్జి ఎస్పీ సింగ్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించాలని నిర్ణయించారు. ఆ తర్వాత ప్రభుత్వ నిర్ణయాన్ని బట్టే తదుపరి కార్యాచరణ ప్రకటించాలని సంఘాలు నిర్ణయించాయి. మరోవైపు తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్(ట్రెసా) అధ్యక్షుడు శివశంకర్, తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గరికపాటి ఉపేందర్‌రావుల నేతృత్వంలో మరో సమావేశం జరిగింది.

నెలలో సమూల ప్రక్షాళన

- మా బలాలు, బలహీనతలు తెలుసు
- ముందు ఇల్లు బాగు చేసుకుంటాం
- ఆ తర్వాత కేసీఆర్‌పై యుద్ధం చేస్తాం
- ఉత్తమ్.. సుప్రీం కెప్టెన్..!!
- ఎవరేమన్నా ఆయన మాటే ఫైనల్
- ఎన్నికల వరకు రాహుల్ సందేశ్ యాత్రలు: కుంతియా


గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి కుంతియా, ఉత్తమ్

హైదరాబాద్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): "మా పార్టీ బలాలేమిటో, బలహీనతలేమిటో నాకు తెలుసు. నేను దిగ్విజయ్ సింగ్ కింద పని చేశాను. రాష్ట్రాన్ని మూడేళ్లుగా చూస్తున్నాను. పార్టీని గాడిలో పెట్టేందుకు వచ్చా. సొంత ఇంటిని చక్కబెట్టుకునే పని మొదలుపెట్టాం. నెల రోజుల్లో సమూల ప్రక్షాళన చేస్తాం. సమన్వయ కమిటీని కూడా పూర్తిగా కుదించేస్తాం. మా పోరాటం కేసీఆర్‌పై కాదు. పాలసీలపైనే" అని ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి రామచంద్ర కుంతియా అన్నారు. పార్టీ అనుబంధ సంఘాల సమావేశాల అనంతరం ఆయన సోమవారం మీడియాతో ముచ్చటించారు. "తెలంగాణను టీఆర్ఎస్ మా నుంచి లాక్కుంది. తెలంగాణకు కాంగ్రెస్ సుముఖంగా లేదన్న దురభిప్రాయం జనంలో ఏర్పడింది. కాంగ్రెస్‌లో టీఆర్ఎస్ విలీనం, పొత్తు వార్తలు మరింత గందరగోళాన్ని రేపాయి. అందుకే ప్రత్యేక రాష్ట్రం ఇచ్చినా ఎన్నికల్లో గెలువలేకపోయాం. టీఆర్ఎస్ హామీలు కూడా ప్రజల్ని ఆకర్షించాయి. గెలిచిన తర్వాత వాటిని మరిచిపోయింది. ప్రజలు వాస్తవాలు గ్రహిస్తున్నారు. ప్రజలు మా వైపు చూస్తున్నరనడానికి సంగారెడ్డి సభ సక్సెసే నిదర్శనం" అని విశ్లేషించారు. అన్ని స్థాయిల్లో నేతల మధ్య విబేధాలు పరిష్కరిస్తామన్నారు. తెలంగాణలో ప్రతీ మండలాన్ని సందర్శించి ప్రజల కష్టాలు వింటామని, తమ సిద్ధాంతాలు వివరిస్తామన్నారు. రాహుల్ సందేశ్ యాత్రలను ఎన్నికల వరకు కొనసాగిస్తామన్నారు. పార్టీలో సుప్రీం కెప్టెన్ ఉత్తమ్ అని, ఎవరేం మాట్లాడినా ఆయన మాటే ఫైనల్ అని, ఎవరైనా ఆయనను సంప్రదించే పనులు చేయాలన్నారు. సమన్వయ కమిటీలో 31 మంది సభ్యులున్నారని, ఉమ్మడి రాష్ట్రంలోనూ 10కి మించి ఉండేది కాదన్నారు. అందుకే సంఖ్యను తగ్గించాలని భావిస్తున్నామన్నారు. పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను ఎన్నికలకు 6 నెలల ముందే ప్రకటిస్తామన్నారు. కాగా, రాష్ట్రంలో 3 రోజుల పర్యటన అనంతరం కుంతియా రాత్రి భువనేశ్వర్ వెళ్లారు. వెళ్లే ముందు వైరల్ జ్వరంతో బాధపడుతున్న ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎంపీ వి.హనుమంతరావును పరామర్శించారు. నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగేలా తాను 30వ తేదీ నుంచి దీక్షకు పూనుకుంటానని, హైకమాండ్‌తో మాట్లాడి అనుమతి ఇప్పించాలని తనను పరామర్శించేందుకు వచ్చిన కుంతియాకు వీహెచ్ విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. కాగా, అనుబంధ సంఘాలే పార్టీకి బలమని, అంతా కలిసికట్టుగా సమన్వయంతో ముందుకు సాగాలని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

పాక్షికంగా జమిలి ఎన్నికలు?

(మొదటి పేజీ తరువాయి)

కలిపి లోక్‌సభ ఎన్నికలను నిర్వహిస్తే ఎలా ఉంటుందన్న దానిపై మోదీ రాజ్యాంగ నిపుణులతో చర్చలు జరుపుతున్నారు. 2018 నవంబర్-డిసెంబర్‌లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో బీజేపీ ప్రభుత్వాలున్నాయి. ఈ నేపథ్యంలో 2019 ఏప్రిల్‌లో జరగాల్సిన లోక్‌సభ ఎన్నికలను ముందుకు జరిపి, 2018 నవంబర్‌లోనే ఈ నాలుగు రాష్ట్రాలతో కలిపి నిర్వహిస్తే ఎలా ఉంటుందన్న దానిపై పార్టీ సీనియర్ నేతల అభిప్రాయాలను మోదీ అడిగి తెలుసుకుంటున్నారు. సంఘ్ మేధోవర్గం కూడా మోదీ ప్రతిపాదనపై నిపుణులతో చర్చలు జరుపుతోంది. పీఎంవోకు చెందిన కార్యదర్శులు కొంత మంది రాజ్యాంగ నిపుణుడు, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ కశ్యప్‌తో దీనిపై చర్చించారు. ఆరు నెలల ముందు ఎన్నికలు నిర్వహించడానికి రాజ్యాంగం వీలు కల్పిస్తున్నందున ఎటువంటి సమస్యా తలెత్తబోదని సుభాష్ సలహా ఇచ్చారు. 2014లో లోక్‌సభతో పాటు ఏపీ, తెలంగాణ, ఒడిసా, సిక్కిం అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరిగాయి. ఈ నాలుగు రాష్ట్రాలు కూడా ముందస్తుకు సిద్ధపడితే మొత్తం 8 రాష్ట్రాలతో పాక్షికంగా జమిలి ఎన్నికలు నిర్వహించవచ్చని మోదీ భావిస్తున్నారు. అవసరమైతే బీజేపీ అధికారంలో ఉన్న మిగతా రాష్ట్రాలైన మహారాష్ట్ర, హర్యానా, బిహార్, ఉత్తరాఖండ్‌లలో కూడా ముందస్తు నిర్వహించాలని మోదీ-షా ద్వయం యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయంపై ముఖ్యమంత్రులతో సమావేశం కావాలని మోదీ నిర్ణయించారు. త్వరలో టీమిండియా సమావేశాన్ని ఏర్పాటు చేసి జమిలి ఎన్నికల గురించే ప్రధానంగా చర్చించాలని ఇప్పటికే ఆయన పీఎంవో అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు సమాచారం. మరి మోదీ జమిలి ఎన్నికల ఆలోచనకు ఎంతమంది ముఖ్యమంత్రులు ఓటేస్తారో చూడాలి.

పనిబట్టారు!

(మొదటి పేజీ తరువాయి)

సిఫారసు చేసింది. కేంద్రం మొదటి రెండేళ్లు ఇదే సూత్రాన్ని పాటించింది. అనంతరం, కేంద్ర కేబినెట్ సెక్రటరీ నేతృత్వంలో ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. అనుమానం వచ్చిన ఉద్యోగుల సర్వీసు రికార్డ్‌ను ఈ విభాగం నిశితంగా పరిశీలిస్తోంది. సీబీఐ, ఐటీ, ఇతర కీలక సంస్థల నుంచి నివేదికలు తెప్పించుకుంటోంది. ఇలా వచ్చిన సమాచారం ఆధారంగా అధికారులను గ్రూప్ ఏ, బీ, సీలుగా విభజిస్తోంది. గ్రూప్-ఏలో పనితీరు మరీ అధ్వానంగా ఉన్నవారు ఉన్నారు. వీరిని తక్షణమే ఇంటికి పంపిస్తోంది. గ్రూప్ బీలో పనితీరు బాగాలేకపోవడంతోపాటు అవినీతి ఆరోపణలు, సర్వీసు అభియోగాలు ఉన్న వారిని చేరుస్తోంది. వారిని డిస్మిస్ చేయడం లేదా నిర్బంధ పదవీ విరమణ కింద ఇంటికి పంపిస్తోంది. గత రెండున్నరేళ్లలో ఇలా 129 మందిని సాగనంపింది. ఈ సంఖ్యను సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వమే ప్రకటించింది. గ్రూప్-ఏలో 34,451 మంది పనితీరును స్కానింగ్ చేసింది. వారిలో 99 మంది పనితీరు అధ్వానంగా ఉండటంతో ఇంటికి పంపింది. వీరిలో ఎక్కువమందిని నిర్బంధ పదవీ విరమణ (ఫోర్సిబుల్ రిటైర్‌మెంట్) చేయిస్తే, కొందరిని సర్వీసు నుంచి డిస్మిస్ (పూర్తిస్థాయి తొలగింపు) చేసింది. గ్రూప్-బీలో 42,521 మంది అధికారులు పరిశీలనలో ఉన్నారు. వీరిలో 30 మంది ఇప్పటికే డిస్మిస్‌నకు గురయ్యారు. రికార్డుల పరిశీలన ఇంకా ముగియలేదని కేంద్రం చెబుతోంది. "సర్వీసు రికార్డుల పరిశీలన కొనసాగుతోంది. అది నిరంతరం కొనసాగుతుంది. చర్యలు కొనసాగుతాయి" అని కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ స్పష్టం చేశారు. అంటే, వేటు పడే వారి సంఖ్య రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశం ఉందన్నమాట. ఉద్యోగ నిర్వహణ, సర్వీసులో అలసత్వం, అవినీతిని క్షమించేది లేదని, ఇలాంటి వారిని ఒక్క నిమిషం కూడా కొనసాగించడానికి వీల్లేదని కేంద్రం కంకణం కట్టుకుంది. జీరో టాలరెన్స్ విధానం కింద అవినీతి నిర్మూలనతోపాటు పౌరులకు ఉత్తమ ప్రభుత్వ సేవలు అందిచడమే తమ ధ్యేయమని కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ ఏడాది జనవరిలో ఓ సీనియర్ ఐఏఎస్ అధికారిని ఉద్యోగం నుంచి తొలగించింది. సరిగ్గా పనిచేయడం లేదన్న కారణంతోనే ఆయనను సాగనంపింది. ఛత్తీస్‌గఢ్‌లోనే సీబీఐ కేసులో ఉన్న సీనియర్ ఐఏఎస్‌ను ఇంటికి పంపింది. పనితీరు సరిగ్గా లేదన్న కారణంపైనే ముఖ్య కార్యదర్శి స్థాయిలోని ఇద్దరు ఐఏఎస్‌లను నిర్బంధ పదవీ విరమణ కింద వేటు వేసింది. ఇదే కారణంతో సరిగ్గా రెండు రోజుల కిందట కూడా కేంద్ర హోం శాఖ ఇద్దరు సీనియర్ ఐపీఎస్‌పై వేటు వేసింది.

105 మంది రెవెన్యూ అధికారులపై కొరడా

కేంద్ర సర్కారులో అఖిల భారత సర్వీసుతోపాటు రెవెన్యూ అధికారుల దర్పం చాలా పెద్దదే. వారికి తిరుగుండదన్న పేరు కూడా ఉంది. అయితే, కేంద్రం కూడా వారి విషయంలో తిరుగులేని చర్యలను చేపట్టింది. వేటు పడిన వారిలో రెవెన్యూ వారే ఎక్కువ ఉండడం గమనార్హం. అవినీతికి అలవాటు పడ్డారన్న అభియోగాలపై 33 మంది రెవెన్యూ అధికారులను నిర్బంధ పదవీ విరమణ చేయించారు. వీరిలో ఆదాయ పన్ను శాఖ కమిషనర్ స్థాయి అధికారి కూడా ఉన్నారు. మరో 72 మందిని డిస్మిస్ చేశారు. వీరిపై గడిచిన కొన్నేళ్లుగా అభియోగాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఒక్క కలం పోటుతో వారిని డిస్మిస్ చేశారు. కేంద్రం రెండున్నరేళ్లలో వేటు వేసిన 129 మందిలో 105 మంది రెవెన్యూ అధికారులే ఉన్నారు. నిర్బంధ పదవీ విరమణ చేసిన వారిలో ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ అధికారులు కూడా ఉన్నారు. ఈ విషయాన్ని ప్రధాన మంత్రి కార్యాలయ మంత్రి (స్టేట్) జయంత్ సిన్హా తాజాగా ట్విటర్ వేదికగా వెల్లడించారు.

అవినీతి ఆరోపణలుంటే అంతే సంగతులు

సర్కారీ ఉద్యోగం అంటే ఇంటికొచ్చిన కొత్త అల్లుడిలా అనుకుంటే నడవదిక. జీతం తీసుకుంటున్నందుకు తగ్గ పనిచేసి తీరాల్సిందే. ఒక్కసారి ఉద్యోగంలో చేరితే నన్నెవరూ పీకలేరు అన్న ధోరణితో కాళ్లు బార్లాజాపి కూర్చుంటే ఈడ్చి పడేస్తోంది కేంద్ర సర్కారు. అటెండర్ మొదలు ఐఏఎస్ వరకు ఎవరైనా సరే కష్టపడి పనిచేస్తేనే కొలువులో ఉంటారు. తేడా వస్తే ఇంట్లో విశ్రాంతి తీసుకోవాల్సిందే. ఈ మేరకు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పనితీరును చాలా నిశితంగా పరిశీలిస్తోంది. తప్పులు తేలితే క్షణం ఆలస్యం చేయకుండా వేటు వేస్తోంది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఐఏఎస్ జంట అరవింద్-తనూ జోషీలను ప్రభుత్వం ఉద్యోగం నుంచి తొలగించింది. కొంత కాలం తర్వాత వారి ఇంటిపై ఆదాయ పన్ను శాఖ అధికారులు దాడి చేయగా 350 కోట్ల ఆస్తులు వెలుగు చూశాయి. రూ.3 కోట్ల నగదును ఐటీ విభాగం స్వాధీనం చేసుకొంది. దాంతో నాడు కేంద్రం తీసుకున్న నిర్ణయం, దాని వెనుక ఉన్న కారణాలు చాలా సహేతుకమైనవని ఐటీ దాడుల రూపంలో స్పష్టమైంది. ఇక, 1991 అరుణాచల్‌ప్రదేశ్ కేడర్‌కు చెందిన కె.నరసింహ అనే ఐఏఎస్‌ను ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండానే నిర్బంధ పదవీ విరమణ కింద ఇంటికి పంపింది. సరిగ్గా పనిచేయడం లేదన్న కారణంతోపాటు తీవ్ర అవినీతి ఆరోపణలు ఉండటమే ఇందుకు కారణం. అఖిల భారత సర్వీసు రూల్స్-1958లోని రూల్స్ 16(3) కింద కేంద్రం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఇంటికి పంపించినందుకు రెండు నెలల వేతనం అదనంగా చెల్లించారని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.


కొత్తగా చేరే వారిపైనా

ఉద్యోగుల సర్వీసు రికార్డుల పరిశీలన విధానాలను కేంద్రం మార్చి వేసింది. ఇప్పటి వరకు ఉన్న విధానం ప్రకారం, ఉద్యోగంలో చేరిన మొదటి 15 ఏళ్ల తర్వాతే సర్వీసు రికార్డుల సమీక్ష ఉండేది. ఆ తర్వాత మరోసారి అంటే 25 ఏళ్లకు సమీక్ష ఉంటుంది. ఇప్పుడు వీటిని మార్చారు. ఉద్యోగంలో చేరిన మొదటి ఐదేళ్ల నుంచే సర్వీసు సమీక్ష ఉండనుంది. అంటే ఇంతకు ముందు కేంద్రం జారీ చేసినట్లు 50 ఏళ్లు పైబడిన వారి సర్వీసు రికార్డుల సమీక్ష అన్నది ఇప్పుడు పాత విషయం. ఐదేళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న వారు కూడా స్కానింగ్ పరిధిలోకి వచ్చేశారు.



సమాజం గురించీ ఆలోచించాలి

ప్రతి ఒక్కరూ తమ కుటుంబం గురించి ఆలోచించడం సహజమేనని, సమాజం గురించి కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. బాధ్యతగానే కాకుండా నిస్వార్థంగా దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశం పట్ల నిస్వార్థ ప్రేమ, వాత్సల్యం ఉండాలన్నారు. 2500ఏళ్ల క్రితం గౌతమబుద్ధుడు చెప్పినట్లు.. ప్రతి ఒక్కరూ ఒక దివిటీలాగా వెలుగు చూపాలన్న ఆయన బోధనలను అందరూ పాటిస్తే దేశంలోని 125 కోట్ల మంది నవభారత నిర్మాణానికి మార్గదర్శకులు కావొచ్చన్నారు.



కలిసి సాగుదాం

నవభారతం సాధిద్దాం.. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్



న్యూఢిల్లీ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 2022 నాటికి 75 ఏళ్లు అవుతుందని.. అప్పటికల్లా నవభారతాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఫలాలు సమాజంలోని అట్టడుగున్న వారందరికీ చేరినప్పుడే లక్ష్యాన్ని సాధించినట్లని పేర్కొన్నారు. రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత .. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ ప్రజలను ఉద్దేశించి తొలిసారి ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం విజయవంతమవడానికి ప్రజలు భాగస్వామ్యులు కావాలన్నారు. దేశంలోని ప్రతి ఒక్క కుటుంబానికి ఇళ్లు, విద్యుత్, మంచి రోడ్లు, మెరుగైన రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయడమే నవభారత నిర్మాణంలో భాగమని అన్నారు. అలా ఏర్పడే నవభారతం కరుణతో కూడిన సమాజం కావాలని, వెనుకబడిన వర్గాలైన ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. నవ భారతంలో లింగ, మతపరమైన వివక్ష లేని సమీకృత సమాజం ఉండాలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రజల్లో తాదాత్మ్యత, సామాజిక సేవ, నిస్వార్థంగా సేవ చేసే గుణాలే భారతదేశ ఆత్మ అని ఆయన అన్నారు. పేద ప్రజలకు నిరాడంబరంగా సేవ చేస్తున్న ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు ఎంతోమంది ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్, మరుగుదొడ్ల నిర్మాణం, భేటీ బచావో, భేటీ పడావో లాంటి పథకాలన్నీ విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని కోరారు. ప్రభుత్వాలు చట్టాలను, పథకాలను రూపొందించడం మాత్రమే చేయగలవని, వాటిని సక్రమంగా వినియోగించుకోవాల్సిన బాధ్యత పౌరులందరిదీ అని అన్నారు. ప్రతి ఒక్కరూ చట్టానికి బద్ధులై మెరుగైన సమాజాన్ని రూపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఒకే పన్ను, ఒకే దేశం నినాదంతో ప్రవేశపెట్టిన జీఎస్టీ వల్ల మంచి ఫలితాలు అందుతాయని, పెద్ద నోట్ల రద్దు సమయంలో ప్రజలు చూపిన ఓర్పు.. ప్రభుత్వంపై వారు పెట్టుకున్న నమ్మకానికి నిదర్శనమని, నల్లధనం నిర్మూలనకు వారిచ్చిన చేయూత అని అన్నారు. ఎందరో త్యాగధనుల ప్రాణత్యాగాల వల్ల సిద్ధించిన స్వతంత్ర భారతావనిని అభివృద్ధి చేసి ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో వారి ఆశయాలకు అనుగుణంగా భారతదేశాన్ని తీర్చిదిద్దుకోవడమే కాకుండా ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.

అదంతా గతం.. కానీ..

"నా చిన్నప్పుడు గ్రామాల్లో ఎవరింట్లో అయినా పెళ్లి అయితే అందరూ ఒకటయ్యేవారు. తమ ఇంట్లోని వారికే పెళ్లి అవుతోందన్నట్లుగా పనులు చక్కబెట్టేవారు. కులమతాలకు అతీతంగా.. ఊళ్లో ఉన్నవాళ్లంతా పెళ్లివారికి అన్ని పనుల్లో సాయం చేసేవారు. బాధ్యతలను అందరూ పంచుకునేవారు. పెళ్లివారింటికి వచ్చిన అతిథులకు గ్రామంలోని వారంతా మర్యాదలు చేసేవారు. ఒకరు కూరగాయలు పంపితే, మరొకరు ధాన్యం పంపేవారు. ఇలా అందరూ తలో చేయి వేసేవారు. ఇలా ఒకరికొకరు తోటివారికి సాయం చేసుకోవడం వల్ల.. ఎవరికి కష్టం వచ్చినా దాన్ని తమ కష్టంగా భావించే తత్వం ఉండేది. ఏ ఒక్కరి సంతోషమైనా గ్రామస్థులందరి సంతోషంగా మారేది. కానీ ఇప్పుడు పెద్ద పెద్ద నగరాల్లో మన పక్కనే ఉంటున్న వారు ఎవరో కూడా మనకు తెలియదు. గ్రామాల్లో అయినా, నగరాల్లో అయినా గతంలో ఉన్న బంధాలు, అనుబంధాలను మళ్లీ పునరుద్ధరించుకోవడం నేటి సమాజానికి ఎంతో అవసరం. కలిసికట్టుగా ముందుకు సాగినప్పుడే దేన్నైనా సాధించగలం" అని రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. సాంకేతికతను అలవాటు చేసుకోవాలని.. దరిద్రాన్ని తరిమికొట్టడానికి దాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. పేదరికంతో నవభారతాన్ని సాధించలేమన్నారు.

సాయుధ బలగాలకు సాహస పురస్కారాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 14: భారత 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సైనిక, అర్ధ సైనిక బలగాల్లో 112 మందికి సాహస పురస్కారాలు అందజేసేందుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదం తెలిపారు. వీటిలో 5 కీర్తి చక్ర, 17 శౌర్య చక్ర, 85 సేనా, 3 నౌ సేనా, 2 వాయు సేన పతకాలు ఉన్నాయి. శౌర్య పరాక్రమాలకు మారుపేరుగా నిలిచిన మేజర్ ప్రీతమ్ సింగ్ కున్వర్, కమాండెంట్ చేతన్ కుమార్ చీతాకు, దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన హవల్దార్ గిరిస్ గురంగ్, మేజర్ డేవిడ్ మన్‌లున్, కమాండెంట్ ప్రమోద్ కుమార్‌కు కీర్తిచక్ర పతకాలను ప్రకటించారు.

9 బుల్లెట్లు దిగినా..



ఒంట్లో ఒక్కొక్కటిగా బుల్లెట్లు దిగుతున్నాయి. తల నుంచి కాళ్ల వరకు రక్తం ఉబికివస్తోంది. అయినా ఆ ధీశాలి రెప్ప పడలేదు. చూపుల్లో తీక్షణత తగ్గలేదు. ఆ కళ్లు చింతనిప్పుల్లా మారి ఉగ్రవాదులను వేటాడుతూ ఉన్నాయి. దేశ రక్షణలో ప్రాణాలను సైతం లెక్కచేయని ఆ గుండె ధైర్యం పేరు చేతన్ కుమార్ చీతా. ఫిబ్రవరి 14న కశ్మీర్‌లోనిఇ బందిపొరా ప్రాంతంలోని హాజిన్‌లో ఎన్‌కౌంటర్ జరిగింది. ముగ్గురు సైనికులు అమరులయ్యారు. ఆ రోజు చీతా ప్రాణాలకు తెగించి ఉగ్రవాదులను ఎదుర్కొన్నారు. తలతో సహా చీతా ఒంట్లోకి తొమ్మిది బుల్లెట్లు దూసుకుపోయాయి. సుమారు రెండు నెలల పాటు కోమాలోకి వెళ్లిపోయిన ఆయన గత ఏప్రిల్‌లో కోలుకున్నారు. ఉగ్రవాదులతోనే కాదు.. మృత్యువుతోనూ పోరాడి గెలిచిన చీతా చెదరని స్ఫూర్తిగా నిలిచారు.

చెక్కు చెదరని 'తొలి పంద్రాగస్టు' పతాకం!



సెయింట్ జార్జికోటలో ఉంచిన 70 ఏళ్ల నాటి జాతీయ పతాకం


చెన్నై, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): తొలి వేడుక ఎప్పటికీ చిరస్మరణీయం!! ఎందరో యోధుల త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యాన్ని దేశమంతా ఎంతో వేడుకగా జరుపుకొంది. 1947 ఆగస్టు 15న నింగి నిండుగా రెపరెపలాడిన త్రివర్ణ పతాకాన్ని చెక్కు చెదరకుండా దాచింది మన భారత ప్రభుత్వం. చెన్నైలోని సెయింట్ జార్జి కోట వద్ద ఎగురవేసిన ఈ జెండాను కోట మ్యూజియంలో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) భద్రపరిచింది. 2013 జనవరి 26వ తేదీ నుంచి ప్రజల సందర్శనార్థం అందుబాటులో ఉంచింది. జెండా ఏ మాత్రం దెబ్బతినకుండా సలికా జెల్స్ మధ్య అద్దాల పెట్టెలో భద్రపరిచింది.

మదర్సాలలో స్వాతంత్ర్యవేడుకల చిత్రీకరణ

యూపీ సర్కారు ఆదేశం.. ఇదే తొలిసారి

లఖ్‌నవ్, ఆగస్టు 14: మదర్సాలలో(ఇస్లామిక్ స్కూళ్లు) స్వాతంత్ర్య వేడుకలను వీడియో/ఫొటోలు తీయాలని ఉత్తరప్రదేశ్ సర్కారు ఆదేశించింది. త్రివర్ణ పతాకం ఎగరేయడం, జాతీయగీతాలాపన, స్వాతంత్ర్య సమరయోధులు, అమరులకు నివాళి అర్పించడం తదితర కార్యక్రమాలను చిత్రీకరించాలంటూ యూపీ మైనారిటీ శాఖ మంత్రి లక్ష్మీనారాయణన్ చౌధురి ఉత్తర్వులిచ్చారు. ఇలా చేయడం బహుశా ఇదే తొలిసారి! సర్కారు ఆదేశాలపై ముస్లిం మత గురువుల్లో మిశ్రమ స్పందన వ్యక్తమైంది.

ఊపిరి ఆగిపోతున్నా



మేజర్ డేవిడ్ మన్‌లున్- తన వాళ్లను కాపాడేందుకు మొదటి బుల్లెట్ దెబ్బ తానే తిన్నాడు. అయినా వెనకడుగు వేయలేదు. దెబ్బతిన్న బెబ్బులిలా ముందుకు ఉరికాడు. ప్రాణాలు పోతున్నా పోరాటం సాగించాడు. ఊపిరి ఆగేలోపు నలుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టాడు. ఆ రోజు నాగాలాండ్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు బయలుదేరిన బృందానికి మేజర్ డేవిడ్ సారథ్యం వహించాడు. బహుశా నాగా రెజిమెంట్‌లో అదే డేవిడ్ చివరి ఆపరేషన్ అయి ఉండేది. నేషనల్ సెక్యూరిటీ గార్డ్సు (ఎన్ఎస్‌జీ)కి ఎంపికయ్యాడు. ఇంటికి వెళ్లి కొన్ని రోజులు గడిపి.. ఢిల్లీలో శిక్షణకు వెళ్లాలి. ఇంటికి వస్తున్నాని అమ్మానాన్నలకు ఫోన్ చేసి చెప్పాడు. చెప్పినట్లే వెళ్లాడు కానీ ప్రాణాలతో కాదు. మణిపూర్‌కు చెందిన డేవిడ్ తండ్రి రిటైర్డ్ సుబేదార్ ఖమ్‌జలమ్. ఆయన అడుగుజాడల్లోనే నడిచిన డేవిడ్ పట్టుదలతో సైన్యంలో చేరి.. గుర్తింపు పొందాడు.

సీవీ ఆనంద్‌కు డబుల్ ధమాకా

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. సీవీ ఆనంద్‌ను ఈ పతకానికి ఎంపిక చేసింది. ఆయనతోపాటు మెట్రో రైల్ అడిషనల్ డీసీపీ ఎ.బాలకృష్ణ, హైదరాబాద్ హెడ్‌క్వార్టర్స్ జాయింట్ పోలీస్ కమిషనర్ ఎం.శివప్రసాద్‌లకు కూడా పీపీఎంలను ప్రకటించింది. వీరే కాకుండా పోలీసు శాఖలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మరో 11 మంది అధికారులు, సిబ్బందికి ఇండియన్ పోలీస్ మెడల్ (ఐపీఎం)ను ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ పతకాలు సాధించిన అధికారులు, సిబ్బందికి డీజీపీ అనురాగ్ శర్మ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని డీజీపీ సూచించారు.

ఒకేసారి రెండు అవార్డులు

ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్‌ను ఏకకాలంలో రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులు వరించాయి. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పీపీఎంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించనుంది. అఖిల భారత సర్వీసు అధికారులను తొలిసారిగా సత్కరిస్తున్న తెలంగాణ రాష్ట్రం.. ఇందుకు నలుగురు అధికారులను ఎంపిక చేసింది. వీరిలో ఆనంద్‌తోపాటు మరో ఐపీఎస్ అధికారి ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్, ఐఏఎస్ అధికారిణి వాకాటి కరుణ, ఐఎఫ్ఎస్ అధికారి షఫియుల్లా ఉన్నారు. మంగళవారం గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం కేసీఆర్ వీరిని అవార్డుతో సత్కరించనున్నారు. కాగా పోలీసు శాఖలో సిన్సియర్ అధికారిగా గుర్తింపు పొందిన ఆనంద్‌ను ఏడాది క్రితం సీఎం కేసీఆర్ పౌరసరఫరాల సంస్థ కమిషనర్‌గా నియమించారు. ఏడాది కాలంలో ఆనంద్ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలతో పౌరసరఫరాల సంస్థ కార్యకలాపాలు గాడిలో పడ్డాయి. దీంతో ప్రభుత్వానికి సుమారు వెయ్యి కోట్ల ఆదాయం వచ్చింది. ఆయన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేసింది. ఇక సీనియర్ ఐఏఎస్ అధికారిణి, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వాకాటి కరుణ.. కేసీఆర్ కిట్స్ పథకాన్ని విజయవంతం చేయడంలో, ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరును మెరుగుపరచడంలో విశేష కృషి చేయడం ద్వారా అవార్డుకు ఎంపికయ్యారు. ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్.. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శిగా గురుకులాలను శిఖరస్థాయిలో నడుపుతూ గుర్తింపు పొందారు. కాగా షఫియుల్లా.. మైనారిటీ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి, మైనారిటీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆ సంస్థలను సమర్థవంతంగా నడిపిస్తూ ముందుకు తీసుకెళ్తున్నారు.

సీనియర్ అధికారి

శివప్రసాద్‌కు గౌరవం

ప్రతిష్ఠాత్మక రాష్ట్రపతి పోలీస్ మెడల్‌కు ఎంపికైన ఎం.శివప్రసాద్‌కు సీనియర్ అధికారిగా తగిన గౌరవం లభించింది. 1990లో డీఎస్పీగా ఎంపికవడం ద్వారా పోలీసు శాఖలో అడుగుపెట్టిన శివప్రసాద్.. పాతికేళ్లుగా వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించి శాంతి భద్రతల నిర్వహణ, పరిపాలన విభాగాల్లో సమర్థత చాటుకున్నారు. 1995లో అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది.. ఆ తరువాత 1998-2004 వరకు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్లు సి.రంగరాజన్, సుర్జీత్‌సింగ్ బర్నాలా వద్ద ఏడీసీగా విధులు నిర్వర్తించారు. హైదరాబాద్, సైబరాబాద్ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాల్లో పనిచేశారు. 2013లో డీఐజీగా పదోన్నతి పొందారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ జాయింట్ సీపీగా పనిచేశారు.



కాజీపేట ఏఎస్పై మహేందర్

ఏసీబీ డీఎస్పీ ప్రభాకర్

ఇండియన్ పోలీస్ మెడల్ సాధించిన వారు..

పేరు	హోదా
జె.నర్సయ్య	ఏసీపీ చిక్కడపల్లి
ఎం.ప్రభాకర్	డీఎస్పీ ఏసీబీ
ఆర్.జగదీశ్వర్ రెడ్డి	డీఎస్పీ ఇంటెలిజెన్స్
పి.గిరిరాజు	ఏసీపీ సిటీ ట్రైనింగ్ సెంటర్, హైదరాబాద్.
టీఆర్ రాజేశ్వర్ లక్ష్మి	ఇన్‌స్పెక్టర్, సీఐ సెల్
పి.భూపాల్ రెడ్డి	ఆర్ఐ (గ్రేహౌండ్స్)
బి.మహేందర్	ఏఎస్పై వరంగల్ సిటీ
టి.ప్రభాకర్	ఏఆర్ ఎస్పై, 17వ బెటాలియన్, కరీంనగర్
ఎం.రఘుపతిరావు	హెడ్‌కానిస్టేబుల్, ఇంటెలిజెన్స్
మహ్మద్ ఖైరుద్దీన్	హెడ్ కానిస్టేబుల్, సీపీఎల్ అంబర్‌పేట్.
పి.జీవానందం	హెడ్‌కానిస్టేబుల్, సీఐ సెల్



పెద్దపల్లిలో 20 వేల జాతీయ జెండాలతో మహా ర్యాలీ

స్వాతంత్ర దినోత్సవ సంబురాలను పురస్కరించుకొని సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో 20 వేల జాతీయ జెండాలతో భారీ ర్యాలీ చేపట్టారు. జూనియర్ కాలేజీ మైదానంలో భారతదేశ చిత్రపటం ఆకృతిలో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఆయా కార్యక్రమాలకు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు దక్కింది. ఈ సందర్భంగాఆ సంస్థ ప్రతినిధి జ్యోతి సర్టిఫికెట్‌తో పాటు గోల్డ్ మెడల్‌ను సీపీ దుగ్గల్, డీసీపీ విజయేందర్‌రెడ్డి, ఏసీపీ సింధూశర్మకు అందజేశారు.

– పెద్దపల్లి, ఆంధ్రజ్యోతి

97 మంది ఉద్యోగులకు ప్రోత్సాహకాలు

హైదరాబాద్, ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): పంద్రాగస్టు సందర్భంగా అన్ని జిల్లాలతో పాటు సచివాలయం, హెచ్‌వోడీల్లో పని చేస్తున్న 97 మంది ఉద్యోగులు 'స్టేట్ ఎంప్లాయీస్ ఇన్సెంటివ్ స్కీమ్' కింద అవార్డులకు ఎంపికయ్యారు. ఈ మేరకు సాధారణ పరిపాలనశాఖ (జీపీఎంఅండ్ఏఆర్) ముఖ్య కార్యదర్శి శాలినీ మిశ్రా సోమవారం జీవో నంబర్ 1747ను జారీ చేశారు. వీరిలో 12 మందికి నగదు పురస్కారాలు... అందరికీ ప్రశంసాపత్రాల తోపాటు ఇంక్రిమెంట్ ఇవ్వనున్నారు. అలాగే, సర్వీస్ రిజిస్టర్‌లో వీరి సేవలను పొందుపరచాలని ప్రభుత్వం నిర్దేశించింది.

అవార్డులు జిల్లాల వారీగా...

ఆదిలాబాద్: ఎ.వివేక్(ఎంఏవో), మంత్రి నారాయణ(జమేదార్)

భద్రాద్రికొత్తగూడెం: వేణుగోపాలరావు(పశు వైద్యాధికారి), డేవిడ్‌రాజు(గణాంకాధికారి), షేక్‌అష్వాక్‌అలీ(సీనియర్‌అసిస్టెంట్), రమేష్ (బీట్‌ఆఫీసర్)

హైదరాబాద్: గాజర్ల రమేష్(డీఈవో), కె.చంద్రకళ(ఆర్డీవో), ఎంజీ.రహమని(గణాంకాధికారి), ఎన్.ప్రేమ్‌రాజ్(ఫైర్‌మెన్)

జగిత్యాల: గంటా నరేందర్(డిప్యూటీకలెక్టర్), సంతోష్‌కుమార్(పీఆర్‌ఈవో), నాగరాజు(సీనియర్‌అసిస్టెంట్), ముజాహిద్(ఆఫీస్ సబార్డినేట్)

జనగామ: బి.పద్మజ(సంక్షేమాధికారి), మహ్మద్ తహసీన్(హెచ్‌ఎం), చేపూరి మంజుల(లైవ్‌స్టాక్ అసిస్టెంట్)

జోగులాంబగద్వాల: సుభాష్‌నాయుడు(తహసీల్దార్), రవికుమార్(జూనియర్‌అసిస్టెంట్)

కామారెడ్డి: జి.చంద్రమోహన్‌రెడ్డి(డీఆర్‌డీవో), జె.బాలరాజు(డీటీ), ఎల్.శివకుమార్(ఉపగణాంకాధికారి), కె.గంగయ్య(ఆఫీస్ సబార్డినేట్)

కరీంనగర్: వి.శ్రీధర్(ఏడీ అగ్రికల్చర్), మహ్మద్ ఇబ్రహీం షాహీల్(సీనియర్ అసిస్టెంట్)

ఖమ్మం: రాయపూడి వరలక్ష్మి(సంక్షేమాధికారి), ఓ.రాము(అసిస్టెంట్ డైరెక్టర్), మదన్(ఫారెస్ట్ సెక్షన్‌ఆఫీసర్), రాజశేఖర్(ఆఫీస్ సబార్డినేట్)

కుమురంభీంఆసిఫాబాద్: కె.కృష్ణయ్య(చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్), సయ్యద్ మతీన్ అహ్మద్(ఏఈ), బిజ్జూరి కవిత(ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్)

మహబూబాబాద్: కిష్టాగౌడ్(డీఎఫ్‌వో), పేరాల సురేష్(ఉప గణాంకాధికారి)

మహబూబ్‌నగర్: బి.శ్రీనివాస్(ఈఈ), బి.పార్థసారధి(తహసీల్దార్), ఎం.జయమ్మ(స్టాఫ్ నర్సు), ఎన్.శ్రీశైలం(జూనియర్ అసిస్టెంట్)

మంచిర్యాల: బి.ప్రభాకర్(డీఎఫ్‌వో), కదారి అనిత(ఎఫ్ఆర్‌వో), కందుల త్రిపాఠి(జూనియర్ అసిస్టెంట్), ఎ.సుదర్శన్(ఆఫీస్ సబార్డినేట్)

మెదక్: ఎ.దినేష్‌కుమార్(డీఈఈ), జి.మదన్‌లాల్(సీనియర్ అసిస్టెంట్)

మేడ్చల్: వి.సురేష్‌మోహన్(డీపీవో), ఎం.సుధాకర్(డీఈఈ), యు.గోపాల్(డ్రైవర్). నాగర్‌కర్నూలు: కె.సుధాకర్(డీఎంహెచ్‌వో)

నల్గొండ: బి.కిషన్‌రావు(డిప్యూటీ కలెక్టర్), ఎర్రంశెట్టి జయప్రద(ఎంఏవో)

సూర్యాపేట: కె.ప్రద్యుమ్న(తహసీల్దార్), మర్రి వినయ్‌కుమార్(టైపిస్ట్), బానోతు స్వామి(వాచ్‌మెన్)

వికారాబాద్: పీడబ్ల్యూ.జాన్సన్(డీఆర్‌డీవో), మహ్మద్ ఆబిద్ అలీ(తహసీల్దార్)

వనపర్తి: పి.సుశీందర్‌రావు(డీఈవో), మద్దిరాల హరికృష్ణ(ఉప గణాంకాధికారి), సుగంధరాణి(స్టాఫ్ నర్సు), తిరుపతయ్య(వార్డెన్)

వరంగల్‌రూరల్: వై.శేఖర్‌రెడ్డి(డీఆర్‌డీవో), ధర్మపురి రవి(వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్), కె.ప్రకాష్(పంచాయతీ కార్యదర్శి)

వరంగల్ అర్బన్: ఆర్.శ్రావణ్‌కుమార్(డీటీ), ధర్మదేవ్(టెక్నికల్ ఆఫీసర్), ఎస్‌కే.హుస్సేన్(దఫేదార్)

యాదాద్రి భువనగిరి: పి.దాక్షాయని(సివిల్ అసిస్టెంట్ సర్జన్), కె.వెంకట్‌రెడ్డి(తహసీల్దార్), అతహర్ ఫర్వేజ్(ఎస్ఏ), కె.కిష్టయ్య(ఆఫీస్ సబార్డినేట్)

సచివాలయం: చిట్టిబాబు(డిప్యూటీసెక్రటరీ), వి.మహేందర్‌రావు(అసిస్టెంట్ సెక్షన్‌ఆఫీసర్), శంకర్‌కుమార్(పీఏ సీపీఆర్‌వో), దశరథ్(సైకిల్ ఆర్డర్లీ)

హెచ్‌వోడీ: మధుసూదన్(ఉస్మానియా మెడికల్‌కళాశాల), జహీరుద్దీన్(అసిస్టెంట్‌రిజిస్ట్రార్), సి.రమాదేవి(సూపరింటెండెంట్ పీసీసీఎఫ్), ఈఆర్.లింగం(ఆఫీస్ సబార్డినేట్)

28 మంది సీబీఐ అధికారులకు రాష్ట్రపతి పోలీస్ మెడల్స్

న్యూఢిల్లీ, ఆగస్టు14: హేతువాది నరేంద్ర దబోల్కర్ హత్య కేసును విజయవంతంగా ఛేదించిన కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారి నంద్‌కుమార్‌నాయర్‌తోపాటు మరో 27 మంది సీబీఐ అధికారులు పంద్రాగస్టు రోజున రాష్ట్రపతి నుంచి పతకాలు స్వీకరించనున్నారు. ఆశ్చర్యకరంగా ఈ ఏడాది రాష్ట్రపతి పోలీస్ మెడల్స్ అందుకుంటున్న వారంతా సీబీఐ అధికారులే కావడం గమనార్హం. ఈ జాబితాలో ఐపీఎస్ అధికారులెవరికీ చోటు దక్కలేదు.

అగ్నిమాపకశాఖలో ఇద్దరికి శౌర్య పతకాలు

- మరో ఇద్దరికి విశిష్ట సేవా పతకాలు

హైదరాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన తెలంగాణ అగ్నిమాపక శాఖ సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం శౌర్య పతకాలు ప్రకటించింది. ఫైర్‌మెన్ హమీల్‌పుర్ అర్జున్, వీరగోని సుధాకర్ శౌర్యపతకాలకు ఎంపికయ్యారు. కృష్ణా పుష్కరాల్లో ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడినందుకు సుధాకర్, బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేటు సంస్థలో జరిగిన అగ్నిప్రమాదంలో చిక్కుకున్న ఇద్దరిని రక్షించినందుకు అర్జున్‌ను శౌర్య పతకాలు వరించాయి. కాగా, అగ్నిమాపక శాఖలో పని చేస్తున్న స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజు, డ్రైవర్ ఆపరేటర్ కందిమల్ల వెంకటేశ్వర్లు విశిష్ట సేవా పతకాలకు ఎంపికయ్యారు.



అర్జున్ సుధాకర్
రాజు వెంకటేశ్వర్లు

1
విదేశాల్లో మూడు అంతకంటే ఎక్కువ టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయడం భారత్‌కు ఇది తొలిసారి. ఓవరాల్‌గా ఐదోది.

సొంతగడ్డపై మూడు అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల సిరీస్‌లో వైట్‌వాష్ కావడం లంకకు ఇది రెండోసారి. 2004లో ఆస్ట్రేలియా చేతిలో తొలిసారి ఇలా ఓడిపోయింది. మొత్తంగా ఆ జట్టుకిది ఆరో వైట్‌వాష్.

2
విదేశీ గడ్డపై టెస్టు సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు నెగ్గడం భారత్‌కు ఇది రెండోసారి. 1968లో న్యూజిలాండ్‌పై 3-1తో సిరీస్ గెలిచింది.

4
ఇన్నింగ్స్ తేడా విజయాల్లో భారత్‌కు ఇది నాలుగో అత్యుత్తమం. విదేశాల్లో రెండో బెస్ట్. లంకకు ఐదో పెద్ద ఇన్నింగ్స్ పరాజయం. స్వదేశంలో అతి పెద్ద ఓటముల్లో రెండోది.

ధోనీని దాటిన కోహ్లీ
భారత సారథి విరాట్ కోహ్లీ.. మాజీ కెప్టెన్ ధోనీని అధిగమించాడు. విదేశాల్లో అత్యధిక టెస్టులు నెగ్గిన భారత రెండో కెప్టెన్‌గా ధోనీ రికార్డును బద్దలు కొట్టాడు. శ్రీలంకతో మూడో టెస్టులో గెలుపు కెప్టెన్‌గా విరాట్‌కు ఏడో విజయం. దాంతో ఆరు విజయాలతో ఉన్న ధోనీని దాటి రెండో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో సౌరవ్ గంగూలీ 11 విజయాలతో అగ్రస్థానంలో ఉన్నాడు.



కోహ్లీ సేన శిఖరాన

- 3-0తో సిరీస్ క్లీన్‌స్వీప్
- విదేశాల్లో తొలిసారి ఈ ఘనత
- చెలరేగిన అశ్విన్, షమి
- ఇన్నింగ్స్ 171 పరుగుల తేడాతో లంక చిత్తు
- మూడ్రోజుల్లోనే ముగిసిన మూడో టెస్టు

భారత టెస్టు క్రికెట్‌లో సువర్ణాధ్యాయం..! 85 ఏళ్ల మన టెస్టు చరిత్రలో మునుపెవరికీ సాధ్యంకాని ఘనతను కోహ్లీసేన అలవోకగా అందుకుంది..! విదేశీ గడ్డపై మూడు అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల సిరీస్‌ను వైట్‌వాష్ చేసి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది..! శ్రీలంకతో సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసి దశాబ్దాలుగా ఊరిస్తున్న కలను నిజం చేసి సగర్వంగా నిలిచింది..! కృష్ణాష్టమి కానుకగా.. ఒక రోజు ముందుగానే స్వాతంత్ర్య వేడుకలు తెచ్చింది..! కపిల్‌దేవ్ తర్వాత అలాంటి పేస్ ఆల్‌రౌండర్ కోసం ఎదురు చూపులకు తెరదించుతూ.. ఈ సిరీస్‌తో హార్దిక్ పాండ్యా వెలుగులోకి రావడం బోనస్..! ఎంత గొప్ప ఆధిపత్యమో కోహ్లీ సేనది..! అసాధారణ బ్యాటింగ్.. పదునైన బౌలింగ్.. వంకపెట్టలేని ఫీల్డింగ్.. తిరుగులేని నాయకత్వం.. సమష్టి మంత్రం.. ఇలా ఆరంభం నుంచే ఒకటో నెంబర్ ఆటతో చెలరేగిపోయిన భారత్.. సిరీస్‌కు అద్భుతమైన ముగింపునిచ్చింది..!



ట్రోఫీతో కోహ్లీ

పల్లెకెలె: టెస్టుల్లో తమకు తిరుగేలేదని నెంబర్ వన్ టీమ్ భారత్ మరోసారి నిరూపించింది. అసాధారణ ఆటతో చెలరేగిపోయిన టీమిండియా.. శ్రీలంకను వారిగడ్డపై వైట్‌వాష్ చేసింది. మూడు రోజుల్లోనే ముగిసిన మూడో, ఆఖరి టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 171 పరుగుల తేడాతో లంకను మట్టికరిపించింది. ఫాలోఆన్‌లో 19/1 స్కోరుతో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన లంక 181 పరుగులకే కుప్పకూలి ఘోర ఓటమిని మూటగట్టుకుంది. అశ్విన్ (4/68) నాలుగు వికెట్లతో సత్తా చాటగా.. మహ్మద్ షమి (3/32), ఉమేష్ యాదవ్ (2/21), కుల్దీప్ (1/56) రాణించారు. నిరోషన్ డిక్‌వెలా (41) లంక జట్టులో టాప్ స్కోరర్. **హార్దిక్ పాండ్యా 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', శిఖర్ ధవన్ 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'** అవార్డులు అందుకున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 487 రన్స్ చేయగా, లంక 135 పరుగులకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. కాగా, ఇరు జట్ల మధ్య ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ ఆదివారం జరగనుంది.

అశ్విన్, షమి దెబ్బ..: సిరీస్ చివరి రోజు భారత బౌలింగ్ పదునును మరోసారి చూసే అవకాశం దక్కింది అభిమానులకు. ముఖ్యంగా అశ్విన్, షమి గొప్ప ప్రదర్శన చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో ఇద్దరూ కలిపి (43.3-12-100-7) ఏడు వికెట్లతో లంకను కూల్చేశారు. తొలి గంటలో ఈ ఇద్దరు నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసేశారు. ఓటమి ఖాయమే అయినా.. కొద్దో గొప్పో పోటీ ఇవ్వాలన్న లంక ఆశలను చిదిమేశారు. ఆతిథ్య జట్టు రెండో ఇన్నింగ్స్‌లో స్పెషలిస్ట్ బ్యాట్స్‌మన్ కరుణరత్నె (16)ను తన తొలి ఓవర్లోనే అవుట్ చేసిన అశ్విన్ భారత్‌కు అదిపోయే ఆరంభం ఇచ్చాడు. అశ్విన్ బంతిని తప్పుగా అంచనా వేసిన కరుణరత్నె స్లిప్‌లో రహానెకు చిక్కాడు. మరో ఎండ్‌లో అద్భుతమైన పేస్‌తో ప్రతీ బంతికి వికెట్ తీసేలా బౌలింగ్ చేశాడు షమి. అతని ధాటికి నిలువ లేకపోయిన నైట్ వాచ్‌మన్ పుష్పకుమార (1) 21వ ఓవర్లో కీపర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. రెండు ఓవర్ల తర్వాత లంకకు గట్టి దెబ్బ తగిలింది. షమి పదునైన ఇన్ స్వింగర్‌తో కుశాల్ మెండిస్ (12)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. దాంతో, ఉదయం తొలి 13 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయిన లంక 39/4తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో కెప్టెన్ చాందిమల్ (36), మాజీ సారథి మాథ్యూస్ (35) ప్రతిఘటించారు. జాగ్రత్తగా ఆడుతూ జట్టును 82/4 స్కోరుతో లంచ్‌కు తీసుకెళ్లారు. విరామం తర్వాత కూడా ఇద్దరూ కాసేపు పోరాడారు. ఐదో వికెట్‌కు 65 పరుగులు జోడించి మ్యాచ్‌ను నాలుగో రోజుకు తీసుకెళ్లేలా కనిపించారు. కానీ, పర్యాటక బౌలర్లు వారికి ఆ ఛాన్స్ ఇవ్వలేదు. ఇన్నింగ్స్ 51వ ఓవర్లో చాందిమల్‌ను అవుట్ చేసిన కుల్దీప్ ఈ జోడీని విడదీశాడు. మూడు ఓవర్ల తర్వాత మాథ్యూస్‌ను అశ్విన్ ఎల్బీ చేయడంతో లంక ఆశలు ఆవిరయ్యాయి. డిక్‌వెలా మంచి స్ట్రోక్స్‌తో దూకుడుగా ఆడినా.. మరో ఎండ్‌లో వికెట్ల పతనం ఆగలేదు. అశ్విన్ బౌలింగ్‌లో దిల్‌రువాన్ పెరీర (8) మొదటి ఇన్నింగ్స్ మాదిరిగా మిడ్‌వికెట్‌లో క్యాచ్ ఇచ్చాడు. ఆ వెంటనే షమి ఓవర్లో లక్షణ్ సందకన్ (8) కీపర్‌కు చిక్కాడు. ఇక, హాఫ్ సెంచరీ చేరువైన డిక్‌వెలా... ఉమేష్ వేసిన 70వ ఓవర్లో గల్లీలో రహానె పట్టిన చురుకైన క్యాచ్‌కు వెనుదిరిగాడు. కాసేపటికే.. చక్కటి క్యారమ్ బాల్‌తో లాహిరు కుమార (10)ను బౌల్డ్ చేర్చిన అశ్విన్ మ్యాచ్‌ను ముగించాడు.



లంక కెప్టెన్ చాందిమల్ నిరాశ

భారత్ తొలి ఇన్నింగ్స్: 487 ఆలౌట్; శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 135 ఆలౌట్; శ్రీలంక రెండో ఇన్నింగ్స్ (ఫాలోఆన్): కరుణరత్నె (సి) రహానె (బి) అశ్విన్ 16, తరంగ (బి) ఉమేష్ 7, పుష్పకుమార (సి) సాహా (బి) షమి 1, మెండిస్ (ఎల్బీ) షమి 12, చాందిమల్ (సి) పుజారా (బి) కుల్దీప్ 36, మాథ్యూస్ (ఎల్బీ) అశ్విన్ 35, డిక్‌వెలా (సి) రహానె (బి) ఉమేష్ 41, పెరీర (సి) పాండ్యా (బి) అశ్విన్ 8, సందకన్ (సి) సాహా (బి) షమి 8, ఫెర్నాండో (నాటౌట్) 4, లాహిరు కుమార (బి) అశ్విన్ 10; **ఎక్స్‌ట్రాలు: 3; మొత్తం: 74.3 ఓవర్లలో 181 ఆలౌట్; వికెట్ల పతనం:** 1-15, 2-26, 3-34, 4-39, 5-104, 6-118, 7-138, 8-166, 9-168; **బౌలింగ్:** షమి 15-6-32-3, అశ్విన్ 28.3-6-68-4, ఉమేష్ 13-5-21-2, కుల్దీప్ 17-4-56-1, పాండ్యా 1-0-2-0.

ప్రొ కబడ్డీలో నేటి మ్యాచ్‌లు

స్టార్ స్పోర్ట్స్ 2	బెంగాల్ X పుణెరి పల్టన్ రాత్రి 8.గం
మా మూవీస్	గుజరాత్ X బెంగళూరు రాత్రి 9.గం

యువీకి రెస్ట్ ఇచ్చారట..!



ఎమ్మెస్కే ప్రసాద్

పల్లెకెలె: శ్రీలంకతో వన్డే సిరీస్‌కు సీనియర్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్‌ను పక్కనబెట్టడంతో అతని కెరీర్ ముగిసిందనే ఊహాగానాలపై భారత చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ స్పందించాడు. ఈ టూర్‌లో యువరాజ్‌కు విశ్రాంతి మాత్రమే ఇచ్చామని, జాతీయ జట్టులో యువీకి ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయని ఎమ్మెస్కే స్పష్టం చేశాడు. 2019 వరల్డ్‌కప్‌ను దృష్టిలో పెట్టుకొనే లంకతో ఐదు వన్డేల సిరీస్‌కు 35 ఏళ్ల యువీని తప్పించారని కథనాలు వెలువడిన సంగతి తెలిసిందే. కాగా సెలెక్షన్ కమిటీ సమావేశాల్లో ధోనీ గురించి కూడా చర్చ జరుగుతోందన్నాడు. అయితే, మాజీ కెప్టెన్ మహీ సరిగా ఆడని పక్షంలోనే అతడికి ప్రత్యామ్నాయం గురించి ఆలోచిస్తామని ఎమ్మెస్కే చెప్పాడు.

ఫెడరర్‌కు భంగపాటు

- జ్వెరెవ్ సంచలన విజయం



మాంట్రియల్: ఏటీపీ 1000 మాస్టర్స్ ఈవెంట్ రోజర్స్ కప్ టైటిల్ ఫైట్‌లో స్విట్జర్లాండ్ దిగ్గజం రోజర్ ఫెడరర్‌కు భంగపాటు ఎదురైంది. వింబుల్డన్ టైటిల్ గెలిచి జోరు మీదున్న ఫెడెక్స్‌కు జర్మన్ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ దిమ్మదిరిగే షాకిచ్చి ట్రోఫీ ఎగరేసుకుపోయాడు. ఆదివారం రాత్రి జరిగిన తుది పోరులో రెండో సీడ్ ఫెడరర్ 3-6, 4-6తో వరుస సెట్లలో నాలుగో సీడ్ జ్వెరెవ్ చేతిలో పోరాడి ఓడాడు. ఈ ఏడాది ఫెడరర్‌కు ఇది కేవలం మూడో ఓటమి కావడం విశేషం

పాక్ టూర్‌కు లంక

కొలంబో: ఎనిమిదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత శ్రీలంక జట్టు పాక్ పర్యటనకు వెళ్లనుంది. వచ్చే నెలలో జరిగే ఆ సిరీస్‌లో శ్రీలంక మూడు టీ20 మ్యాచ్‌లు ఆడనుందని లంక క్రికెట్ బోర్డు అధ్యక్షుడు తిలంగ సుమతిపాల సోమవారం చెప్పారు. తమకు పూర్తి భద్రత కల్పిస్తామని పాక్ హామీ ఇచ్చిన తర్వాతే ఈ టూర్‌కు అనుమతించామని తెలిపారు. లాహోర్‌లో ఒక మ్యాచ్ ఉంటుందన్నారు. కాగా, 2009 లో పాక్ పర్యటన సందర్భంగా లాహోర్ స్టేడియానికి వెళ్తున్న శ్రీలంక టీమ్ బస్‌పై ఉగ్రవాదులు కాల్పులు జరిపిన తర్వాత జింబాబ్వే మినహా ఏ జట్టూ పాక్‌లో పర్యటించలేదు.

వెయిటింగే కొంప ముంచింది



తల్లిదండ్రులతో

ట్రాక్‌కు ప్రణామం..

లండన్: తన చివరి రేసులో గాయపడ్డ స్ప్రింట్ కింగ్ ఉసేన్ బోల్ట్ అత్యంత విషాదకరంగా కెరీర్‌ను ముగించాడు. కండరాల గాయంతో ట్రాక్‌పైనే బోల్ట్ కుప్పకూలిపోవడంతో 4x100 మీటర్ల రిలే ఫైనల్ రేసును జమైకా జట్టు పూర్తి చేయలేకపోయింది. అయితే, రిలే ఆలస్యం కావడం వల్లే ఉసేన్ గాయపడ్డాడని జమైకా జట్టు సభ్యులతో పాటు జస్టిన్ గాట్లిన్ ఆరోపించడంతో నిర్వాహకులపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంపై బోల్ట్ స్పందించాడు. రేసు ఆలస్యం కావడాన్ని పట్టించుకోని బోల్ట్.. తమను చాలాసేపు కాల్ రూమ్‌లో వేచి ఉంచడాన్ని మాత్రం తప్పుపట్టాడు. అక్కడ ఉండడం వల్ల తీవ్రమైన చలిలో శరీరాన్ని వేడిగా ఉంచుకునేందుకు జాగింగ్, రన్నింగ్ చేయలేకపోయామన్నాడు. 'ఇలా ఎప్పుడూ జరగలేదు. రేస్‌కు ముందు వార్మ్‌గా ఉండాలని నాకు తెలుసు. మమ్మల్ని రెండో కాల్ రూమ్‌లోకి తీసుకురావడం వరకు సబబే. కానీ, రన్ కోసం సిద్ధంగా ఉండేందుకు తర్వాత బోర్డింగ్ వెనుకకు తీసుకెళ్లారు. అక్కడ 10-15 నిమిషాలు వేచి ఉంచారు. అప్పుడు వేరే వాళ్లకు పతకాలు అందించాలని నిర్ణయించారు. కానీ, అక్కడ నిలబడి ఉండడానికి మమ్మల్ని బయటకు ఎందుకు రమ్మన్నారు? అంతసేపు మేమేం చేసేది? మేం అథ్లెట్లం. నిబంధనలను పాటించాల్సిందేన'ని బోల్ట్ వాపోయాడు.

ఇక సెలవు..: గాయంతో పరుగును పూర్తి చేయలేకపోయి విషాదంగా కెరీర్‌ను ముగించిన లైట్నింగ్ 'బోల్ట్' ఆదివారం జరిగిన ముగింపు వేడుకల సందర్భంగా అదే ట్రాక్‌పైకి నడిచి వచ్చాడు. అభిమానులు చప్పట్లతో ఉసేన్‌కు స్వాగతం పలకగా.. వారందరికీ చేతులు ఊపుతూ వీడ్కోలు పలికాడు. 2012 లండన్ ఒలింపిక్స్‌లో రెండోసారి 100 మీ.(9.63సె గేమ్స్ రికార్డు), 200మీ (19.32సె) టైటిళ్లు నెగ్గిన ట్రాక్ ఏడో లేన్ చిత్రించిన మెమెంటోను బోల్ట్‌కు అంతర్జాతీయ అథ్లెటిక్స్ సమాఖ్య అధ్యక్షుడు సెబాస్టియన్ కో, లండన్ మేయర్ సాదిక్ ఖాన్ బహూకరించారు. 'నా ఫ్యాన్స్‌కు, నా ఈవెంట్లకు గుడ్‌బై. అన్నింటికీ వీడ్కోలు పలుకుతున్నా. చివరి రేస్ ముగించనందుకు ఏడు పొచ్చింది. ఇక ట్రాక్‌పైకి నేను రాను' అని అన్నాడు. తాను ఎన్నో రికార్డులు, మరెన్నో విన్యాసాలు చేసిన ఇక్కడి ట్రాక్‌కు ప్రణమిల్లాడు బోల్ట్.

పేస్‌కు ఉద్వాసన



- బోపన్న, సాకేత్‌కు చోటు
- కెనడాతో డేవిస్ కప్ పోరుకు భారత జట్టు

న్యూఢిల్లీ : కెనడాతో వచ్చే నెలలో జరిగే డేవిస్ కప్ పోరుకు భారత జట్టు నుంచి లియాండర్ పేస్‌కు ఉద్వాసన పలికారు. ఇక టాప్ సింగిల్స్ ఆటగాడు యుకీ భాంబ్రీ, తెలుగు తేజం సాకేత్ మైనేని మళ్లీ జట్టులో చోటు దక్కించుకున్నారు. కెనడాలోని ఎడ్మంటన్‌లో వచ్చేనెల 15 నుంచి 17 వరకూ జరిగే ఈ పోరులో తలపడే జట్టులో ఇంకా రామ్‌కుమార్ రామనాథన్, రోహన్ బోపన్నలకూ స్థానం కల్పించారు. జట్టుకు మహేష్ భూపతి సారథ్యం వహిస్తాడు. రిజర్వులుగా ప్రజ్నేష్ గుణేశ్వరన్, శ్రీరామ్ బాలాజీ ఎంపికయ్యారు. ఉజ్బెకిస్థాన్‌తో గత ఏప్రిల్‌లో బెంగళూరులో జరిగిన డేవిస్ కప్ పోటీకి భారత జట్టులో పేస్ ఉన్నాడు. కానీ తుది నలుగురిలో లియాండర్‌కు చోటు లభించలేదు.

భారత్‌కు పది పతకాలు

న్యూఢిల్లీ: సెర్బియాలో జరిగిన గోల్డెన్ గ్లోవ్ మహిళల బాక్సింగ్ టోర్నీలో భారత్ పది (2 స్వర్ణ, 4 రజత, 4 కాంస్య) పతకాలు సాధించింది. మహిళల 51, 60 కిలోల విభాగాల్లో జ్యోతి, వనల్హారిత్‌పులి పసిడి పతకాలు గెలిచారు.



సెమెన్యా

టాప్ లేపిన అమెరికా

- 10 స్వర్ణాలు సహా 30 పతకాలతో అగ్రస్థానం
- ముగిసిన వరల్డ్ అథ్లెటిక్స్



హెలెన్ ఒబీరి

లండన్: పది రోజులపాటు అలరించిన వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌నకు తెరపడింది. జమైకా చిరుత ఉస్సేన్ బోల్ట్ ఈ పోటీలతో తన కెరీర్ వీడ్కోలు పలకడంతో అథ్లెటిక్స్ చరిత్రలో ఈ చాంపియన్‌షిప్స్ ఓ ప్రత్యేకత సంతరించుకున్నాయి. ఈ మెగా ఈవెంట్‌లో 30 పతకాలతో అమెరికా అగ్రస్థానంలో నిలిచింది. మొత్తంగా 10 స్వర్ణాలు, 11 రజతాలు, 9 కాంస్యాలు సాధించింది. కెన్యా (11), దక్షిణాఫ్రికా (6) ఆ తర్వాతి స్థానాలు సాధించాయి. భారత్ అలవాటు ప్రకారం మళ్లీ 'సున్నా'చుట్టింది.

అలీసన్‌కు 16 పతకాలు: అమెరికా మేటి రన్నర్ అలీసన్ ఫెలిక్స్ 4x400 మీటర్ల రిలేలో తమ జట్టుకు స్వర్ణం అందించింది. దాంతో, వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో 16 పతకాలు సాధించిన అథ్లెట్‌గా వినుతికెక్కింది. ఇందులో 11 స్వర్ణాలు కావడం విశేషం. కాగా, పురుషుల 4x400 మీ.రిలేలో అమెరికా జట్టు ట్రినిడాడ్ టుబాగో చేతిలో కంగుతిన్నది. లాలొండ్ గొర్డాన్ చివరి 20 మీ.లలో వాయువేగంతో పరుగెత్తి అమెరికాకు చెందిన ఫ్రెడ్ కెర్లేను వెనక్కు నెట్టడంతో ట్రినిడాడ్ 2ని58.12సె.తో టైటిల్ ఎగరేసుకుపోయింది. అమెరికా (2ని58.61సె) రజతంతో సరిపెట్టుకోగా, బ్రిటన్ (2ని59సె) కాంస్యం గెలిచింది.

సెమెన్యా సాధించింది..: మహిళల 800 మీ. పరుగులో ఫేవరెట్ క్యాస్టర్ సెమెన్యా (సౌతాఫ్రికా) అంచనాలను అందుకుంది. 1ని 55.6సె.లలో గమ్యం చేరి స్వర్ణ పతకం చేజిక్కించుకుంది. బురుండీ అథ్లెట్ నియోన్సాబా (1ని 55.92సె) రజతం, అమెరికా అథ్లెట్ విల్సన్ (1ని 56.55సె) కాంస్యం నెగ్గారు. కాగా, మహిళల 5000 మీ. పరుగులో ఇథియోపియాకు చెందిన డిఫెండింగ్ చాంప్ అల్మాజ్ అయానాకు షాక్ తగిలింది. 10 వేల మీ. టైటిల్ నెగ్గిన అల్మాజ్ 'డబుల్ గోల్డ్' ఆశలకు కెన్యా అథ్లెట్ హెలెన్ ఒబీరి గండి కొట్టింది. చివరి దశలో అయానాను తోసిరాజని 14ని.36.86సె.లతో హెలెన్ టైటిల్ సాధించింది. అయానా (14ని. 40.35సె) రజతంతో సంతృప్తి చెందగా, హాలెండ్‌కు చెందిన సిఫాన్ హసన్ (14ని. 42.73సె) కాంస్య పతకం కైవసం చేసుకుంది.

రిలేలో జమైకాకు మళ్లీ గాయం: బోల్ట్ గాయపడడంతో జమైకా రిలేలో పతకం కోల్పోగా.. ఆ జట్టుకు మళ్లీ అలాంటి నిరాశే ఎదురైంది. ఈసారి మహిళల 4x400 మీటర్ల రిలేలో రెండో లెగ్‌లో పరుగెత్తిన ఆ జట్టు అథ్లెట్ అనీషా మెక్‌లాగ్లిన్ విల్బీ గాయంతో వైదొలగడంతో జమైకా ఇంకో పతకం చేజార్చుకుంది. ఫలితంగా అమెరికా జట్టు పెద్దగా ప్రతిఘటన లేకుండా 3ని19.02 సెకన్లతో స్వర్ణం చేజిక్కించుకుంది. బ్రిటన్ (3ని25సె) రజతం, పోలెండ్ (3ని25.14సె) కాంస్యం నెగ్గాయి.

కాగా, అత్యధిక టిక్కెట్లు (7,01,889) అమ్మి ఈ వరల్డ్ చాంపియన్‌షిప్స్ గిన్నిస్ రికార్డు నెలకొల్పింది.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అతనికి 9.. ఆమెకు 18!




- సోనీ సీరియల్‌పై వీక్షకులు సీరియస్
- తక్షణ చర్యలకు స్మృతి ఇరానీ ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 14: తొమ్మిదేళ్ల అబ్బాయితో 18 ఏళ్ల యువతికి పెళ్లవుతుంది! ఇక వారిద్దరి సరసల్లాపాలు.. ముద్దుముచ్చట్లు చూడాలి! ఆ బుడతడు భార్యకు సింధూరం దిద్దడం.. 'మొగుడూపెళ్లాల'ను శోభనం గదిలోకి పంపడం.. కొత్త జంట హనీమూన్‌కు లండన్ వెళ్లడం.. ఇవన్నీ ఓ సీరియల్ ఎపిసోడ్‌లు! సోనీ టీవీలో ప్రైమ్‌టైమ్‌లో రాత్రి 8.30కు ప్రసారమవుతున్న ఈ సీరియల్ పేరు 'పెహ్రెదార్ పియా కీ'! రెండు వారాల క్రితం ప్రారంభమైన ఈ సీరియల్ దుమారంరేపింది. ఈ 'అతి'ని చూడలేకపోతున్నామంటూ వీక్షకుల కోపం కట్టలు తెగింది. ఈ సీరియల్ ప్రసారాన్ని ఆపాలంటూ చేంజ్.ఆర్గ్‌లో మాన్సి జైన్ ఓ పిటీషన్ పోస్ట్ చేశారు. ఆమెకు వేలాది మంది మద్దతు వెల్లువెత్తింది. ఈ ఫిర్యాదుపై కేంద్ర సమాచార శాఖ మంత్రి స్మృతి ఇరానీ సైతం స్పందించారు. ఈ సీరియల్‌పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని బీసీసీఐ (బ్రాడ్‌కాస్టింగ్ కంటెంట్ కంప్లయింట్స్ కౌన్సిల్)ను ఆదేశించారు. 'పెహ్రెదార్ పియా కీ'లో రతన్ అనే తొమ్మిదేళ్ల బాలుడి పాత్రలో అఫాన్ ఖాన్, అతడి భార్య దియాగా (తేజస్వి ప్రకాశ్) నటిస్తున్నారు. ట్రైలర్‌లో రతన్, దియాకు సింధూరం దిద్దే సన్నివేశమే దిమ్మతిరిగేలా చేసింది. తర్వాత సీన్లు ఇంకా ముదరడంతో 'ఇంటిల్లిపాదీ చూసే సీరియలేనా ఇది' అంటూ మండిపడుతున్నారు. కాగా, ఫిర్యాదుల పర్యవసానాన్ని తాను పట్టించుకోనని దియా పాత్రధారి తేజస్వి ప్రకాశ్ అన్నారు. తొమ్మిదేళ్ల అబ్బాయి 18 ఏళ్ల అమ్మాయిని పెళ్లి చేసుకోవడం ఎక్కడా జరగదని తాను హామీ ఇస్తానన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించడం తమ ఉద్దేశం కాదని, వినోదం పంచాలన్నదే తమ ప్రయత్నమని ఈ సీరియల్‌లో నటిస్తున్న సుయష్ రాయ్ వివరణ ఇచ్చారు. తొందరపడి ఒక నిర్ణయానికి రావొద్దని విజ్ఞప్తి చేశారు. పెహ్రెదార్ పియా కీ భవితవ్యం ఏమిటో చూడాలి.

కొడుకులతో జాగ్రత్త!

గుడ్డి ప్రేమే నన్ను ఈ పరిస్థితికి తెచ్చింది..'రేమాండ్' మాజీ రాజు విజయ్‌పత్ పశ్చాత్తాపం



ముంబై, ఆగస్టు14: రేమాండ్..ది కంప్లీట్ మ్యాన్! వస్త్ర ప్రపంచంలో పురుషులకు ప్రత్యేకంగా నిలిచిన బ్రాండ్! ఆ బ్రాండ్‌ను కనిపెట్టి, నిలబెట్టిన వ్యక్తి విజయ్‌పత్ సింఘానియా! ఇప్పుడు ఆయన వద్ద ఏమీలేదు. గత వైభవం తాలూకు జ్ఞాపకాలు తప్ప! తన పరిస్థితికి కారణం కుమారుడు గౌతమ్ సింఘానియాపై గుడ్డి ప్రేమే అని ఆయన చింతిస్తున్నారు. దేశవ్యాప్తంగా 'కార్పొరేట్ హౌస్' అధిపతులంతా ఈ 'సన్‌స్ట్రోక్'పై వస్తున్న వార్తలను నిశితంగా గమనిస్తున్నారు.

కొంచెం జాగ్రత్త...

రేమాండ్‌పై తన కుమారుడికి పూర్తి అధికారం ఇవ్వడమే తాను చేసిన తప్పని విజయ్‌పత్ చింతిస్తున్నారు. "ఓ బలహీన క్షణంలో మొత్తం షేర్స్‌ను గౌతమ్‌కు అప్పగించాను. అధికారంతో ఒకరి వ్యక్తిత్వం మారిపోదు. అసలు వ్యక్తిత్వం బయటపడుతుంది. రేమాండ్‌ను అప్పగించాకే గౌతమ్ క్యారెక్టర్ తెలిసొచ్చింది" అని విజయ్‌పత్ అన్నారు. తన పరిస్థితి తల్లిదండ్రులందరికీ గుణపాఠం కావాలన్నారు. తనతో చేసుకున్న ఒప్పందాలను గౌతమ్ ఉల్లంఘిస్తున్నాడని విజయపత్ ఆరోపించారు. "మీరు జీవించి ఉండగానే మొత్తం ఆస్తులను పిల్లలకు ఇవ్వొద్దు. పదిమందిలో ఒక్కడు ఉత్తముడు కావొచ్చు. ఆరుగురు స్వార్థపరులు కాకపోవచ్చు. కానీ, పదికి పది మంది మాత్రం మంచివాళ్లు ఉండరు. తన కోసం తండ్రి పడిన కష్టం, చేసిన త్యాగం ఇట్టే మరిచిపోయే వాడు ఒక్కడైనా ఉంటాడు" అని హెచ్చరించారు. రేమాండ్ ఆస్తులను, ఆదాయాన్ని గౌతమ్ తన ఇష్టారాజ్యంగా వాడేస్తున్నాడని ఆరోపించారు. కంపెనీ సొమ్ములతో సొంత టూర్లు తిరుగుతున్నాడన్నారు. "గౌతమ్‌పై నేను చేసిన ఆరోపణలన్నీ నిజాలే. అతడికి తిరుపతి బాలాజీపై ఎనలేని భక్తి. నాకు కూడా ఆ దేవుడిపై నమ్మకం ఎక్కువ. గౌతమ్ కోర్టు కు వచ్చి బాలాజీ ఫొటోపై ప్రమాణం చేసినా మాటలు అబద్ధమని చెబితే కేసు వాపస్ తీసుకుంటా" అని విజయ్‌పత్ సవాల్ విసిరారు. తన ఇద్దరు కుమారులు గౌతమ్, మధుపతిలను రాహుకేతువులని, ఒకరంటే ఒకరికి పడదని తెలిపారు.

ఉత్తుత్తి 'గౌరవం'

విజయ్‌పత్ సింఘానియా వయసు ఇప్పుడు 78 ఏళ్లు. వందలకోట్ల సామ్రాజ్యాన్ని స్థాపించిన ఆయన ఇప్పుడు ముంబైలో ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. రేమాండ్ లిమిటెడ్ నుంచి రిటైర్ అయ్యాక 'చైర్మన్ ఎమిరిటస్' (గౌరవ చైర్మన్)గా కొనసాగుతున్నారు. సింఘానియా కుటుంబం మధ్య ఏడెనిమిదేళ్లుగా కోర్టులో వివాదం నడుస్తోంది. 'వారసత్వంగా రావాల్సిన ఆస్తులు ఇవ్వండి' అంటూ గౌతమ్ సింఘానియా పిల్లలు కూడా తండ్రిపైనా, తాతపైనా కేసు వేశారు. ఆ తర్వాత గౌతమ్‌పై విజయ్‌పత్ కూడా దావా వేశారు. ఇది కార్పొరేట్ 'కుటుంబ' ప్రపంచంలో పెద్ద న్యాయ వివాదంగా మారింది. అయితే కొన్ని 'స్వార్థపూరిత శక్తులు' తండ్రిని తప్పుదారి పట్టిస్తున్నాయన్నది గౌతమ్ ఆరోపణ!



'ఏక వర్ణ' రక్తపరీక్ష!

- కేన్సర్ వృద్ధిని గుర్తించే సులువైన పరీక్ష
- లాబ్‌లో ఎవరైనా చేసుకునే వెసులుబాటు

బోస్టన్: మామూలుగా కేన్సర్ ముదిరితే తప్ప బయటపడే అవకాశాలు చాలా తక్కువ. ఆదిలోనే ఆ మహమ్మారిని కనుక్కోవడం కొంచెం కష్టమైన పనే. అయితే కేన్సర్‌ను తొలి దశలోనే గుర్తించే రక్త పరీక్షను అభివృద్ధి చేశామంటున్నారు అమెరికా స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ పరిశోధకులు. కేన్సర్ కణాల అభివృద్ధి, వ్యాప్తిని తమ పరీక్ష ద్వారా సులువుగా కనిపెట్టవచ్చంటున్నారు. ఆ పరీక్ష 'ఏక వర్ణ డిజిటల్ పీసీఆర్ (పాలిమరేజ్ చైన్ రియాక్షన్)'! ఈ పరీక్ష ద్వారా కేన్సర్ కణాలు విడుదల చేసిన అతిచిన్న డీఎన్‌ఏల్లోని జన్యు పరివర్తనాలను సులువుగా గుర్తించవచ్చని వర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ హాన్లీ పీ జి చెప్పారు. ప్రతి చెకప్‌లోనూ అప్పటికప్పుడే రోగిలోని కేన్సర్ కణాల వృద్ధి, వ్యాప్తిని తెలుసుకోవచ్చన్నారు. ఈ పరీక్షను సాధారణ లేబొరేటరీల్లోనూ చేయవచ్చని, నిపుణుల పర్యవేక్షణ అవసరం లేకుండానే ఎవరైనా సులువుగా పరీక్ష చేసుకోవచ్చని పరిశోధకులు వివరించారు. తాము అభివృద్ధి చేసిన రక్త పరీక్ష కేన్సర్ రోగులకు ఓ వరం అంటున్నారు

'క్లారిటీ'గా ప్రాణాంతక వ్యాధుల నిర్ధారణ!

సులువుగా, తక్కువ ఖర్చులో అయిపోయే టెస్ట్

లాస్‌ఏంజిలిస్: అభివృద్ధికి ఆమడ దూరంలోని పేద దేశాలు, ఇప్పుడిప్పుడే అభివృద్ధిబాట పడుతున్న దేశాల్లో ప్రాణాంతక వ్యాధులను గుర్తించే సౌకర్యాలు అరకొరగా ఉంటున్నాయి. అత్యంత ఖరీదైన పరికరాలతో ఖరీదైన పరీక్షలు చేసే వసతులు ఆయా దేశాల్లో చాలా తక్కువ. మరీ, ముఖ్యంగా కేన్సర్ లాంటి మహమ్మారులను తక్కువ ఖర్చులో గుర్తించే పరీక్షలు అందుబాటులో ఉండడం చాలా తక్కువ. అలాంటి దేశాల్లో మెరుగైన వ్యాధి నిర్ధారణ పద్ధతులను కనుగొనడంలో అమెరికా యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, లాస్‌ఏంజిలిస్ పరిశోధకులు ముందడుగు వేశారు. భారత సంతతికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజన్ కులకర్ణి సహా పలువురు పరిశోధకులు ఈ సులువైన, తక్కువ ఖర్చులో అయిపోయే వ్యాధి నిర్ధారణ పద్ధతిని కనుగొన్నారు. 'క్లారిటీ' అనే టెక్నిక్ ద్వారా కణజాల శాంపిళ్లను పరిశోధకులు తయారుచేశారు. ఈ పద్ధతిలో కణజాలం పారదర్శకంగా కనిపించడమే కాకుండా కణజాలంలోని కొవ్వు వేరైపోయి పరీక్షకు అవసరమయ్యే డీఎన్ఏ, ప్రొటీన్లు మాత్రమే మిగులుతాయన్నారు. హోలోగ్రాఫిక్ లెన్స్‌ఫ్రీ త్రీడీ మైక్రోస్కోపును అభివృద్ధి చేశామన్నారు.

హీరోనా.. విలనా..?

- గోరఖ్‌పూర్ ఘటనలో మరో వైద్యుడిపై వేటు
- పీడియాట్రిక్స్ చీఫ్ కఫీల్ ఖాన్‌పై భిన్నకథనాలు

గోరఖ్‌పూర్, ఆగస్టు 14: గోరఖ్‌పూర్ బీఆర్డీ ఆస్పత్రి పీడియాట్రిక్స్ విభాగం చీఫ్, మెదడువాపు వ్యాధి వార్డు ఇన్‌చార్జి డాక్టర్ కఫీల్ ఖాన్‌ను యూపీ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. విధి నిర్వహణలో బాధ్యతారహితంగా వ్యవహరించారని, ప్రైవేటు ప్రాక్టీసు చేస్తున్నారన్న అభియోగాలపై ఆయనపై వేటు వేశారు. ఆస్పత్రిలో చిన్నారుల మరణాలకు బాధ్యుడిని చేస్తూ ఇప్పటికే ఆస్పత్రి చీఫ్ రాజీవ్‌మిశ్రాను సస్పెండ్ చేశారు. కఫీల్ ఖాన్ పనితీరుపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. ఆగస్టు 10, 11 తేదీల్లో బీఆర్డీ ఆస్పత్రిలో ఆక్సిజన్ నిల్వలు నిండుకుని చిన్నారులు పిట్టల్లా రాలుతుండగా ఖాన్ ఆగమేఘాలపై స్పందించి ఆక్సిజన్ సిలిండర్లను సొంత ఖర్చుతో తెప్పించారని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులు సైతం ఖాన్‌కు అండగా నిలిచారు. అయితే, బీఆర్డీ ఆస్పత్రిలోని ఆక్సిజన్‌సిలిండర్లను ఖాన్ తన భార్య పేరుతో నడుపుతున్న సొంత క్లినిక్‌కు తరలించుకున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఆస్పత్రిలో పరిస్థితి చేయిదాటడంతో వాటినే వెనక్కి తెప్పించారని సమాచారం. యూపీ మెడికల్ ఎడ్యుకేషన్ డీజీ కేకే గుప్తా మాట్లాడుతూ.. ఆగస్టు 10, 11 తేదీల్లో ఖాన్ ఆక్సిజన్ సిలిండర్లను ఎక్కడి నుంచి తెప్పించారు. ఆస్పత్రిలో ఆక్సిజన్ సిలిండర్ల కొరతకు కారణాలను నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు.

కమీషన్ కోసమే చెల్లింపులు ఆపేశారా?

ఆగస్టు 7న ఆక్సిజన్ సరఫరాదారుకు చెల్లించాల్సిన మొత్తాన్ని ప్రభుత్వం బీఆర్డీ ఆస్పత్రి ఖాతాలో వేసింది. అయితే ఆస్పత్రి యాజమాన్యం ఈ విషయాన్ని సరఫరాదారుకు తెలపలేదు. ఆస్పత్రి చీఫ్ రాజీవ్ మిశ్రా కమీషన్ కోసమే నిధుల చెల్లింపులో జాప్యం చేశారన్న అనుమానం వ్యక్తమవుతోంది. చిన్నారుల మరణాలపై పత్రికల్లో కథనాలు వచ్చిన తర్వాత 11వ తేదీన సరఫరాదారుకు నిధులు చెల్లించారు. ఇదిలాఉండగా, బీఆర్డీ ఆస్పత్రిలో చిన్నారుల మరణాలను ఓ విషాదంగా బీజేపీ చీఫ్ అమిత్‌షా పేర్కొన్నారు. జరిగిన పొరపాటును సరిదిద్దేందుకు యూపీ సర్కారు ప్రయత్నిస్తోందన్నారు. కాగా, గోరఖ్‌పూర్ ఘటనపై యూపీ సర్కార్‌కు ఎన్‌హెచ్ఆర్సీ నోటీసు జారీ చేసింది. చిన్నారుల మరణాలపై పిటిషన్ స్వీకరణకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున పరిహారం అందిస్తామని ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ప్రకటించారు.



గోరఖ్‌పూర్ బీఆర్డీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి

అధికారిక నివాసాలే ప్రైవేటు క్లినిక్‌లు

ప్రభుత్వ వైద్యులు ప్రైవేటు ప్రాక్టీసు చేయడం నిషేధం. కానీ గోరఖ్‌పూర్‌లోని బీఆర్డీ ఆస్పత్రి వైద్యులు నివసించే అధికారిక నివాస సముదాయంలోకి ప్రవేశిస్తే వైద్యుల ఇళ్లన్నీ మినీ క్లినిక్‌లను తలపిస్తుంటాయి. బీఆర్డీ ఆస్పత్రి వైద్యులు తమ అధికారిక నివాసాల్లోనే ప్రైవేటుక్లినిక్‌లు నడిపించేస్తున్నారు. స్కిన్ స్పెషలిస్టు డాక్టర్ లలిత్ మోహన్ వైద్యులైన భార్య, కొడుకుతో కలిసి ప్రైవేటు క్లినిక్ నిర్వహిస్తున్నారు. న్యూరో సర్జన్ డాక్టర్ ముఖేశ్ శుక్లా ఇంటి బయట 'రామ్‌జ్ఞాన్ న్యూరో అండ్ స్పైన్ సెంటర్' అని బోర్డు దర్శనమిస్తుంది. సస్పెండైన కళాశాల ప్రిన్సిపాల్ రాజీవ్ మిశ్రా సైతం ప్రైవేటు ప్రాక్టీసు, పాథాలజీ సెంటర్ నిర్వహిస్తున్నారు.

అమ్మా.. మీరే నా తల్లి

- సుష్మకు పాక్ మహిళ వేడుకోలు
- వీసా కోరిన కేన్సర్ బాధితురాలు
- భరోసా ఇచ్చిన కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ,ఆగస్టు14: అమ్మా.. అంటూ సాయం కోరిన ఓ పాకిస్థానీ మహిళకు విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి సుష్మాస్వరాజ్ భరోసా ఇచ్చారు. కేన్సర్‌తో బాధపడుతున్న ఆ పాక్ మహిళ భారత్‌లో చికిత్స పొందేందుకు మెడికల్ వీసా ఇస్తామని చల్లని కబురు అందించారు. పాతికేళ్ల ఫైజా తన్వీర్ నోటి కేన్సర్ బారిన పడింది. ఘజియాబాద్‌లోని ఇంద్రప్రస్థ దంత వైద్య కళాశాల ఆస్పత్రిలో చికిత్స పొందాల్సి ఉంది. ఆస్పత్రికి ముందస్తుగా రూ.10 లక్షలు చెల్లించింది. కానీ, ఆమె వీసా దరఖాస్తును భారత్ అధికారులు తిరస్కరించారు. అయితే సుష్మాస్వరాజ్‌కు పాక్ ప్రధాని విదేశీ వ్యవహారాల సలహాదారు సర్తాజ్ అజీజ్ లేఖ రాస్తే వీసా లభిస్తుందన్నారు. ఆమె ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించక ట్విటర్‌ను ఆశ్రయించారు. సుష్మాను సాయం కోరింది. దీనికి స్పందించిన సుష్మా వీసా ఇస్తున్నామని ప్రకటించారు.

కార్తీ చిదంబరానికి చుక్కెదురు

- 'లుక్ ఔట్ నోటీసు'పై స్టే రద్దు చేసిన సుప్రీంకోర్టు

చెన్నై, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): విదేశీ మారకద్రవ్య మోసం కేసులో కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరం సహా నలుగురికి సీబీఐ జారీ చేసిన 'లుక్ ఔట్ నోటీసు'పై మద్రాసు హైకోర్టు జారీ చేసిన స్టే ఉత్తర్వులను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ డీవై చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం రద్దు చేసింది. దీనితో తమ విచారణకు హాజరుకావాలంటూ కార్తీ చిదంబరం సహా నలుగురికి సోమవారం సీబీఐ ఆదేశాలు జారీ చేసింది.

ముందు విలీనం.. తర్వాతే మాటలు!

- ఈ విషయంలో జాప్యం వద్దు: మోదీ.. సరేనన్న ఓపీఎస్

చెన్నై, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): శషభిషలు పక్కనబెట్టి ముందు అన్నాడీఎంకేలో విలీనం కావాలని తమిళనాడు మాజీ సీఎం ఓ.పన్నీర్ సెల్వంకు ప్రధాని మోదీ హితవు చెప్పారు. విలీనంపై జాప్యం చేయడం ఇక ఏమాత్రం సరికాదని, వేరే ఆలోచన ఉంటే స్పష్టంగా చెప్పాలని కోరినట్లు సమాచారం. దీంతో ఓపీఎస్ 'మీరు చెప్పినట్లే చేస్తా'మని మోదీకి చెప్పినట్లు తెలిసింది. సోమవారం ఎంపీ మైత్రేయన్‌తో పాటు మరో ముగ్గురు నేతలతో వెళ్లి ప్రధానిని కలిసిన ఓపీఎస్.. అరగంటకు పైగా ఆయనతో చర్చించారు.



బిహార్‌లో వరద నీటిలో ఈదుతూనే అరటి బోదెలపై ఆహార సామగ్రిని తరలిస్తున్న ఓ గ్రామస్థుడు

ఈశాన్యరాష్ట్రాలు, పంజాబ్, బిహార్‌లను వరదలు ముంచెత్తాయి. పంజాబ్‌లో పదివేల ఎకరాల్లో పంట నీటమునిగింది. బిహార్‌లోనూ పరిస్థితి తీవ్రంగా ఉంది. ఆరేరియా జిల్లా వరదనీటిలో మునగగా.. ఆహార సామగ్రిని తరలించేందుకు బాధితులు నానా తంటాలు పడుతున్నారు. మరోవైపు వరద బాధితులను ఆదుకునేందుకు దేశవ్యాప్తంగా ఇండియన్ రెవెన్యూ సర్వీస్(కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్) అసోసియేషన్ ముందుకొచ్చింది. అధికారులు తమ ఒక రోజు వేతనాన్ని ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్‌కు విరాళంగా ప్రకటించారు. కాగా, వరదలు ముంచెత్తిన అసోంలో పరిస్థితిని ప్రధాని నరేంద్ర మోదీ సమీక్షించారు. సీఎం శర్వానంద్ సోనోవాల్‌కు ఫోన్‌చేసి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీనిచ్చారు. రాష్ట్రంలో 99 మంది మృతి చెందగా, 21 జిల్లాల్లో 22.5 లక్షల మంది నిర్వాసితులయ్యారు.



శ్వేతజాతీయుల ప్రదర్శన హింసాత్మకం!

మహిళ, ఇద్దరు పోలీస్ అధికారుల మృతి.. భయాందోళనలో భారత అమెరికన్లు

చార్లెట్స్‌విల్లే, ఆగస్టు 14: అమెరికాలోని వర్జీనియాలో జరిగిన శ్వేతజాతీయల నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారింది. శ్వేతజాతీయుల ర్యాలీకి వ్యతిరేకంగా మరో వర్గం వారు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శన పైకి ఓ కారు దూసుకెళ్లింది. ఈ దుశ్చర్యలో ఓ మహిళ (32) మృతి చెందగా, దాదాపు 9 మంది తీవ్రంగా గాయపడ్డారు. చార్లెట్స్‌విల్లేలోని వర్సిటీ ప్రాంగణంలో మాజీ కమాండర్ రాబర్ట్ లీ విగ్రహాన్ని తొలగించాలనే నిర్ణయానికి వ్యతిరేకంగా శ్వేతజాతీయులు నిరసన ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీని వ్యతిరేకిస్తూ మరో వర్గం కూడా నిరసనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రెండు వర్గాల వారూ రాళ్లు, పెప్పర్ స్ప్రేలతో పరస్పర దాడులు చేసుకున్నారు. ఆ సమయంలో కారు వారిపైకి దూసుకెళ్లింది. కారును నడిపి మహిళ మృతికి కారణమైన జేమ్స్ అలెక్స్ (20)ను పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు, ఈ ర్యాలీకి గస్తీ నిర్వహిస్తున్న హెలీకాఫ్టర్ కూలి ఇద్దరు పోలీస్ అధికారులు మరణించారు. దీంతో గవర్నర్ వర్జీనియాలో కర్ఫ్యూ విధించారు. ఈ దాడి అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు తలనొప్పులు తెచ్చిపెట్టింది. డెమోక్రాట్లతో పాటు రిపబ్లికన్లూ ట్రంప్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ దాడిని ట్రంప్ ఖండించారు. వర్జీనియాలో అధిక సంఖ్యలో భారతీయులు నివసిస్తున్నారు. హింసలో జాత్యాహంకార కోణం ఉండడంతో భారతీయులు ఆందోళన చెందుతున్నారు. అయితే, ఈ హింసలో భారతీయులెవరూ గాయపడలేదని తెలుస్తోంది.

బెరుకేల.. చేయండిలా!



- ఎక్కడికెళ్లినా తోటివారికి చెప్పి వెళ్లండి
- తాళాలు జాగ్రత్త.. పోతే మార్చేయండి
- లాప్‌టాప్‌లు, ఫోన్లు ఎక్కడపడితే అక్కడ వదిలేయొద్దు
- భద్రతకు నిపుణుల సలహాలు, సూచనలు
- విద్యార్థుల్లో అమెరికా-కొరియా వార్ టెన్షన్

ఇటీవలి కాలంలో అమెరికాపై ఉత్తరకొరియా దుందుడుకు వ్యాఖ్యలు ఎక్కువైపోయాయి. అమెరికాను నాశనం చేసే సత్తా తమ సొంతమంటూ రెచ్చగొట్టేస్తోంది. అవకాశం దొరికినప్పుడల్లా కయ్యానికి సై అంటోంది. ఖండాంతర క్షిపణులను పరీక్షిస్తూ సవాల్ విసురుతోంది. టీవీ పెడితే ఉత్తరకొరియా క్షిపణి పరీక్షల వీడియోలు, పేపర్ తెరిస్తే అమెరికాపై ఉత్తరకొరియా దాడి అవకాశాలంటూ వార్తలు ప్రత్యక్షమవుతున్నాయి. ఇలాంటి వార్తలు చూసి ఎక్కడిక్కడి నుంచో చదువుకోవడానికి అమెరికా వెళ్లిన విద్యార్థుల గుండెలు గుబేల్‌మంటున్నాయి. ఇటీవల అమెరికాకు చెందిన ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ (ఐఐఈ) చేసిన ఓ సర్వే ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. అయితే, ఇలాంటి వాటిపై విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు భరోసా ఇస్తున్నారు. అమెరికా చట్టాల ప్రకారం అక్కడి ప్రతి విశ్వవిద్యాలయమూ తాము తీసుకుంటున్న భద్రతా చర్యలను తమ వెబ్‌సైట్లలో పెట్టాలి. అంతేకాదు.. గత విద్యా సంవత్సరంలో నమోదైన అవాంఛనీయ సంఘటనలనూ పొందుపరచాలి. కాబట్టి అమెరికాకు వెళ్లి చదువుకోవాలనుకునే విద్యార్థులు తాము ఎంపిక చేసుకున్న వర్సిటీల్లో పరిస్థితులను ముందే తెలుసుకోవచ్చు. అంతేకాకుండా వర్సిటీ పట్టణ ప్రాంతంలో ఉందా? పట్టణాలకు దూరంగా ఉందా? రవాణా సౌకర్యం ఉందా? అర్ధరాత్రి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే ఎస్కార్ట్ సౌకర్యం ఉందా? లాంటి అనేక విషయాలు కూడా వెబ్‌సైట్లలో తెలుస్తాయి.

ఆ విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ప్రవేశం పొందాక అక్కడకు వెళ్లాక కావాల్సిన జాగ్రత్తలూ తీసుకోవాల్సి ఉంటుంది. చాలా యూనివర్సిటీల్లోకి విద్యార్థులే కాకుండా బయటి వ్యక్తులూ వచ్చి పోతూ ఉండొచ్చు. క్లాస్‌రూమ్‌ల దగ్గర, హాస్టళ్ల దగ్గర విశ్వవిద్యాలయ అధికారులు ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నా, బయట పౌరులు వచ్చి పోయినప్పుడు భద్రతకు ఇబ్బంది కలగవచ్చు. కాబట్టి అప్రమత్తంగా ఉండడం మంచిది. లైబ్రరీకి వెళ్లినప్పుడు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు వెళ్లినప్పుడు ల్యాప్‌టాప్‌లు, మొబైల్ వంటి వస్తువులను టేబుల్స్ మీద వదిలివెళ్లటం మంచిది కాదు.

విద్యార్థులు తమవంతుగా తీసుకోవాల్సిన భద్రతా టిప్స్ ఇవీ..

- హాస్టల్ రూం లేదంటే ఇంటి తాళాలను జాగ్రత్తగా చూసుకోవాలి. ఒకవేళ తాళాలు పోతే వెంటనే వాటిని మార్చేయాలి. లేకపోతే తాళాలు దొరికిన వారు దొంగతనం చేసే అవకాశముంటుంది.
- ల్యాప్‌టాప్‌లను వేరేవ్యక్తి తెరవకుండా ఉండేలా లాక్ చేసేందుకు కొన్ని టూల్స్, పరికరాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని ఉపయోగించటం మంచిది.
- అర్ధరాత్రి పూట ఎక్కడికైనా ఒంటరిగా వెళ్లడం మంచిది కాదు. అలా వెళ్లాల్సి వస్తే కాలేజీ షటిల్స్‌ను ఉపయోగించుకోవటం మంచిది. అవసరమైతే కాలేజీ పోలీసు సర్వీసులను కూడా వాడుకోవచ్చు. దీని కోసం అత్యవసర సేవల నంబర్లను ఫోన్‌లో సేవ్ చేసుకోవాలి.
- చాలా మంది విద్యార్థులు గ్రూప్‌గా కలిసి ఓ ఫ్లాట్‌ను అద్దెకు తీసుకుని ఉంటుంటారు. అలాంటి సందర్భాల్లో బయటకు వెళ్లినప్పుడు ఎక్కడికి వెళుతున్నారో చెప్పి వెళితే మంచిది. ఫేస్‌బుక్, గూగుల్ మ్యాప్స్ వంటి వాటి ద్వారా మనం ఎక్కడికి వెళ్తున్నామో ఆ ప్రాంతానికి సంబంధించిన సమాచారాన్ని సులభంగా షేర్ చేసుకోవచ్చు.
- హాస్టళ్లలో ఉంటే.. తెలియని వారు వచ్చి తలుపు తట్టిన వెంటనే తెరవకూడదు. ఎవరో తెలుసుకుని తెరిస్తే మంచిది. అందుకు తలుపునకు లెన్స్ వంటి పరికరాలను అమరుస్తారు. వాటి ద్వారా ఎవరు వచ్చారో తెలుసుకోవచ్చు.

విదేశీ చదువు

అమెరికాలో విద్యార్థుల భద్రతకు భరోసా

వర్సిటీ వెబ్‌సైట్లలో సమగ్ర సమాచారం

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.